# లండన్ బాప్టిస్టు సంఘ విశ్వాస ప్రమాణము

## విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | పరిశుద్ధ లేఖనముల గురించి | 3 |
| 2. | దేవుడు మరియు పరిశుద్ధ త్రిత్వము గురించి | 6 |
| 3. | దేవుని కట్టడ గురించి | 8 |
| 4. | సృష్టి గురించి | 10 |
| 5. | దేవుని ముందుజాగ్రత్త గురించి | 10 |
| 6. | మానవ పతనము, పాపము, మరియు దాని శిక్ష గురించి | 12 |
| 7. | దేవుని నిబంధన గురించి | 14 |
| 8. | మధ్యవర్తియైన క్రీస్తును గురించి | 15 |
| 9. | ఇచ్ఛా స్వాతంత్ర్యము గురించి | 18 |
| 10. | సార్థకమైన పిలుపు గురించి | 19 |
| 11. | నీతిమంతులముగా తీర్చబడుట గురించి | 20 |
| 12. | దత్తపుత్రులముగా చేయబడుట గురించి | 22 |
| 13. | పరిశుద్ధపరచబడుట గురించి | 22 |
| 14. | రక్షణార్థమైన విశ్వాసము గురించి | 23 |
| 15. | నిత్యజీవార్థమైన మారుమనస్సు మరియు రక్షణ గురించి | 24 |
| 16. | సత్క్రియల గురించి | 25 |
| 17. | పరిశుద్ధుల పట్టుదల గురించి | 27 |
| 18. | కృప మరియు రక్షణ నిశ్చయత గురించి | 29 |
| 19. | దేవుని ధర్మశాస్త్రము గురించి | 30 |
| 20. | సువార్త, మరియు సంబంధిత కృప యొక్క విస్తృతి గురించి | 32 |
| 21. | క్రైస్తవ స్వాతంత్ర్యము మరియు మనస్సాక్షి స్వాతంత్ర్యము గురించి | 34 |
| 22. | మతరపరమైన ఆరాధన మరియు సబ్బాతు దినము గురించి | 35 |
| 23. | ధర్మశాస్త్ర సంబంధమైన ప్రమాణములు మరియు మ్రొక్కుబడుల గురించి | 37 |
| 24. | పౌర న్యాయాధిపతి గురించి | 38 |
| 25. | వివాహము గురించి | 39 |
| 26. | సంఘము గురించి | 40 |
| 27. | పరిశుద్ధుల సహవాసము గురించి | 44 |
| 28. | బాప్తిస్మము మరియు ప్రభు రాత్రి భోజనము గురించి | 44 |
| 29. | బాప్తిస్మము గురించి | 45 |
| 30. | ప్రభు రాత్రి భోజనము గురించి | 45 |
| 31. | మానవుని మరణానంతర స్థితి మరియు మృతుల పునరుత్థానము గురించి | 48 |
| 32. | అంత్య తీర్పు గురించి | 48 |
| | అనుబంధము: చారిత్రక నేపథ్యం | 50 |

***The London Baptist Confession of Faith 1677/89***
© 2020 Gary D. Purgason

First Telugu edition 2020
Translated by G.Thomas Kanthaiah

Printed in the USA by Chapel Library. Permission is expressly granted to reproduce this material by any means, provided

1) you do not charge beyond a nominal sum for cost of duplication
2) this copyright notice and all the text on this page are included.

The Appendix "Historical Background" is abstracted from *The Church in History: A Glorious Institution* by Stanford E. Murrell, Th.D., in two paperback volumes available from Chapel Library, or with a Study Guide from Mount Zion Bible Institute.

Chapel Library is a faith ministry that relies entirely upon God's faithfulness. We therefore do not solicit donations, but we gratefully receive support from those who freely desire to give. Chapel Library does not necessarily agree with all doctrinal positions of the authors it publishes.

Worldwide, please download material without charge from our website, or contact the international distributor as listed there for your country. In North America, for additional copies of this booklet or other Christ-centered materials from prior centuries, please contact

CHAPEL LIBRARY
2603 West Wright Street
Pensacola, Florida 32505 USA
*Phone: (850) 438-6666 • Fax: (850) 438-0227*
*chapel@mountzion.org • www.chapellibrary.org*

A study guide is also available. For it or information about other Bible study materials and correspondence courses (often based on texts from prior centuries), please contact

MOUNT ZION BIBLE INSTITUTE
2603 West Wright Street
Pensacola, Florida 32505 USA
*Phone: (850) 438-6666 • Fax: (850) 438-0227*
*chapel@mountzion.org • www.chapellibrary.org*

MZBI courses may be downloaded worldwide without charge: www.chapellibrary.org

For copies contact :
**Bro. M. Arun Joshua**
Hyderabad.
✆ +91 81 2123 4137

# అధ్యాయము - 1
# పరిశుద్ధ లేఖనముల గురించి

**1.** మనుష్యులను క్షమింపరానివారుగా వదిలిపెట్టుటకుగల దేవుని మంచితనము, జ్ఞానము, మరియు శక్తిని [b]ప్రకృతిలోని వెలుగు, సృష్టి ప్రదర్శించు కార్యములు మరియు ఆయన సమకూర్పు బయలుపర్చుతున్నవి. అట్లయినప్పటికిని, వాని రక్షణార్థము ఆవశ్యకమైయున్న దేవుని గూర్చిన జ్ఞానము నిచ్చుటకును, ఆయన చిత్తమును తెలుపుటకును అవి సరిపోవు. గనుక పరిశుద్ధ లేఖనములు మాత్రమే [a]రక్షణార్థమైన సమస్త జ్ఞానము, విశ్వాసము, మరియు విధేయతకు సంబంధించిన సమృద్ధియైన, దృఢనిశ్చయమైన, మరియు పొరపాటులులేని నియమమై యున్నది. [c]కాబట్టి నానా సమయములలోను నానా విధములుగాను దేవుడు సంఘమునకు తనను తాను ప్రత్యక్షపర్చుకొనుటకును, తన చిత్తమును ప్రకటించుటకును, ఆయనకిష్టమాయెను. అటుపిమ్మట సత్యము పదిలముగా కాపాడబడునట్లును మరియు ప్రకటింబడునట్లును, శారీరక దుర్నీతి, సాతాను మరియు లోకము యొక్క దుర్బుద్ధికి విరోధముగా సంఘము ఎక్కువ కచ్చితముగా స్థాపింపబడుట కొరకును, దాని ఆదరణ కొరకును, సంఘము తనను తాను సంపూర్ణముగా లేఖనములకు అప్పగించుకొనవలసి యున్నది. దేవుడు పూర్వకాలమందు తన చిత్తమును తన ప్రజలకు ప్రత్యక్షపర్చుచుండిన మునుపటి పద్ధతులు నిలిచిపోయినవి గనుక ఇవన్నియు [d]పరిశుద్ధ లేఖనములను మనకు అత్యావశ్యకమైనవాటిగా చేయుచున్నవి.

([a]2 తిమోతి 3:14–17; యెషయా 8:20; లూకా 16:29,31; ఎఫెసీ.2:20; [b]రోమా 1:19–21; 2:14,15; కీర్తన 19:1–3; [c]హెబ్రీ 1:1; [d]సామె.22:19–21; రోమా 15:4; 2 పేతురు 1:19,20).

**2.** పరిశుద్ధలేఖనము లేదా లిఖితపూర్వకముగా నున్న దేవుని వాక్యము, ఇప్పుడు ఈ క్రింద పేర్కొనబడిన పుస్తకములుగల పాత నిబంధన మరియు క్రొత్త నిబంధన అనే రెండు భాగములుగల పరిశుద్ధ బైబిలు అనే పేరున అందుబాటులో ఉన్నది.

**పాత నిబంధన:** ఆదికాండము, నిర్గమకాండము, లేవీయకాండము, సంఖ్యాకాండము, ద్వితీయోపదేశకాండము, యెహోషువ, న్యాయాధిపతులు, రూతు, సమూయేలు మొదటి గ్రంథము, సమూయేలు రెండవ గ్రంథము, రాజులు మొదటి గ్రంథము, రాజులు రెండవ గ్రంథము, దినవృత్తాంతములు మొదటి గ్రంథము, దినవృత్తాంతములు రెండవ గ్రంథము, ఎజ్రా, నెహెమ్యా, ఎస్తేరు, యోబు, కీర్తనలు, సామెతలు, ప్రసంగి, పరమగీతము, యెషయా, యిర్మీయా, విలాపవాక్యములు, యెహెజ్కేలు, దానియేలు, హోషేయ, యోవేలు, ఆమోసు, ఓబద్యా, యోనా, మీకా, నహూము, హబక్కూకు, జెఫన్యా, హగ్గయి, జెకర్యా, మరియు మలాకీ.

**క్రొత్త నిబంధన:** మత్తయి వ్రాసిన సువార్త, మార్కు వ్రాసిన సువార్త, లూకా వ్రాసిన సువార్త, యోహాను వ్రాసిన సువార్త, అపొస్తలుల కార్యములు, రోమీయులకు వ్రాయబడిన పత్రిక,

కొరింథీయులకు వ్రాయబడిన మొదటి పత్రిక, కొరింథీయులకు వ్రాయబడిన రెండవ పత్రిక, గలతీయులకు వ్రాయబడిన పత్రిక, ఎఫెసీయులకు వ్రాయబడిన పత్రిక, ఫిలిప్పీయులకు వ్రాయబడిన పత్రిక, కొలొస్సయులకు వ్రాయబడిన పత్రిక, థెస్సలొనీకయులకు వ్రాయబడిన మొదటి పత్రిక, థెస్సలొనీకయులకు వ్రాయబడిన రెండవ పత్రిక, తిమోతికి వ్రాయబడిన మొదటి పత్రిక, తిమోతికి వ్రాయబడిన రెండవ పత్రిక, తీతుకు వ్రాయబడిన పత్రిక, ఫిలెమోనుకు వ్రాయబడిన పత్రిక, హెబ్రీయులకు వ్రాయబడిన పత్రిక, యాకోబు వ్రాసిన పత్రిక, పేతురు వ్రాసిన మొదటి పత్రిక, పేతురు వ్రాసిన రెండవ పత్రిక, యోహాను వ్రాసిన మొదటి పత్రిక, యోహాను వ్రాసిన రెండవ పత్రిక, యోహాను వ్రాసిన మూడవ పత్రిక, యూదా వ్రాసిన పత్రిక, ప్రకటన గ్రంథము.

పరిశుద్ధ బైబిలులోని గ్రంథములు లేదా పుస్తకములన్నియు ఒకని విశ్వాసమునకు మరియు జీవితమునకు ప్రయోజనపడు నియమమై యుండునట్లు [e]దైవావేశము వలన కలిగినవై యున్నవి. ([e]2 తిమోతి 3:16).

**3.** 'అపొక్రిఫ' అని సామాన్యముగా పిలువబడు పుస్తకములు, [f]దేవుని ప్రేరేపణ వలన వ్రాయబడనివైనందువలన, ప్రామాణిక లేఖనములలో చేర్చబడలేదు. కాబట్టి, అవి సంఘమునకు దేవుని అధికారముగలవి కాదు. అవి ఇతర విధములుగా ఆమోదింప బడినవిగానైనా అయియుండ నేరవు, అవి మనుష్యుల రచనలుగా గాక ఇతరత్ర ఉపయోగింపబడలేదు. ([f]లూకా 24:27,44; రోమా 3:2)

**4.** లేఖనమునకుగల అధికారమునుబట్టి అది నమ్మదగినదై యున్నది. అయితే, లేఖనము యొక్క అధికారము ఏ మనుష్యుని లేదా సంఘము యొక్క సాక్ష్యము మీద కాదు గాని, (ఆయనే సత్యమైయున్న) దాని గ్రంథకర్తయైన [g]దేవుని మీదనే ఆధారపడియున్నది. కాబట్టి అది దేవుని వాక్యమై యున్నది గనుక అది అంగీకరింపదగినదియునై యున్నది.

([g]2 పేతురు 1:19–21; 2 తిమోతి 3:16–17; 2 థెస్స.2:13; 1 యోహాను 5:9)

**5.** పరిశుద్ధ లేఖనముల గూర్చి దేవుని సంఘమిచ్చు సాక్ష్యమునుబట్టి మనము లేఖనముల యెడల ఉన్నతమైన మరియు పూజనీయమైన గౌరవముగలవారమగునట్లు చలించిపోవచ్చు లేదా ప్రేరేపింపబడవచ్చు. లేఖనములలోగల దివ్యాంశము, సిద్ధాంతము యొక్క సార్థకత్వము, దాని శైలి ప్రదర్శించు ఘనతాప్రభావము, సమస్త భాగములలోగల సమ్మతి, (దేవునికి మహిమకలుగజేయుటకుగల) సమస్తము యొక్క ఆస్కారము, మానవుల రక్షణార్థమై వారికి అందుబాటులో నున్న ఒకే ఒక్క మార్గము గూర్చి అది పూర్తిగా కనుగొనిన దాని ఆవిష్కారము, మరియు సాటిలేని అనేక ఇతర శ్రేష్ఠత్వములు, మరియు మొదలగు దాని యావత్ పరిపూర్ణతలు, తద్వారా అది దేవుని వాక్యమైయున్నదని తనంతటతానే సమృద్ధిగా రుజువుచేయు తర్కములై యున్నవి. అట్లయినను, [h]పొరపాటులులేని సత్యము విషయమైన మన సంపూర్ణ ఒప్పింపు, నిశ్చయత, మరియు దాని దైవిక అధికారము, మన అంతరములోగల దేవుని వాక్యము ద్వారా మరియు దేవుని వాక్యముతో సాక్ష్యమిచ్చుచుండు పరిశుద్ధాత్మ చేయు కార్యమై యున్నది.

([h]యోహాను 16:13,14; 1 కొరింథీ.2:10–12; 1 యోహాను 2:20,27)

**6.** [i]దేవుని సొంత మహిమ, మానవుని రక్షణ, వాని విశ్వాస సహితమైన జీవితము కొరకు అవసరమైన సకల విషయములకు సంబంధించిన ఆయన ఆలోచన, పరిశుద్ధ లేఖనములో సుస్పష్టముగా ఏర్పాటుచేయబడి యున్నది లేదా అది అవశ్యముగా కలిగియన్నది: ఈ లేఖనములకు, అది పరిశుద్ధాత్మ చేత బయలుపరచబడిన నూతన విషయమైనా, లేదా మానవుల సాంప్రదాయముల ప్రకారమైనదైనా, ఏ సమయములోనైనా, ఏదియైనను చేర్చబడకూడదు.

అయినను, వాక్యములో బయలుపరచబడిన విషయాల యొక్క రక్షణార్థమైన గ్రహింపు నిమిత్తము, [k]దేవుని **ఆత్మ** మన అంతరంగములో కలిగించు ఉద్దీపనము అవసరమగును. మరియు దైవారాధన, సంఘ పరిపాలన, మానవ చర్యలు మరియు సమాజములకు సాధారణమైనవైన కొన్ని పరిస్థితులున్నాయనియు, [l]ఇవన్నియు స్వభావసిద్ధమైన జ్ఞానము మరియు క్రైస్తవ వివేకము చేత, ఎల్లప్పుడు పాటింపబడవలసియున్న వాక్యములోని సాధారణ నియమముల ప్రకారము ఆదేశింపబడవలసి యున్నవనియు మేము ఒప్పుకొనుచున్నాము.

([i]2 తిమోతి 3:14–17; గలతీ.1:8,9; [k]యోహాను 6:45; 1 కొరింథీ.2:9–12; [l]1 కొరింథీ.11:13,14; 1 కొరింథీ.14:26,39/40)

**7.** లేఖనములోని సకల సంగతులు [m]ఒకే రీతిలో సామాన్యమైవిగా లేవు. ఇంతేకాదు అవి అందరు గ్రహించగలుగుటకు స్పష్టమైనవిగా లేవు. అయినను, ఒకడు తన రక్షణ కొరకు వాటిని తెలిసికొని, విశ్వసించి, పాటించుటకు అవసరమైన విషయాలు, విద్యావంతులైనా లేదా విద్యలేని పామరులైనా, సామాన్య మాధ్యమములను సరైన విధంగా ఉపయోగిస్తూ, వాటి గూర్చి సమృద్ధియైన గ్రహింపు సంపాదించుకొనగలుగుటకు, [n]అవి లేఖనములోని ఒక పుస్తకములో లేనట్లయితే మరొక పుస్తకములోనైనా సుస్పష్టముగా పేర్కొనబడి గ్రహించుటకు సులభముగా తెలుపబడి యున్నవి. ([m]2 పేతురు 3:16; [n]కీర్తన 19:7; కీర్తన 119:130)

**8.** (ప్రాచీన కాలములో దేవుని ప్రజల మాతృభాషయై యుండిన) [o]హెబ్రీ భాషలో నున్న పాత నిబంధన, (అది వ్రాయబడినప్పుడు ఆ ప్రదేశములోని సకల జనాంగములకు సామాన్యముగా తెలిసిన భాషయైన) గ్రీకు భాషలో నున్న క్రొత్త నిబంధన, దేవుని చేత ప్రత్యక్షముగా ప్రేరేపింపబడినవి. అవి ఊహింపశక్యముకానంత గొప్పదైన శ్రద్ధ మరియు కాపుదలలో యుగయుగాలుగా పవిత్రమైనవిగా కాపాడబడినవి. కాబట్టి అవి [p]ప్రామాణికమైనవై యున్నవి. గనుక మతపరమైన సమస్త ఇతర వివాదాస్పదములలో వలె, సంఘము చివరకు ఈ లేఖనములనే హత్తుకొని ఉండవలసి యున్నది. [q]కాని లేఖనములను తెలిసికొనవలసిన హక్కు మరియు వాటియందు ఆసక్తిగల దేవుని ప్రజలందరికి ఈ ఆదిమ భాషలు తెలియవు గనుక, దేవునియందలి భయభక్తులతో వాటిని చదువవలెననియు, [r]పరిశోధింపవలెననియు వారు ఆజ్ఞాపింపబడి యున్నారు. కాబట్టి దేవుని వాక్యము సమస్త సామాన్య ప్రజానీకం దేవుని వాక్యమును వారి హృదయాల్లో [t]సమృద్ధిగా ఉంచుకొని, దేవునికి అంగీకారమైన రీతిలో ఆయనను ఆరాధించగలుగునట్లును, లేఖనముల ద్వారా వారు అలవర్చుకొను ఓరిమి మరియు వారు పొందుకొను ఆదరణ చేత నిరీక్షణగలవారై యుండునట్లును, అవి

[s]అందజేయబడు ప్రతి జనాంగము యొక్క సామాన్య భాషలోనికి అవి భాషాంతరము చేయబడవలసి వచ్చినది.

([o]రోమా 3:2; [p]యెషయా 8:20; [q]అపొ.15:14–15; [r]యోహాను 5:39; [s]1 కొరింథీ.14:6,9,11,12,24,28; [t]కొలస్సీ.3:16)

**9.** లేఖనమునకు అర్థము చెప్పుటకు సంబంధించిన పొరపాటులులేని నియమము, [u]లేఖనమే అయియున్నది. కాబట్టి, లేఖనములోని ఏ భాగము యొక్క నిజమైన మరియు సంపూర్ణమైన భావము గూర్చిన (బహువిధమైనది కాదు, గాని ఒకటే) సందేహము తలెత్తినప్పుడు, దాని గూర్చి మరి ఎక్కువ స్పష్టముగా తెలియజెప్పెడి ఇతర లేఖన భాగములను పరిశోధించి సరైన జవాబును తెలిసికొనవలెను. ([u]2 పేతురు 1:20,21; అపొ.15:15–16)

**10.** మతపరమైన సమస్త వివాదములు నిర్ధారింపబడవలసియున్న, మహా సభలన్నియు తీర్మానించిన సమస్త కట్టడలు, ప్రాచీన రచయితల అభిప్రాయములు, మనుష్యుల సిద్ధాంతములు, దురాత్మలు పరీక్షింపబడబడవలసియున్న, మరియు మనము ఆయన తీర్పు మీద ఆధారపడవలసి యున్న సర్వోన్నతుడైన న్యాయాధిపతి, పరిశుద్ధాత్మ చేత బయలుపరచబడిన [x]పరిశుద్ధ లేఖనము తప్ప ఇతరమైన దేదియును అయియుండజాలదు. తుదకు మన విశ్వాసమును ధ్రువపర్చునవి ఈ విధమునగా అనుగ్రహింపబడిన లేఖనములే.

([x]మత్తయి 22:29,31,32; ఎఫెసీ.2:20; అపొ.28:23)

# అధ్యాయము - 2
# దేవుడు మరియు పరిశుద్ధ త్రిత్వము గురించి

**1.** మన ప్రభువైన [a]దేవుడు జీవముగల అద్వితీయ దేవుడు, ఆయనే నిజమైన దేవుడు, ఆయన తప్ప వేరొక దేవుడు లేడు. [b]ఆయన స్వయంభువుడై యున్నాడు గనుక మొదటివాడును, కడపటివాడును ఆయనే. [c]ఆయన '**ఉన్నవాడును**', పరిపూర్ణతలో అపరిమితమైనవాడై యున్నాడు. ఆయన తత్వము ఆయనకు తప్ప ఇతరులెవరికిని గ్రహింపశక్యము కాదు. [d]ఆయన అత్యంత పవిత్రమైన ఆత్మయు, [e]అదృశ్యుడును, స్వరూపుడునై యున్నాడు. ఆయన అక్షయుడునై, ఎవరును సమీపింపరాని తేజస్సులో నివసించుచున్నాడు. [f]ఆయన మార్పులేనివాడు. [g]ఆకాశమహాకాశములు సహితము పట్టజాలనివాడు. [h]నిత్యుడు. గ్రహింపశక్యముకానివాడు. [i]సర్వశక్తిమంతుడు. సమస్త విషయములలో ఆయన అనంతమైనవాడు, [k]అతి పరిశుద్ధుడు, ఆయన జ్ఞానమునకు మితి లేదు. [l]ఆయన మార్పులేని మరియు అత్యంత నిర్మలమైన తన చిత్తము చొప్పున [m]తన సొంత మహిమ కొరకు సమస్తమును చేయుచున్నాడు. ఆయన అత్యంత ప్రేమామయుడు, కృపామయుడు, కనికరముగలవాడు. దీర్ఘశాంతముగలవాడు, మంచితనము మరియు విస్తారమైన కృపాసత్యముగలవాడు. దోషములను, అతిక్రమములను

మరియు పాపమును క్షమించువాడై యున్నాడు. ఆయనను విశ్వాసముతో వెదకువారికి ఆయన [n]ఫలము దయచేయువాడై యున్నాడు. ఆయన అత్యంత నీతిపరుడు, [o]తీర్పు తీర్చుటలో భయంకరుడు ఏలయనగా ఆయన తీర్పులు న్యాయమైనవి. [p]ఆయన సకల పాపమును అసహ్యించుకొనును. [q]ఆయన ఏ విధముగాను దోషులను నిర్దోషులనుగా ఎంచడు.

([a]1 కొరింథీ.8:4,6; ద్వితీ.6:4; [b]యిర్మీయా 10:10; యెషయా 48:12; [c]నిర్గమ 3:14; [d]యోహాను 4:24; [e]1 తిమోతి 1:17; ద్వితీ.4:15:16; [f]మలాకీ 3:6; [g]1 రాజులు 8:27; యిర్మీయా 23:23; [h]కీర్తన 90:2; [i]ఆది.17:1; [k]యెషయా 6:3; [l]కీర్తన 115:3; యెషయా 46:10; [m]సామె.16:4; రోమా 11:36; [n]నిర్గమ 34:6,7; హెబ్రీ.11:6; [o]నెహె.9:32,33; [p]కీర్తన 5:5,6; [q]నిర్గమ 34:7; నహూము 1:2,3)

**2.** దేవుడు తానే సమస్త [r]జీవము, [s]మహిమౌన్నత్యము, [t]మంచితనము, దయాళుత్వముగలవాడు. [u]ఆయన తనకుతానే సర్వసమృద్ధియైయుండి. సమస్తములో, సమస్తము ద్వారా, సమస్తము కొరకు, సమస్తముపై తన మహిమను బయలుపరుస్తున్నాడు. గనుక ఆయన సృజించిన ఏ ప్రాణియైనను ఆయనకు ప్రయోజనకారి కానేరదు, ఆయన వాటి వలన మహిమను పొందడు. [x]ఆయన మాత్రమే సమస్తమునకు మూలాధారమై యున్నాడు గనుక సమస్తమును ఆయన మూలముననను, ఆయన ద్వారాను, మరియు ఆయన నిమిత్తమును కలిగియున్నవి. ఆయన సకల ప్రాణులపై [y]సర్వోన్నతమైన ఆధిపత్యము, అధికారముగలవాడై యున్నాడు. గనుక ఆయన వాటి ద్వారా చేయుటకు, వాటి కొరకు చేయుటకును లేదా వాటి వలన తన కిష్టమువచ్చినట్టుగా పనిచేయగలడు. [z]ఆయన దృష్టికి, సమస్తమును తేటగా ఉన్నవి, ఆయనకు మరుగైనదేదియు లేదు. [a]ఆయన జ్ఞానమునకు పరిమితి లేదు. ఆయన పొరపాటులుండనేరనివాడు. ఆయనకు సాధ్యముకాదన్నట్టుగా లేదా అనిశ్చయమైనదన్నట్టుగా. ఆయన ఏ ప్రాణి మీదనైనను ఆధారపడడు. ఆయన తన ఆలోచనలన్నిటిలోను, [b]తన చేతి పనులన్నిటిలోను, తన ఆజ్ఞలన్నిటిలోను నిర్మలుడు. సృష్టికర్త మరియు సర్వము ఆయనే గనుక అది ఏ విధమైన ఆరాధనయైనను, పరిచారమైనను, లేదా విధేయతయైనను, సృజింపబడిన సమస్తము, [c]దేవదూతలు మరియు మానవులు, ఆయనకు ప్రీతికరమైనది చేయుచు ఆయన యెడల చూపింపవలసిన విధేయత చూపును.

([r]యోహాను 5:26; [s]కీర్తన 148:13; [t]కీర్తన 119:68; [u]యోబు 22:2–3; [x]రోమా 11:34–36; [y]దాని.4:25,34–35; [z]హెబ్రీ.4:13; [a]యెహె.11:5; అపొ.15:18; [b]కీర్తన 145:17; [c]ప్రకటన 5:12–14)

**3.** దైవికమైన మరియు అంతములేని ఈ దేవత్వములో ముగ్గురు వ్యక్తులున్నారు: [d]తండ్రి, వాక్యము లేదా కుమారుడు, మరియు పరిశుద్ధాత్మ. ఈ ముగ్గురు అధికారములోను, నిత్యత్వము విషయంలోను [e]అవిభక్తమైన ఒకే సంపూర్ణ దేవత్వముగలవారుగా ఏకమైయున్నారు: తండ్రి ఎవరి వలనను సృజింపబడలేదు లేదా కలుగలేదు; కుమారుడు, తండ్రి వలన కలిగిన [f]అద్వితీయ కుమారుడై యున్నాడు; [g]పరిశుద్ధాత్మ, తండ్రి మరియు కుమారుని నుండి కలిగినవాడు. అందరును ఆది అంతములేనివారై, స్వభావములోగాని అస్తిత్వములో గాని

విభజింపబడక ఒక్క దేవుడై యుండి, పరస్పర సంబంధముగల విశిష్ట లక్షణములు మరియు వ్యక్తిగత సంబంధముల వలన వేరువేరై యున్నారని గుర్తింపబడుచున్నారు. ఇది మనము దేవునితో కలిగియుండగల సకల సంబంధములకును, సౌకర్యవంతముగా ఆయన మీద ఆధారపడుటకును మూలాధారమైన త్రిత్వ సిద్ధాంతమై యున్నది.

([d]1 యోహాను 5:7–8; మత్తయి 28:19; 2 కొరింథీ.13:14; [e] నిర్గమ 3:14; యోహాను 14:11; 1 కొరింథీ.8:6; [f]యోహాను 1:14,18; [g]యోహాను 15:26; గలతీ.4:6)

# అధ్యాయము - 3
# దేవుని కట్టడ గురించి

**1.** దేవుడు శాశ్వతకాలము మొదలుకొని, తన జ్ఞానము మరియు పరిశుద్ధ ఆలోచననుబట్టి, స్వేచ్ఛగాను, మార్పులేని విధముగాను, సమస్తమును – అది ఏది జరిగినను తననుబట్టి జరుగవలెనని తన చిత్తానుసారముగా చేసిన [a]నిర్ణయమునుబట్టి శాసించెను. గమనించవలసినదేమనగా, దేవుడు పాపమునకు కర్త కాదు, పాపముతో [b]సాంగత్యము చేయడు; హింస అనేది జీవుల చిత్తమునకు ఇవ్వబడలేదు, ఆలాగే, జరుగబోయే విషయములయొక్క కారణముల అనుమతి లేదా సంభావ్యత తీసివేయబడలేదుగాని, అది [c]స్థాపింపబడినది. సమస్తమును క్రమబద్ధంగా జరిగించుటలో ఆయన జ్ఞానము మరియు తన శాసనమును నెరవేర్చుటలో ఆయన శక్తి మరియు విశ్వాస్యత [d]కనబడుచున్నవి.

([a]యెషయా 46:10; ఎఫెసీ.1:11; రోమా 9:15,18; [b]యాకోబు 1:13; 1 యోహాను 1:5; [c]అపో.4:27–28; యోహాను 19:11; [d]సంఖ్యా.23:19; ఎఫెసీ.1:3–5)

**2.** [f]రాబోయే కాలమును భవిష్యత్తుగాను, లేదా ఫలాన కారణములనుబట్టి సంభవించు సంఘటనలుగాను దేవుడు ముందుగా చూచాడు గనుక, ఊహింపబడిన విషయములన్నిటిలో [e]ఏది సంభవింపవచ్చునో లేదా సంభవింపగలవో ఎరిగియున్నప్పటికిని, దేవుడు దేనినికూడ శాసించలేదు.

([f]అపో.15:18; [e]రోమా 9:11,13,16,18)

**3.** దేవుని కృపనుబట్టి, ఆయన మహిమయొక్క ప్రత్యక్షత నిమిత్తము, తన [g]కృపామహిమకు కీర్తి కలుగునట్లు, [h]కొందరు మనుష్యులు మరియు దేవదూతలు ముందుగానే ఏర్పాటు చేయబడ్డారు, లేదా ప్రభువైన యేసు క్రీస్తుద్వారా ముందుగా నిర్ణయింపబడ్డారు. మిగిలినవారు, వారికి తగిన [i]న్యాయమైన తీర్పు విధింపబడునట్లు మరియు ఆయన మహిమాయుక్తమైన న్యాయమునకు స్తుతి కలుగునట్లు తమ పాపమునుబట్టి వారు తమ జీవితమును కొనసాగిస్తారు.

([g]ఎఫెసీ.1:5–6; [h]1 తిమోతి 5:21; మత్తయి 25:34; [i]రోమా 9:22–23; యూదా 4)

**4.** ముందుగానే ఏర్పాటు చేయబడిన మరియు నిర్ణయింపబడిన యీ దేవదూతలు

మరియు మనుష్యులు విశేషంగాను మరియు మార్పుచెందని విధంగా రూపించబడినవారు, వారి [j]సంఖ్య హెచ్చింపబడలేకుండా, తగ్గింపబడలేకుండా, నిశ్చితమైనదిగాను మరియు నిర్ధారితమైనదిగాను ఉన్నది. ([j]2 తిమోతి 2:19; యోహాను 13:18)

**5.** [k]సృష్టింపబడినవాటిలో తగిన స్థితి లేనప్పటికిని, తాను ఆలాగు చేయుటకు హేతువు ఏదియు లేనప్పటికిని, మానవకోటిలో [l]నిత్యజీవము కొరకు నిర్ణయింపబడినవారిని, దేవుడు, జగత్తు పునాది వేయక మునుపే తన శాశ్వతమైన మరియు స్థిరమైన నిర్ణయమునుబట్టియు, మర్మసహితమైన తన చిత్తము మరియు తన దయాసంకల్పమునుబట్టియు, కేవలము తన ఉచితమైన కృప మరియు ప్రేమనుబట్టియు, నిత్య మహిమ నిమిత్తము క్రీస్తునందు ఏర్పాటు చేసికొనెను. ([k]రోమా 9:13–16; ఎఫెసీ.2:5, 12; [l]ఎఫెసీ.1:4–11; రోమా 8:30; 2 తిమోతి 1:9; 1 థెస్స.5:9)

**6.** ఏర్పరచబడినవారిని దేవుడు ఏలాగు మహిమ నిమిత్తము నియమించెనో, ఆలాగుననే తన నిత్యమైన, చిత్తప్రకారమైన దయాసంకల్పమునుబట్టి దానిని నెరవేర్చే [m]సాధనములను కూడ ముందుగా నిర్ణయించుకొనెను. కావున, ఏర్పరచబడినవారు, ఆదామునందు పడిపోయినవారైయుండి, క్రీస్తుద్వారా [n]విమోచించబడుదురు. వారు, తగిన కాలమందు కార్యములను చేయు ఆయన ఆత్మద్వారా క్రీస్తునందు విశ్వాసముంచుటకు సార్థకముగా [o]పిలువబడుదురు. తరువాత, వారు నీతిమంతులుగా తీర్చబడుదురు, కుమారులుగా స్వీకరించబడుదురు, పరిశుద్ధపరచబడుదురు, మరియు [p]రక్షణ నిమిత్తము విశ్వాసముద్వారా ఆయన శక్తినిబట్టి కాపాడబడుదురు. [q]ఎన్నుకొనబడినవారు తప్ప మరి ఇతరులలో ఎవరుకూడ క్రీస్తుద్వారా విమోచింపబడరు, లేదా సార్థకముగా పిలువబడరు, నీతిమంతులుగా తీర్చబడరు, కుమారులుగా స్వీకరింపబడరు, పరిశుద్ధపరచబడరు, మరియు రక్షింపబడరు.

([m]1 పేతురు 1:2; 2 థెస్స.2:13; [n]1 థెస్స.5:9–10; [o]రోమా 8:30; 2 థెస్స.2:13; [p]1 పేతురు 1:5; [q]యోహాను 10:26; 17:9; 6:64)

**7.** దేవుని వాక్యమందు బయలుపరచబడిన ఆయన చిత్తము పట్ల శ్రద్ధచూపుచు, దానికి విధేయులగువారు వారికి కలిగిన సార్థకమైన నియామకమునుబట్టి వారి [r]నిత్యమైన ఏర్పాటు విషయంలో రూఢిపరచబడు నిమిత్తము, "ముందుగా నిర్ణయించబడుట" అనే యీ సిద్ధాంతముయొక్క ఉన్నతమైన మర్మము విషయములో వివేచనతోను, భద్రతతోను జాగ్రత్తగా వ్యవహరింపవలెను. సువార్తకు మనఃపూర్వకంగా లోబడువారి నిమిత్తము, యీ సిద్ధాంతము [s]కీర్తి, గౌరవము, దేవుని ప్రశంస, మరియు [t]సాత్వికము, శ్రద్ధ, [u]విస్తారమైన ఓదార్పునకు అర్హత పొందును.

([r]1 థెస్స.1:4–5; 2 పేతురు 1:10; [s]ఎఫెసీ.1:4; రోమా 11:33; [t]రోమా 11:5–6,20; [u]లూకా 10:20)

# అధ్యాయము - 4
# సృష్టి గురించి

**1.** ఆదియందు, [a]తన శాశ్వతమైన శక్తియొక్క, జ్ఞానముయొక్క మరియు మంచితనము యొక్క మహిమను బయలుపరచుటకును, మరియు ఆరు దినములలో ప్రపంచమును మరియు అందులోని [b]దృష్యాదృష్యములైనవన్నియు సృజించుటకును లేదా చేయుటకును తండ్రియైన దేవునికిని, [c]కుమారునికిని, పరిశుద్ధాత్మునికిని ఇష్టమాయెను.

([a]రోమా 1:20; [b]కొలస్సీ.1:16; ఆది.1:31; [c]యోహాను 1:2–3; హెబ్రీ.1:2; యోబు 26:13)

**2.** దేవుడు సమస్త జీవరాసులను చేసిన తరువాత, [d]సమంజసమైన మరియు అమరమైన ఆత్మలు పొందిన [e]మానవుని, పురుషునిగాను, స్త్రీనిగాను, తమ్మును సృజించిన దేవునికి అర్పించుకొనుటకు తగిన అర్హత కలిగినవారిగాను ఆయన సృజించెను. తెలివియందును, నీతియందును మరియు నిజమైన పరిశుద్ధతయందును వారిని తన [f]పోలికలో దేవుడు సృజించెను. వారి [g]హృదయములయందు దేవుని ఆజ్ఞ లిఖింపబడి, వాటిని నెరవేర్చుటకు శక్తిని కలిగినవారై యుండిరి. అదే సమయంలో, ఆజ్ఞను అతిక్రమించే సంభావములున్నవి గనుక, [h]మార్పు చెందుటకు లోనగు తమ స్వంత చిత్తమును అనుసరించి చేయుటకు వారికి స్వేచ్ఛ యివ్వబడింది.

([d]ఆది.2:7; [e]ఆది.1:27; [f]ప్రసంగి 7:29; ఆది.1:29; [g]రోమా 2:14–15; [h]ఆది.3:6)

**3.** వారు హృదయములయందు దేవుని ఆజ్ఞ లిఖించబడుటతోపాటు, మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలములను తినకూడదన్న [i]ఆదేశంకూడ వారు పొందారు. ఈ ఆదేశాన్ని వారు పాటించినచో, దేవునితో వారికున్న అన్యోన్య సంబంధములో వారు సంతోషంగా ఉండవచ్చును మరియు సమస్త జీవరాసులపై [j]అధికారము కలిగియుండవచ్చును.

([i]ఆది.2:17; [j]ఆది.1:26–28)

# అధ్యాయము - 5
# దేవుని ముందుజాగ్రత్త గురించి

**1.** సమస్తమును సృష్టించిన సృష్టికర్తయైన మంచి దేవుడు, తన అపారమైన శక్తి మరియు జ్ఞానమునందు, తన వివేకవంతమైన మరియు పరిశుద్ధమైన ముందాలోచననుబట్టి, నిర్దుష్టమైన భవిష్యద్జ్ఞానము మరియు స్వతంత్రముగాను, మార్పుచెందకుండా ఉండు తన స్వంత [a]చిత్తముయొక్క ఆలోచననుబట్టి, ప్రతి సృష్ట్యమునకు నియమింపబడిన విధిని నెరవేర్చునట్లు,

సమస్త జీవరాసులను మరియు విషయములను – అన్నిటికన్న గొప్పవి మొదలుకొని అన్నిటికన్న [b]అల్పమైనవాటి వరకు – [c]నిర్వహించును, ఆదేశించును, క్రమపరచును, పాలించును. తద్వారా తన జ్ఞానము, శక్తి, న్యాయము, అపరిమితమైన మంచితనము మరియు కనికరము యొక్క మహిమకు కీర్తి కలుగును.

([a]ఎఫెసీ.1:11; [b]మత్తయి 10:29–31; [c]హెబ్రీ.1:3; యోబు 38:11; యెషయా 46:10–11; కీర్తన 135:6)

**2.** మొదటి హేతువైన దేవుని భవిష్యద్జ్ఞానము మరియు శాసనముకు సంబంధించి, ఎవరికిని ఏదియు [d]అకస్మాత్తుగా జరుగక, సమస్తమును [e]మార్పుచెందకుండా, పొరపాటు జరుగకుండా సంభవించునప్పటికిని, అదే ముందాలోచననుబట్టి, రెండవ హేతువుల యొక్క గుణములను అనుసరించి వాటినే [f]అవశ్యముగాను, స్వేచ్ఛగాను లేదా తటస్థముగాను జరుగునట్లు దేవుడు ఆజ్ఞాపించును.

([d]సామెతలు 16:33; [e]అపో.2:23; [f]ఆది.8:22)

**3.** దేవుడు, తన సామాన్య ముందుజాగ్రత్త చొప్పున [g]ఆ యా సాధనములను సద్వినియోగము చేసికొనును, అట్లయినను [h]అవి లేకపోయినను, [i]వాటిని మించి, మరియు [k]వాటికి విరోధముగా తన కిష్టమువచ్చినట్లు చేయుటకు ఆయన స్వతంత్రుడై యున్నాడు.

([g]అపో.27:31,44; యెషయా 55:10–11; [h]హోషేయ 1:7; [i]రోమా 4:19–21; [k]దాని.3:27)

**4.** దేవుని ద్రుఢ సంకల్పము మొదట పతనమైన వారికిని, దేవదూతలు మరియు మానవులందరి ఇతర పాపాత్మకమైన చర్యల యెడల సయితము, [l]చూపింపబడుతున్నదని దేవుని సర్వశక్తిమంతము, శోధింపశక్యముకాని జ్ఞానము, మరియు మార్పులేని మంచితనము ఈనాటి వరకు దేవుని ముందుజాగ్రత్తలో తమ్మునుతామే బయలుపర్చుకొనుచున్నవి. ఆయన దానిని అత్యంత వివేకముతోను, శక్తిమంతముగాను అవకాశమును కల్పించు అనుమతి చేత [m]కట్టడిచేయక, నానావిధ కాలములలో తన పవిత్రమైన [n]మేలు కలుగునట్లు వేరొక విధముగా ఆజ్ఞాపించును లేదా తన అధికారములో ఉంచుకొనును. అయినప్పటికిని, అతి పరిశుద్ధుడును, నీతిమంతుడునైన దేవుని నుండిగాక, మానవుల పాపాత్మకమైన క్రియలు వారిలో నుండే మొదలవుతున్నందువలన, ఆ పాపమునకు దేవుడు బాధ్యుడు కాదు లేదా ఆయన దానిని [o]ఆమోదించడు.

([l]రోమా 11:32–34; 2 సమూ.24:1; 1 దిన.21:1; [m]2 రాజులు 19:28; కీర్తన 76:10; [n]ఆది.50:20; యెషయా 10:6–7,12; [o]కీర్తన 50:21; 1 యోహాను 2:16)

**5.** జ్ఞానమునకు మితి లేనివాడును, నీతిమంతుడును, కృపగల దేవుడు, తన పిల్లలు నానా విధములైన శోధనలు మరియు దుర్నీతిమయమైన తమ సొంత హృదయ వాంఛలను ఎదుర్కొనినప్పుడు, వారిదివరకు చేసిన పాపములనుబట్టి వారిని తీవ్రముగా దండించుటకు లేదా, వారి హృదయములలో దాగియుండిన దుర్నీతి యొక్క బలమును మరియు వంచనను

వారికి చూపించి, తద్వారా వారు తమ హృదయ గర్వము విడిచి [p]తమ్మును తాము తగ్గించుకొనునట్లును; వారి ఆలంబనము కొరకు వారు ఆయన మీద ఇంకా ఎక్కువ సన్నిహితముగాను, నిలుకడగాను ఆధారపడునట్లు వారిని లేవనెత్తుటకును; భవిష్యత్తులో పాపములో పడిపోవునట్లు ఎదురయ్యే సమస్త పరిస్థితులకు విరోధముగాను, న్యాయమైన మరియు పవిత్రమైన మేళ్ల కొరకు వారిని ఇంకా ఎక్కువ అప్రమత్తము చేయుటకును, తరుచుగా తన పిల్లలను కొంత కాలము వరకు విడిచిపెట్టును. ఏలయనగా దేవుని ప్రేమించువారికి అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడినవారికి, ఆయన మహిమార్థమై, [q]మేలు కలుగునట్లు సమస్తము సమకూడి జరుగుచున్నవి.

([p]2 దిన.32:25–26,31; 2 కొరింథీ.12:7–9; [q]రోమా 8:28)

**6.** దుర్మార్గులు మరియు భక్తిహీనులు, వారిదివరకు చేసిన పాపములనుబట్టి నీతిమంతుడైన దేవుడు వారికి [r]గ్రుడ్డితనము కలుగజేసి, వారి హృదయములను కఠినపర్చును; వారి హృదయములు వెలిగింపబడునట్లును, వారి ఆధ్యాత్మిక కన్నులు తెరువబడునట్లును, దేవుడు తన [s]కృపను అనుగ్రహింపకుండుట మాత్రమే కాదు కాని, కొన్నిసార్లు వారికనుగ్రహింపబడిన [t]వరములను కూడా ఆయన ఉపసంహరించుకొని, వారు తమ దుర్నీతి మూలమున పాపము చేయునట్లు వారిని శోధించు [u]సందర్భములకు వారిని గురిచేయును; ఇంతేగాక [x]వారి స్వకీయ దురాలోచనలకు, హృదయ కాఠిన్యమునకు, లోకాశలకు, సాతాను బలమునకు వారిని అప్పగించును. తత్ఫలితంగా వారు తమ హృదయములను [y]కఠినపర్చుకొందురు. అయితే ఇట్టి పరిస్థితుల ద్వారా దేవుడు ఇతరుల హృదయములను మెత్తపర్చును.

([r]రోమా 1:24–26,28; 11:7–8; [s]ద్వితీ.29:4; [t]మత్తయి 13:12; [u]ద్వితీ.2:30; 2 రాజులు 8:12–13; [x]కీర్తన 81:11–12; 2 థెస్స.2:10–12; [y]నిర్గమ.8:15,32; యెషయా 6:9–10; 1 పేతురు 2:7–8)

**7.** దేవుడు ముందాలోచనతో ఏర్పాటుచేసిన సమకూర్పు మొత్తానికి సమస్త జీవరాసులకు చేరుతుంది. గనుక అటుతరువాత యింకా ఎక్కువైన ప్రత్యేక రీతిలో అట్టి ముందాలోచనతో కూడిన ఏర్పాటు తన [z]సంఘమును గూర్చి తగు శ్రద్ధ వహించి, సమస్తము తన సంఘమునకు మేలును చేకూర్చునదై యుండునట్లు చేయును.

([z]1 తిమోతి 4:10; ఆమోసు 9:8–9; యెషయా 43:3–5)

## అధ్యాయము - 6
## మానవ పతనము, పాపము, మరియు దాని శిక్ష గురించి

**1.** దేవుడు మానవున్ని యథార్థపరునిగాను, పరిపూర్ణునిగాను సృజించి, వాడు తన బ్రతుకు కాలమంతయు చావకుండ బ్రతికియుండునట్లు దానిని పాటింపవలసినదనియు,

వాడు దానిని ఉల్లంఘించిన క్షణములో వాడు [a]చచ్చుననియు తెలుపబడిన నీతిమంతమైన నియమమును వానికనుగ్రహించినప్పటికిని, వాడు దానిని పాటింపకుండ ఎంతో కాలం నిలిచియుండలేదు; [b]సాతాను, కుయుక్తితో కూడిన సర్పము రూపంలో వెళ్లి మొదట హవ్వను లొంగదీసుకొన్నాడు. అటుపిమ్మట ఆమె ద్వారా ఆదామును వశపర్చుకొన్నాడు. గనుక వారిరువురును ఎలాంటి బలవంతమైనను లేకుండ, వారు సృజింపబడిన నియమమును మరియు తినకూడదని నిషేధింపబడిన ఫలమును తిని వారికియ్యబడిన ఆజ్ఞను బుద్ధిపూర్వకముగా అతిక్రమించారు. లేనిచో, ఆయన మహిమ నిమిత్తము వారు దానిని తినునట్లు ఆనందముతో అనుమతింపవలెనని ఉద్దేశించిన దేవుడు, జ్ఞానముతో కూడిన మరియు పరిశుద్ధమైన తన ఆలోచన ప్రకారము ఇష్టపడుచుండెను.

([a]ఆది.2:16–17; [b]ఆది.3:12–13; 2 కొరింథీ.11:3)

2. మన మొదటి తలిదండ్రులు, వారు చేసిన ఈ పాపము వలన, ఆరంభములో వారికుండిన [c]నీతి మరియు దేవునితోడి సహవాసము నుండి తొలగిపోయి పడిపోయారు. గనుక వారి పాపము ద్వారా కలిగిన మరణము వారి సంతానమైన మనకందరికిని సంప్రాప్తమాయెను; గనుక [d]అందరును పాపములో చచ్చినవారై, [e]ప్రాణ దేహాత్మలలో సంపూర్ణముగా అపవిత్రులైరి.

([c]రోమా 3:23; [d]రోమా 5:12, మొ॥ [e]తీతు 1:15; ఆది.6:5; యిర్మీయా 17:9; రోమా 3:10–19)

3. ఆదాము మరియు హవ్వ [f]మూల కారణమైయుండి, దేవుని నిర్ణయమునుబట్టి, సర్వ మానవాళికి ప్రాతినిధ్యము వహించుచుండిరి గనుక, ప్రభువైన యేసు ప్రభువైన యేసు [k]వారిని విడిపించితే తప్ప, వారు పాపదోషము మోపబడిననవారై, వారి రాబోయే సామాన్య తరములు దుర్నీతి స్వభావము తరతరాలుగా సంక్రమింపబడినవారై, [g]పాపములో జన్మించినవారై, స్వభావమునుబట్టి దేవుని [h]ఉగ్రతకు పాత్రులై, పాపమునకు దాసులై, [i]మరణమునకు లోనగువారై, సమస్త ఆత్మసంబంధమైన, లౌకికమైన మరియు శాశ్వతకాలముందు దురవస్థలకు గురిచేయబడుదురు.

([f]రోమా 5:12–19; 1 కొరింథీ.15:21–22,45,49; [g]కీర్తన 51:5; యోబు 14:4; [h]ఎఫెసీ.2:3; [i]రోమా 6:20, 5:12; [k]హెబ్రీ.2:14–15; 1 థెస్స.1:10)

4. ఈ ఆది అవినీతి మూలమున, మనమందరము బొత్తిగా [l]రోగగ్రస్తులమైతిమి, దుర్బలులమైతిమి, మరియు మేలైన సమస్తమునకు వ్యతిరేకమైనవారముగా చేయబడితిమి, సకల విధములైన పాపములు చేయుటకు పూర్తిగా ఉన్ముఖులమైతిమి, వాస్తవమైన సమస్త అతిక్రమములు మన హృదయములో నుండియే [m]కలుగుచున్నవి.

([l]రోమా 8:7; కొలస్సీ.1:21; [m]యాకోబు 1:14–15; మత్తయి 15:19)

5. దుర్నీతి స్వభావము, తిరిగి జన్మించినవారిలో, ఈ లోక జీవిత కాలములో [n]నిలిచియుండును; అది క్రీస్తు ద్వారా క్షమింపబడి నలుగగొట్టబడినప్పటికిని, ఈ దుర్నీతి

స్వభావము మరియు తద్వారా కలిగిన మొదటి పర్యవసానములు, నిజముగాను మరియు సరైనవిధముగాను [o]పాపమై యున్నవి.

([n]రోమా 7:18,23; ప్రసంగి 7:20; 1 యోహాను 1:8; [o]రోమా 7:23–25; గలతీ.5:17)

# అధ్యాయము - 7
# దేవుని నిబంధన గురించి

**1.** సృష్టికర్తయైన దేవునికిని ఆయన చేత సృజింపబడిన ప్రాణికిని మధ్య నున్న ఎడబాటు ఎంతో గొప్పదై, శోచనీయమై యున్నది, అయినప్పటికిని ఆయన వాటి సృష్టికర్తయై యున్నాడు గనుక హేతుబద్ధమైన ప్రాణులు ఆయన యెడల తమ విధేయతను చూపింపబద్ధులై యున్నవి. అట్లయినను అవి జీవిత సాఫల్యమును ఎన్నడును సంపాదింపలేకపోయినవి కాని దేవుడే తన వంతుకు [a]స్వచ్ఛందముగా తగ్గించుకొని, దానిని నిబంధన రూపములో వ్యక్తము చేయుటకు ఆనందిస్తున్నాడు. ([a]లూకా 17:10; యోబు 35:7–8).

**2.** ఇంతేగాక, పతనమైన మానవుడు తనను తానే [b]ధర్మశాస్త్రము యొక్క శాపమునకు లోనైనందువలన, కృపాసహితమైన నిబంధనను చేయుటకు దేవునికిష్టమాయెను, ఈ నిబంధన ద్వారా ఆయన యేసు క్రీస్తు ద్వారా పాపులకు [c]జీవమును మరియు రక్షణను ఉచితముగా అనుగ్రహించుచున్నాడు, వారు రక్షింపబడునట్లు వారు ఆయనయందు విశ్వసింపవలెనని కోరుతున్నాడు, వారు ఇష్టపూర్వకముగా విశ్వసింపగలుగునట్లు చేయుటకు, నిత్యజీవము కొరకు ఏర్పరచబడిన వారందరికి తన పరిశుద్ధాత్మను అనుగ్రహించునని [d]వాగ్దానము చేయుచున్నాడు.

([b]ఆది.2:17; గలతీ.3:10; రోమా 3:20–21; [c]రోమా 8:3; మార్కు 16:15–16; యోహాను 3:16; [d]యెహె.36:26–27; యోహాను 6:44–45; కీర్తన 110:3)

**3.** ఈ నిబంధన, సువార్తలో బయలుపరచబడి యున్నది. [e]స్త్రీ సంతానము ద్వారా రక్షణ కలుగునని మొట్టమొదట ఆదామునకు ఇవ్వబడిన వాగ్దానము, ఆ తరువాత యింకా విస్తృతమైన చర్యల ద్వారా, దాని సంపూర్తి [f]చాటింపు క్రొత్త నిబంధనలో పూర్తయ్యింది. ఏర్పరచబడిన వారి విమోచనము గూర్చి తండ్రియైన దేవునికి మరియు కుమారుడైన యేసుక్రీస్తునకు మధ్య కొనసాగిన *నిత్య నిబంధన వ్యవహారములో అది స్థాపింపబడినది. కృపాసహితమైన ఈ నిబంధన ద్వారా మాత్రమే ఎప్పుడైనా గాని [g]రక్షింపబడిన, పతనమైన ఆదాము సంతానమంతయు జీవము మరియు ధన్యకరమైన అమరత్వమును పొందారు. అనాదికాలమున ఆదాము తన అమాయక స్థితిలో ఉండిన ఆ షరతుల ఆధారంగా అంగీకరింపబడుటకు మానవుడు ఇప్పుడు బొత్తిగా అసమర్థుడై యున్నాడు.

([e]ఆది.3:15; [f]హెబ్రీ.1:1; *2 తిమోతి 1:9; తీతు 1:2; [g]హెబ్రీ.11:6,13; రోమా 4:1–2, మొ॥; అపొ.4:12; యోహాను 8:56)

# అధ్యాయము - 8
# మధ్యవర్తియైన క్రీస్తును గురించి

**1.** దేవుని నిత్య సంకల్పములో, వారిరువురి మధ్య చేసికొనబడిన నిబంధన ప్రకారం, దేవునికిని మానవులకును మధ్య [a]మధ్యవర్తియై యుండుటకు తన అద్వితీయ కుమారుడైన ప్రభువైన యేసును ఏర్పరచుకొని అభిషేకించుటకు దేవునికి ఇష్టమాయెను. ఈయన [b]ప్రవక్త, [c]యాజకుడు, మరియు [d]రాజు; సంఘమునకు శిరస్సు మరియు సంఘమునకు రక్షకుడు, సమస్తమునకు వారసుడైనవాడు, లోకమునకు తీర్పు తీర్చువాడునై యున్నాడు. ఆయనకు [e]సంతానముగాను మరియు విమోచింపబడి, పిలువబడి, నీతిమంతులుగా తీర్చబడి, పరిశుద్ధులుగా చేయబడి, మహిమపరచబడి, ఆయన ప్రక్కలో కూర్చుండుటకు ఒక ప్రజను నిత్యత్వము నుంచే దేవుడు ఏర్పరచెను.

([a]యెషయా 42:1; 1 పేతరు 1:19–20; [b]అపొ.3:22; [c]హెబ్రీ 5:5–6; [d]కీర్తన 2:6; లూకా 1:33; ఎఫెసీ.1:22–23; హెబ్రీ.1:2; అపొ.17:31; [e]యెషయా 53:10; యోహాను 17:6; రోమా 8:30)

**2.** దేవుని కుమారుడు, పరిశుద్ధ త్రిత్వములోని రెండవ పురుషమూర్తి, దేవుని నుండి దేవుడును, నిత్యుడైన దేవుడును, తండ్రి మహిమ యొక్క తేజస్సు, లోకమును సృజించిన వానితో, ఆయన చేసిన సమస్తమును నిర్వహించుచు పరిపాలించుచున్నవానితో, ఏక తత్త్వముగలవాడును, సమానుడునైనవాడు, కాలము పరిపూర్ణమైనప్పుడు, దైవలక్షణములను మరియు మానవ దౌర్బల్యములుగల [f]శరీరధారియై, [g]పాపము లేనివాడుగా; పరిశుద్ధాత్మ ఆమె మీదికి వచ్చి ఆమెను కమ్ముకొనినప్పుడు పరిశుద్ధాత్మ చేత కన్య మరియ గర్భమున ధరింపబడి, శర్వోన్నతుని శక్తి ఆమెను కమ్ముకొని ఆమెకు తోడైయుండెను గనుక, యూదా గోత్రములో [h]స్త్రీ సంతానముగా జన్మించి, లేఖనముల ప్రకారము అబ్రాహాము మరియు దావీదు సంతానమైయుండి; రెండు సంపూర్ణమైన, పరిపూర్ణమైన, విశిష్టమైన స్వభావములు వేరుచేయబడరాని విధముగా ఒకే వ్యక్తిలో కలిసిపోయి, మార్పులోగాని, తత్త్వములోగాని లేదా అస్పష్టత లేకుండా, నిజమైన దేవుడును, నిజమైన మానవుడునై యుండిన ఒక్కడే [i]క్రీస్తు, దేవునికిని మానవులకును ఒక్కడే మధ్యవర్తియై యున్నాడు.

([f]యోహాను 1:14; గలతీ.4:4; [g]రోమా 8:3; హెబ్రీ.2:14,16–17; 4:15; మత్తయి 1:22–23; [h]లూకా 1:27,31.35; [i]రోమా 9:5; 1 తిమోతి 2:5)

**3.** ఈ విధముగా, కుమారుని మూర్తిమంతములో, తన మానవ స్వభావముతో దేవునితో ఏకమైన ప్రభువైన యేసు, [l]బుద్ధి జ్ఞానముల సర్వసంపదలు ఆయనయందు గుప్తములైయుండగా, [k]పరిశుద్ధాత్మతో కొలతలేకుండా పరిశుద్ధపరచబడి, అభిషేకింపబడెను. యేసు, సంపూర్ణముగా [n]పవిత్రుడును, నిర్దోషియు, నిష్కల్మషుడును, [o]కృపాసత్య సంపూర్ణుడునై యుండి, మధ్యవర్తిత్వమును మరియు [p]పూటకాపు (జామీను) యొక్క బాధ్యతలను నెరవేర్చుటకై, ఆయన

సమగ్రముగా ఆయత్తము చేయబడినవాడై యుండునట్లు, [m]సర్వసంపూర్ణత ఆయనలో అంతము వరకు నివసింపవలెనని తండ్రికి అభీష్టమాయెను. ఇట్టి బాధ్యతను యేసు తానే వహించినను, దాని నిమిత్తము తన తండ్రి చేత [q]పిలువబడినవాడై, [r]సర్వాధికారము మరియు తీర్పు కూడ తండ్రి చేత ఇవ్వబడినవాడై, ఈ బాధ్యతను నిర్వర్తించుటకై ఆజ్ఞాపింపబడెను.

([k]కీర్తనలు 45:7; అపొ.10:38; యోహాను 3:34; [l]కొలస్సీ.2:3; [m]కొలస్సీ.1:19; [n]హెబ్రీ.7:26; [o]యోహాను 1:14; [p]హెబ్రీ.7:20–22; [q]హెబ్రీ.5:5; [r]యోహాను 5:22,27; మత్తయి 28:18; అపొ.2:36)

4. ధర్మశాస్త్రము ప్రకారముగా ఆయనకు అప్పగింపబడిన బాధ్యతను నెరవేర్చుటకు ప్రభువైన యేసు అత్యంత [s]ఇష్టపూర్వకంగా దానిని చేపట్టి, దానిని [t]పరిపూర్ణముగా నెరవేర్చెను. మన అపరాధములనుబట్టి మనము అనుభవించవలసిన శ్రమను, ఏ పాపము చేయని ఆయన మన కోసము [x]పాపముగా చేయబడి మనకు బదులుగా [u]శిక్షను ఆయన అనుభవించెను. ఆయన తన [y]ఆత్మలో మరణమగునంతటి దు:ఖములను, తన శరీరమందు హింసాత్మకమైన బాధలను భరించెను. ఆయన సిలువవేయబడి, చనిపోయి, సమాధి చేయబడెను, అట్లయినను ఆయన శరీరము [z]కుళ్లపట్టలేదు: [a]మూడవ దినమున చనిపోయిన వారిలో నుండి ఆయన శ్రమనొందిన అదే [b]శరీరముతో తిరిగి లేచెను. అదే శరీరముతో ఆయన పరలోకమునకు [c]ఆరోహణుడై, తండ్రి కుడి చేతి వైపున కూర్చుండి యిప్పుడు మన కొరకు దేవుని సముఖమందు [d]విజ్ఞాపన చేయుచున్నాడు. మనుష్యులకును దూతలకును తీర్పు తీర్చుటకు యుగాంతమందు ఆయన [e]తిరిగి వచ్చును.

([s]కీర్తన 40:7–8; హెబ్రీ.10:5–10; యోహాను 10:18; [t]గలతీ.4:4; మత్తయి 3:15; [u]గలతీ.3:13; యెషయా 53:6; 1 పేతురు 3:18; [x]2 కొరింథీ.5:21; [y]మత్తయి 26:37–38; లూకా 22:44; మత్తయి 27:46; [z]అపొ.13:37; [a]1 కొరింథీ.15:3–4; [b]యోహాను 20:25,27; [c]మార్కు 16:19; అపొ.1:9–11; [d]రోమా 8:34; హెబ్రీ.9:24; [e]అపొ.10:42; రోమా 14:9–10; అపొ.1:11; 2 పేతురు 2:4).

5. ప్రభువైన యేసు, తన పరిపూర్ణ విధేయతతోను తనను తానే బలర్పణ గావించుకొనుట చేతను, నిత్యుడగు పరిశుద్ధాత్మ ద్వారా దేవునికి ఒక్కసారే అర్పించుకొనెను, దేవుని న్యాయమును [f]సంపూర్తిగా నెరవేర్చెను. తండ్రి ఆయనకు అనుగ్రహించిన [g]వారందరిని దేవునితో సమాధానపరచి, వారి కొరకు పరలోక రాజ్యములో నిత్య స్వాస్థ్యమును కొనెను.

([f] హెబ్రీ.9:14, 10:14; రోమా 3:25–26; [g]యోహాను 17:2; హెబ్రీ.9:15)

6. విమోచనార్థమైన మూల్యము, క్రీస్తు శరీరధారియైన తరువాత వరకు వాస్తవముగా ఆయన చేత చెల్లింపబడలేదు. అట్లయినప్పటికిని, దానికి సంబంధించిన *నీతి, సార్థకత్వము, మరియు ఉపకారము, సర్పము తలను చితుకగొట్టు సంతానము ఆయనే అని సూచించిన మరియు ఆయనే జగత్తు పునాది వేయబడినప్పటి నుండి వధింపబడిన [h]గొఱ్ఱెపిల్లయై యున్నాడనియు, ఆయన [i]నిన్న నేడు నిరంతరము ఏకరీతిగా ఉన్నాడనియు బయలుపరచిన

ఆ వాగ్దానములు, ఛాయలు, మరియు బల్యర్పణలలోను మరియు వాటి ద్వారాను, ఏర్పరచబడినవారికి యుగారంభము మొదలుకొని వరుసగా, యుగములన్నిటిలోను, కలుగజేయబడినవి.

(*1 కొరింథీ.10:4; హెబ్రీ.4:2; 1 పేతురు 1:10–11; [h]ప్రకటన 13:8; [i]హెబ్రీ.13:8)

**7.** క్రీస్తు, దేవునికిని మానవులకును మధ్యవర్తిగా చేయు పనులను, తండ్రియైన దేవుడు మరియు కుమారుడైన క్రీస్తు స్వభావములకు సరిపడునవిగా, తండ్రి స్వభావము చేత, తండ్రి స్వభావమునకును, కుమారుని స్వభావము చేత, కుమారుని స్వభావమునకును తగినదానినే చేయును; అట్లయినను, ఆయన తన మూర్తిమంతములో త్రియేక దేవునిలో ఏకమై యున్నందువలన, ఒక స్వభావమునకు సముచితమైన చర్య కొన్ని పర్యాయములు లేఖనములలో, ఇతర స్వభావము చేత [k]సూచింపబడు ఆ పురుషమూర్తికి ఆరోపింపబడుతున్నది.

([k]యోహాను 3:13; అపొ.20:26–28).

**8.** క్రీస్తు నిత్య విమోచనను సంపాదించిన వారందరి కొరకు ఆయన విజ్ఞాపనము చేయుచు వారికి ఆ విమోచనను నిశ్చయముగాను, సమర్థవంతముగాను [l]అన్వయిస్తూ అనుగ్రహించుచుండును. ఆయన తన పరిశుద్ధాత్మ ద్వారా వారిని తన యొద్దకు ఆకర్షించుకొనుచు, రక్షణ మర్మమును ఆయన వాక్యములోను, వాక్యము ద్వారాను వారికి [m]బయలుపర్చుచు, వారు విశ్వాసముతో దానికి విధేయులు కావలెనని, తన వాక్యము మరియు పరిశుద్ధాత్మ చేత వారి హృదయములను [n]ఏలుచు, తన సర్వశక్తిమంతము మరియు జ్ఞానము చేత వారి సకల శత్రువులను [o]జయిస్తూ, ఆయన యొక్క అద్భుతకరమైన మరియు [p]శోధింపశక్యముకాని సంకల్పమునకు పొందికగా నుండు రీతి మరియు మార్గములలో; సమస్త స్వాతంత్ర్యమును మరియు సాటిలేని కృపను, వారు దానిని పొందుటకు యోగ్యులా కాదా అని చూచుటకు షరతులేవియు లేకుండా వారికి అనుగ్రహించుచున్నాడు.

([l]యోహాను 6:37–38; 10:15–16; 17:9; రోమా 5:10; [m]యోహాను 17:6; ఎఫెసీ.1:9; 1 యోహాను 5:20; [n]రోమా 8:9,14; [o]కీర్తన 110:1; 1 కొరింథీ.15:25–26; [p]యోహాను 3:8; ఎఫెసీ.1:8)

**9.** దేవునికిని మానవులకును మధ్య మధ్యవర్తిగా వ్యవహరించాల్సిన హోదా/ఘనత, ప్రవక్త, యాజకుడు, మరియు దేవుని సంఘమునకు రాజైయున్న [q]క్రీస్తునకు మాత్రమే సరైనది. కాబట్టి ఇట్టి హోదా/ఘనత పూర్తిగానైనా లేదా పాక్షికంగానైనా యితరులెవరికిని మార్పిడిచేయబడనేరదు. ([q]1 తిమోతి 2:5)

**10.** ఈ పదవుల సంఖ్య మరియు వరుస క్రమము అవసరమై యున్నది. ఏలయనగా మన [r]అజ్ఞానమునుబట్టి, మనకు ప్రవచనాత్మకమైన ఆయన పదవి అవసరమై యున్నది; మరియు మనము దేవుని నుండి పరదేశుల వలె వేరుచేయబడి యుండుట, మరియు మనము ఆయనకు చేయు ఉత్తమోత్తమైన సేవలు [s]పరిపూర్ణత లేనివై యుండుట వలన, మనలను దేవునితో సమాధానపరచుటకును, మనలను ఆయనకు అంగీకారమైనవారముగా

ఆయన యెదుట నిలువబెట్టుటకును మనకు ఆయన యాజకత్వము అవసరమై యున్నది; మరియు మనము దేవుని యొద్దకు మరలుటకుగల మన అనిష్టము మరియు పూర్తి అసమర్థతనుబట్టి, మరియు విరోధుల నుండి మనము కాపాడబడి సంరక్షింపబడుచు భద్రపరచబడునట్లు, మరియు మనలను [t]ఒప్పించుటకు, అణచుటకు, ఆకర్షించుటకు, ఆదుకొనుటకు, విడిపించుటకు, మరియు మనలను తన పరలోకసంబంధమైన రాజ్యము కొరకు పదిలపర్చుటకు మనకు ఆయనకున్న రాజరిక పదవి అవసరమై యున్నది.

([r]యోహాను 1:18; [s]కొలస్సీ.1:21–22; గలతీ 5:17; [t]యోహాను 16:8; కీర్తన 110:3; లూకా 1:74–75)

# అధ్యాయము - 9
# ఇచ్ఛా స్వాతంత్ర్యము గురించి

1. దేవుడు మానవుని చిత్తమునకు సహజ స్వేచ్ఛను మరియు వాడు ఎంపిక చేసుకొనిన దాని ప్రకారం ప్రవర్తించుటకు అధికారమును దయచేసాడు. ఈ స్వేచ్ఛ [a]బలవంతముగా రుద్దబడలేదు, లేదా స్వాభావికముగా అనివార్యమైన ఏ స్థితినిబట్టియైనా మేలు లేదా కీడు చేయవలెనని నిర్ధారింపబడినది కూడా కాదు.

([a]మత్తయి 17:12; యాకోబు 1:14; ద్వితీ.30:19)

2. మానవుడు, వాని అమాయకత్వ స్థితిలో, తన చిత్త ప్రకారము [b]మేలైన దానిని మరియు దేవునికిష్టమైన దానిని చేయుటకు స్వాతంత్ర్యము మరియు అధికారముగలవాడై యుండెను. కాని, అట్లయినను వాడు ఆ స్వాతంత్ర్యము నుండి పతనమగునట్లు [c]చపలచిత్తుడగుటకు అవకాశముండినది. ([b]ప్రసంగి 7:29; [c]ఆది.3:6)

3. మానవుడు, పాపములో పడిపోవుట వలన, రక్షణవెంటవచ్చు ఆత్మసంబంధమైన ఏ మంచి కార్యమునైనను చేయుటకు యిచ్ఛయింపగల సామర్థ్యమును [d]పూర్తిగా కోల్పోయాడు; గనుక శరీరానుసారుడుగా, మేలు చేయుటకు బొత్తిగా అనిష్టపడుచుండినవాడై, పాపము వలన [e]చచ్చినవాడై, మేలు/మంచి చేయగలుగునట్లు తన స్వంత బలముతో తనను తాను [f]మార్చుకొనలేకపోతున్నాడు లేదా తనను తాను ఆయత్తము చేసికొనలేకపోతున్నాడు.

([d]రోమా 5:6, 8:7; [e]ఎఫెసీ.2:1,5; [f]తీతు 3:3–5; యోహాను 6:44)

4. దేవుడు పాపిని మార్చినప్పుడు, వానిని కృపతో కూడిన స్థితిలోనికి రూపాంతరము చేసినప్పుడు, ఆయన వాని [g]స్వాభావిక పాపమునకు దాసత్వము నుండి వానిని స్వతంత్రునిగా చేయును, మరియు తన కృపచేత మాత్రమే ఆత్మసంబంధమైన ప్రతి మంచి కార్యమును వాడు చేయుటకును, [h]ఇచ్ఛయించుటకును వానికి సామర్థ్యమును కలుగజేయును; అట్లయినను వానిలో యింకను [i]నిలిచియున్న దుర్నీతి మూలమున, మంచి కార్యములను వాడు

పరిపూర్ణముగా చేయలేడు, లేదా యిచ్ఛయింపనూ జాలడు, కాని యింకను చెడు క్రియలనే చేయుచుండును.

([g]కొలస్సీ.1:13; యోహాను 8:36; [h]ఫిలిప్పీ.2:13; [i]రోమా 7:15,18–19,21,23)

5. మానవుని ఈ చిత్తము మహిమగల స్థితిలో మాత్రమే మేలు/మంచి కార్యములు మాత్రమే చేయుటకు [k]పరిపూర్ణమైనదిగాను, స్థిరమైనదిగాను చేయబడినది. ([k]ఎఫెసీ.4:13)

# అధ్యాయము - 10

## సార్థకమైన పిలుపు గురించి

1. దేవుడు నిత్యజీవము నిమిత్తమై ముందుగా నిర్ణయించినవారిని, నియమింపబడిన మరియు అనుకూలమైన సమయములో, వారి స్వభావము చేత పాపము వలన చచ్చినవారైయున్న స్థితిలో నుండి, తన వాక్యము మరియు ఆత్మ ద్వారా, [b]యేసు క్రీస్తు చేత కృపకు మరియు రక్షణకు, [a]సార్థకముగా పిలుచుటకు, ఆయనకిష్టమాయెను. వారు దేవుని విషయాలను ఆత్మసంబంధముగాను మరియు రక్షణార్థముగాను [c]గ్రహించుటకు వారి మనస్సులను వెలిగించి; [d]రాతి వంటి వారి కఠినమైన హృదయమును తీసివేసి, వారికి మాంసపు గుండెను ఆయన వారికిచ్చును; వారి ఇచ్ఛలను పునరుద్ధరిస్తూ, [e]మేలైనదానికి వారిని సర్వశక్తిమంతమైన తన అధికారము చేత నిశ్చయపర్చుచు, వారిని సార్థకముగా యేసు క్రీస్తు యొద్దకు ఆకర్షించును; అట్లయినను వారు ఆయన కృపచేత ఇష్టపూర్వకముగా [f]అత్యధికమైన స్వేచ్ఛతో ఆయన యొద్దకు వచ్చుచుందురు.

([a]రోమా 8:30; 11:7; ఎఫెసీ.1:10–11; 2 థెస్స.2:13–14; [b]ఎఫెసీ.2:1–6; [c]అపొ.26:18; ఎఫెసీ.1:17–18; [d]యెహె.36:26; [e]ద్వితీ.30:6; యెహె.36:27; ఎఫెసీ.1:19; [f]కీర్తన 110:3; పరమగీతము 1:4)

2. సార్థకమైన ఈ పిలుపు దేవుని ఉచితమైన మరియు ప్రత్యేకమైన కృపయే గాని, అది ముందుగానే మానవునిలో చూడబడిన [g]దేని నుండి యైనను కలిగినది కాదు, ఏ అధికారము లేదా జీవుల ప్రతినిధిలోనైననూ చూడబడినది కాదు, ఈ విషయంలో [h]మానవుడు బొత్తిగా నిశ్చేష్టమైనవాడై ఆయన తన ప్రత్యేకమైన కృపతో కూడ, పరిశుద్ధాత్మ చేత బ్రతికింపబడి పునరుద్ధరీకరింపబడునంత వరకు, పాపముల యందును అపరాధముల యందును చచ్చినవాడై యుండెను; వాడు ఈ పిలుపునకు ప్రతిస్పందించుటకై, మృతులలో నుండి క్రీస్తును లేపినవాని కంటె తక్కువైనదేమీ కాని [i]శక్తి చేత అనుగ్రహింపబడుచుండిన మరియు దానియందు అందజేయబడుచుండిన కృపను ఆలింగనము చేసికొనుటకై తద్వారా వానికి సామర్థ్యము కలుగజేయబడినది.

([g]2 తిమోతి 1:9; ఎఫెసీ.2:8; [h]1 కొరింథీ.2:14; ఎఫెసీ.2:5; యోహాను 5:25; [i]ఎఫెసీ.1:19–20)

**3.** పసిపిల్లలుగా మరణించుచుండు ఏర్పరచుకొనబడినవారి పసిపిల్లలు [k]పునరుజ్జీవింపబడి క్రీస్తు చేత పరిశుద్ధాత్మ ద్వారా రక్షింపబడుదురు; పరిశుద్ధాత్మ [l]తనకిష్టమైన సమయములో, స్థలములో, మరియు రీతిగా పనిచేయుచుండును; అదే విధముగా ఏర్పరచబడినవారందరు, వాక్యము యొక్క పరిచర్య మూలముగా శరీరమూలముగా పిలువబడినవారైనందున అసమర్థులైనవారై యుందురు.

([k]యోహాను 3:3,5–6; [l]యోహాను 3:8)

**4.** ఏర్పరచబడని యితరులు, వారికి తెలియజెప్పబడిన సువార్తనుబట్టి వారు పిలువబడినప్పటికిని, పరిశుద్ధాత్మ యొక్క సామాన్య కార్యములు వారు [m]కలిగియున్నప్పటికిని, ఇంకను తండ్రి చేత సార్థకముగా ఆకర్షింపబడనందున, వారు నిజముగా [n]క్రీస్తు యొద్దకు వచ్చుటకు యిచ్ఛయించరు, రాజాలరు, కాబట్టి వారు రక్షింపబడజాలరు: అదే విధముగా క్రైస్తవ విశ్వాసము పుచ్చుకొననివారు సయితం [o]రక్షింపబడజాలరు; వారు ప్రకృతి ప్రదర్శించు దాని సత్యము దృష్ట్యాయైనను, వారు ఒప్పుకొను వారి మతము యొక్క నియమము ప్రకారమైనను తమ జీవితములను రూపొందించుకొనుటకు ఎన్నడును శ్రద్ధగలవారై యుండకపోవచ్చు.

([m]మత్తయి 22:14; 13:20–21; హెబ్రీ.6:4–5; [n]యోహాను 6:44–45,65;
1 యోహాను 2:24–25; [o]అపొ.4:12; యోహాను 4:22; 17:3)

## అధ్యాయము - 11
## నీతిమంతులముగా తీర్చబడుట గురించి

**1.** దేవుడు సార్థకముగా పిలిచినవారిని సయితం, వారి లోనికి నీతిమంతమును చొప్పించుట ద్వారా కాదు, గాని వారి పాపములను [b]క్షమించుచు, వారిని [c]నీతిమంతమైన వారిగా లెక్కిస్తూ, అంగీకరిస్తూ; ఆయన వారిని ఉచితముగా [a]నీతిమంతులనుగా తీర్చును; వారిలో ఏదైనను కలిగించబడినందున కాదు, లేదా వారి చేత ఏదైన చేయబడినదని కాదు, గాని క్రీస్తు నిమిత్తమే తీర్చును; వారు వినిన [d]సువార్తను విశ్వసించి, దానికి విధేయులైనందున వారికి విశ్వాసమును ఆరోపించుట చేత కాదు; కాని ధర్మశాస్త్రమంతటి యెడల క్రీస్తు ప్రదర్శించిన తన క్రియాశీలకమైన విధేయతను వారికి ఆరోపిస్తూ, వారి నీతి యావత్తు నిమిత్తము ఆయన తన మరణము ద్వారా ప్రదర్శించిన నిశ్చేష్టమైన విధేయత, వారు దేవుని వరమే అయియున్న విశ్వాసముతో ఆయనను [e]అంగీకరించి ఆయన నీతి మీద ఆనుకొని యుందురు.

([a]రోమా 3:24, 8:30; [b]రోమా 4:5–8; ఎఫెసీ.1:7; [c]1 కొరింథీ.1:30–31;
రోమా 5:17–19; [d]ఫిలిప్పీ.3:8–9; ఎఫెసీ.2:8–10; [e]యోహాను 1:12; రోమా 5:17)

**2.** ఈ విధముగా క్రీస్తును స్వీకరించి ఆయన మరియు ఆయన నీతి మీద ఆధారపడుట మాత్రమే నీతిమంతులముగా తీర్చబడుటకు [f]ఏకైక సాధనమై యున్నది; అట్లయినను అది

నీతిమంతునిగా తీర్చబడిన వానిలో ఏమియు లేదు, గాని అది మృతమైన విశ్వాసమై యుండక, [g]ప్రేమ వలన కార్యసాధకమయ్యే రక్షణార్థమైన యితర కృపలతో కూడ ఎల్లప్పుడు కలిసియుండును.

([f]రోమా 3:28; [g]గలతీ.5:6; యాకోబు 2:17,22,26)

3. క్రీస్తు, తన విధేయత మరియు మరణము చేత, నీతిమంతులుగా తీర్చబడిన వారందరి ఋణమును పూర్తిగా తీర్చెను; మరియు నీతిమంతులుగా తీర్చబడినవారు చెల్లింపవలసి యుండిన పరిహారమునకు బదులుగా, వారి పక్షమున, ఆయన సిలువ మీద బల్యర్పణగా చిందించిన రక్తము ద్వారా, సరైనదియు, నిజమైనదియు, మరియు [h]దేవుని నీతినిమిత్తమై సంపూర్ణమునైన ఋణమును తీర్చెను; అట్లయినను, ఆయన వారికి తండ్రి చేత అనుగ్రహింపబడినందు వలనను, ఆయన విధేయత మరియు నెరవేర్పు వారికి బదులుగా అంగీకరింపబడినందువలనను, ఈ రెండు పనులు ఆయన [i]ఉచితముగా చేసినందువలనను, వారిలో ఏదైనను ఉన్నట్టు కాదు, గాని ఉచితమైన కృపచేతనే వారు నీతిమంతులుగా తీర్చబడిరి, దేవుని సరైన తీర్పు మరియు సంపన్నమైన కృప పాపులు నీతిమంతులుగా తీర్చబడుటలో [k]మహిమపర్చబడినది.

([h]హెబ్రీ.10:14; 1 పేతురు 1:18–19; యెషయా 53:5–6; [i]రోమా 8:32; 2 కొరింథీ.5:21; [k]రోమా 3:26; ఎఫెసీ.1:6–7, 2:7)

4. [l]ఏర్పరచబడినవారందరిని నీతిమంతులనుగా తీర్చుటకు దేవుడు అనాదికాలముననే నిర్ణయించెను. మరియు వారి పాపముల కొరకు క్రీస్తు యుక్త కాలములో మరణించి, వారు నీతిమంతులుగా తీర్చబడుటకై [m]తిరిగి లేచెను; అట్లయినను, అనుకూల సమయములో యేసు క్రీస్తు ద్వారా పరిశుద్ధాత్మ వారి మీద [n]వాస్తవముగా కుమ్మరింపబడు వరకు వారు వ్యక్తిగతముగా నీతిమంతులుగా తీర్చబడలేదు.

([l]గలతీ.3:8; 1 పేతురు 1:2; 1 తిమోతి 2:6; [m]రోమా 4:25; [n]కొలస్సీ.1:21–22; తీతు 3:4–7)

5. దేవుడు నీతిమంతులనుగా తీర్చిన వారందరి పాపములను ఈనాడు సయితం [o]క్షమించుచున్నాడు, మరియు వారు [p]నీతిమంతులుగా తీర్చబడిన స్థితి నుండి ఎన్నటికిని పడిపోరు, అట్లయినప్పటికిని, వారు వారి పాపముల మూలమున పడిపోవచ్చు, దేవుడు పరలోక [q]తండ్రి వలె కనుపర్చు కృప నుండి తొలగిపోవచ్చు; వారు తమ్మును తాము [r]తగ్గించుకొనునంత వరకు, వారి పాపములను ఒప్పుకొనునంత వరకు, క్షమాపణ కొరకు వేడుకొననంత వరకు, మారుమనస్సుతో వారి విశ్వాసమును నూతనపరచుకొననంత వరకు, ఇట్టి స్థితిలో ఆయన సన్నిధి ప్రసన్నత వారికి సామాన్యముగా పునరుద్ధరింపబడి యుండదు.

([o]మత్తయి 6:12; 1 యోహాను 1:7,9; [p]యోహాను 10:28; [q]కీర్తన 89:31–33; [r]కీర్తన 32:5; కీర్తన 51; మత్తయి 26:75)

6. పాత నిబంధన కాలములోని విశ్వాసులు ఈ విషయములన్నిటిలోను నీతిమంతులుగా

తీర్చబడిన విధానం, ఈనాడు క్రొత్త నిబంధన కాలములో విశ్వాసులు నీతిమంతులుగా తీర్చబడుతున్న [s]అదే విధానమై యుండినది. ([s]గలతీ.3:9; రోమా 4:22–24)

## అధ్యాయము - 12
## దత్తపుత్రులముగా చేయబడుట గురించి

1. నీతిమంతులుగా తీర్చబడినవారందరు, తన కుమారుడైన యేసు క్రీస్తులోను, ఆయన నిమిత్తమును, [a]దత్తు చేసుకొనబడు కృపలో పాలిభాగస్థులనుగా చేయుటకు దేవుడు తన కృపననుగ్రహించెను. దీని ద్వారా వారు దేవుని పిల్లలగుటకు అధికారమిచ్చెను. గనుక దేవుని పిల్లలైన వారందరికిగల స్వేచ్ఛలను మరియు [b]ప్రత్యేక హక్కులను వారు కూడ ఆనందంగా అనుభవించుదురు. వారి నొసట ఆయన [c]పేరు వ్రాయబడును. వారు [d]దత్తపుత్రాత్మను పొందుదురు. వారు [e]కృపాసనము నొద్దకు ధైర్యముగా చేరుకొనగలిగి, "అబ్బా, తండ్రీ" అని మొఱపెట్టగలుగుదురు. వారి యెడల [f]జాలి చూపింపబడును, వారు [g]కాపాడబడుదురు, వారు ఆశ్రయదుర్గము [h]సమకూర్చబడుదురు. మరియు తండ్రి తన కుమారులను [i]శిక్షించినట్లు దండింపబడుదురు. వారు ఎన్నడును [k]విడిచిపెట్టబడరు, కాని [l]విమోచన దినము కొరకు ముద్రింపబడి, చిరకాలము నిలిచియుండు నిత్య రక్షణకు [m]వారసులుగా వాగ్దానములను స్వతంత్రించుకొందురు.

([a]ఎఫెసీ.1:5; గలతీ.4:4–5; [b]యోహాను 1:12; రోమా 8:17; [c]2 కొరింథీ.6:18; ప్రకటన 3:12; [d]రోమా 8:15; [e]గలతీ.4:6; ఎఫెసీ.2:18; [f]కీర్తన 103:13; [g]సామె.14:26–27; [h]1 పేతురు 5:7; [i]హెబ్రీ.12:6; [k]యెషయా 54:8–9; విలాపవాక్యములు 3:31; [l]ఎఫెసీ.4:30; [m]హెబ్రీ.1:14; 6:12)

## అధ్యాయము - 13
## పరిశుద్ధపరచబడుట గురించి

1. క్రీస్తునందు ఏకమై యున్నవారు, సార్థకముగా పిలువబడినవారు, తిరిగి జన్మించినవారు, క్రీస్తు యొక్క మరణ పునరుత్థానముల నీతి విశిష్టత ద్వారా వారిలో సృజింపబడిన నూతన హృదయము మరియు నూతన ఆత్మగలవారై, ఇదే నీతి విశిష్టత ద్వారా, వారిలో [b]ఆయన వాక్యము మరియు పరిశుద్ధాత్మ వారి అంతరంగములో నివసించుచున్నందున, వారు వాస్తవముగాను, వ్యక్తిగతముగాను, [a]అత్యధికముగా పరిశుద్ధపరచబడి యున్నారు; పాప శరీమునకుగల పూర్తి [c]అధికారము నాశనము చేయబడి, [d]దానికి సంబంధించిన నానా విధములైన దురాశలు, ఇచ్ఛలు అంతకంతకు బలహీనపరచబడుచు, చంపివేయబడినవి, గనుక వారు అంతకంతకు ఎక్కువగా జీవింపజేయబడుదురు మరియు రక్షణార్థమైన

కృపలన్నిటిలో [e]బలపరచబడుదురు, పరిశుద్ధత లేకుండా ఎవడును ప్రభువును చూడలేడు గనుక సమస్త యథార్థమైన పరిశుద్ధతను [f]తమ జీవితములలో కనుపర్చుదురు.

([a]అపో.20:32; రోమా 6:5–6; [b]యోహాను 17:17; ఎఫెసీ.3:16–19; 1 థెస్స.5:21–23; [c]రోమా 6:14; [d]గలతీ.5:24; [e]కొలస్సీ.1:11; [f]2 కొరింథీ.7:1; హెబ్రీ.12:14)

2. ఈ విధముగా [g]ఒకడు (వాని ఆత్మ, జీవము మరియు ప్రాణములో) సంపూర్ణముగా పరిశుద్ధపరచబడును, అట్లయినను [h]ఈ జీవితములో అతడు అసంపూర్ణుడే; ఏలయనగా, అతని అవయవములన్నిటిలో యింకా కొన్ని దుర్నీతి శేషములు మిగిలియున్నవి. అందువలన, **ఆత్మ**కు విరోధముగా శరీరము, శరీరమునకు విరోధముగా **ఆత్మ** అపేక్షించును గనుక సమాధానపరచబడనేరని [i]నిరంతరమైన పోరాటము వాటిలో నుండే పుట్టుచున్నవి.

([g]1 థెస్స.5:23; [h]రోమా 7:18,23; [i]గలతీ.5:17; 1 పేతురు 2:11)

3. ఈ పోరాటములో, యింకా శేషించియున్న దుర్నీతి కొంత కాలము వరకు ఎక్కువ [k]ప్రబలముగా విజయము సాధింపవచ్చు. అట్లయినను పరిశుద్ధపరచు క్రీస్తు యొక్క **ఆత్మ** చేత ఎడతెగకుండా అనుగ్రహింపబడుచుండు బలము ద్వారా, [l]తిరిగి జన్మించిన భాగము జయించును; గనుక పరిశుద్ధులు దేవుని యందలి భయభక్తులతో పరిశుద్ధతను పరిపూర్ణము చేసికొంటూ, పరలోక సంబంధమైన జీవితము [m]వెంటబడుచు, శిరస్సు మరియు రాజునైయున్న క్రీస్తు ఆయన వాక్యములో నిర్దేశించిన సకల ఆజ్ఞల విషయములో సువార్తకు విధేయులైయున్నట్లు, కృపలో ఎదుగుచుందురు.

([k]రోమా 7:23; [l]రోమా 6:14; [m]ఎఫెసీ.4:15–16; 2 కొరింథీ.3:18, 7:1)

## అధ్యాయము - 14
## రక్షణార్థమైన విశ్వాసము గురించి

1. కృపాసహితమైన విశ్వాసమునుబట్టి, ఏర్పరచబడినవారు వారి ఆత్మల రక్షణార్థమై విశ్వసించుటకు సమర్థవంతులుగా చేయబడుదురు. ఇది క్రీస్తు అనుగ్రహించు పరిశుద్ధాత్మ [a]వారి హృదయములలో చేయు కార్యమై యున్నది. ఇది సాధారణముగా [b]వాక్యము పరిచర్య చేయబడుట ద్వారా కలుగజేయబడుతున్నది; వినిన వాక్యమును విశ్వసించుట, బాప్తిస్మము పొందుట, ప్రభు భోజన సంస్కారములో పాల్గొనుట, ప్రార్థన చేయుట, మరియు దేవుడు నియమించిన యితర మాధ్యమముల ద్వారా, అది వృద్ధిచేయబడి [c]బలపరచబడును.

([a]2 కొరింథీ.4:13; ఎఫెసీ.2:8; [b]రోమా 10:14,17; [c]లూకా 17:5; 1 పేతురు 2:2; అపో.20:32)

2. ఇట్టి విశ్వాసముతో క్రైస్తవుడు దేవుడు తన వాక్యమునకు ఆయనే అధికారియై

యున్నందునుబట్టి దేవుని వాక్యములో బయలుపరచబడిన [*]సమస్తము సత్యమై యున్నదని నమ్ముచున్నాడు, లోకములోని ఇతర రచనలన్నిటిని [d]మించిన దానిలోని శ్రేష్ఠత్వమును కూడ తెలిసికొనుచున్నాడు. ఏలయనగా అది దేవుని యొక్క విశిష్ట లక్షణముల మహిమ, క్రీస్తు యొక్క స్వభావము మరియు కార్యముల శ్రేష్ఠత్వము, పరిశుద్ధాత్మ చేసిన కార్యములు మరియు చేయించిన పనులలోని అధికారము మరియు సంపూర్ణతగలదై యున్నది: గనుక తన ఆత్మను అతడు ఈ విధముగా నమ్మిన సత్యముపై [e]ఆనించుటకు సమర్థవంతునిగా చేయబడుచున్నాడు; మరియు దానిలో నున్న ప్రత్యేకమైన ప్రతి వాక్యభాగము ప్రకారము భిన్నముగా ప్రవర్తించుచున్నాడు; [f]ఆజ్ఞలకు విధేయతతో లోబడుచున్నాడు, ఆయన [g]మాటకు దీనుడై వణకుచున్నాడు, దేవుడు ఈ లోక జీవితము మరియు రాబోవు లోక జీవితము కొరకు అనుగ్రహించిన [h]వాగ్దానములను విశ్వసించుచున్నాడు; కాని రక్షణార్థమైన ముఖ్య చర్యలు, ఒకడు క్రీస్తుతో కలిగియుండు సంబంధముగలవై, కృపాసహితమైన వాగ్దానమునుబట్టి, నీతిమంతునిగా తీర్చబడుటకు, పరిశుద్ధపరచబడుటకు, మరియు నిత్య జీవము కొరకు ఆయనను అంగీకరిస్తూ, పొందుకొంటూ, [i]ఆయనతోనే సంబంధంగలవై యుండును.

([*]అపొ.24:14; [d]కీర్తన 19:7–10; 119:72; [e]2 తిమోతి 1:12; [f]యోహాను 15:14; [g]యెషయా 66:2; [h]హెబ్రీ.11:13; [i]యోహాను 1:12; అపొ.16:31; గలతీ.2:20; అపొ.15:11)

3. ఈ విశ్వాసం, దాని ప్రమాణములలో విభిన్నముగా, బలహీనముగా లేదా [k]బలముగా ఉన్నప్పటికిని, రక్షణార్థమైన యితర కృప వలెనే, దాని లక్షణము, తాత్కాలిక విశ్వాసుల విశ్వాసము [l]మరియు సామాన్య కృప నుండి, కొంచెమైనను భిన్నమైనదై యుండదు; కాబట్టి, అది అనేక మారులు దాడిచేయబడి బలహీనపరచబడినప్పటికిని, అనేకులలో అది విశ్వాసమునకు కర్తయు [o]దాని కొనసాగించువాడునైన క్రీస్తు ద్వారా సంపూర్ణ [n]నిశ్చయతను పొందుకొనుచు, చివరకు ఆ విశ్వాసమే [m]జయిస్తుంది.

([k]హెబ్రీ.5:13–14; మత్తయి 6:30; రోమా 4:19–20; [l]2 పేతురు 1:1; [m]ఎఫెసీ.6:16; 1 యోహాను 5:4–5; [n]హెబ్రీ.6:11–12; కొలస్సీ.2:2; [o]హెబ్రీ.12:2)

## అధ్యాయము - 15

# నిత్యజీవార్థమైన మారుమనస్సు మరియు రక్షణ గురించి

1. ఏర్పరచబడినవారిలో, మునుపు అవివేకులును, అవిధేయులును, మోసపోయినవారుగా నానావిధములైన దురాశలకును భోగములకును దాసులుగా [a]కాలము గడిపి వయస్సుమళ్లినవారు, దేవుడు వారిని సార్థకముగా పిలిచినందున వారు నిత్యజీవము నిమిత్తమైన మార్పునొందు కృప అనుగ్రహింపబడిరి. ([a]తీతు 3:2–5)

2. మేలు చేయుచు పాపము [b]చేయనివాడొక్కడైనను లేదు, మరియు శోధనలు

ప్రబలియుండుట వలన, మనుష్యులలోని మంచివారు సయితం, అధికారము మరియు మోసమునుబట్టి వారి అంతరంగములోని అవినీతి ద్వారా, తీవ్రమైన పాపములలోను, ఉద్రేకములలోను పడిపోదురు; గనుక దేవుడు తన కృపా నిబంధననుబట్టి, ఈ విధముగా పాపము చేయుచు [c]పడిపోవుచుండు విశ్వాసులు రక్షణార్థమైన మారుమనస్సు నొందుట ద్వారా నూతనపరచబడు సదవకాశమును కనికరముతో సమకూర్చెను. ([b]ప్రసంగి 7:20; [c]లూకా 22:31–32)

**3.** రక్షణార్థమైన ఈ మారుమనస్సు, ఒకడు వాని నానా విధములైన పాపముల విషయములో పరిశుద్ధాత్మ చేత సున్నితమైనవాడుగా చేయబడి, క్రీస్తునందు విశ్వాసముంచి, తన పాపముల విషయమై దైవచిత్తానుసారమైన దు:ఖముతో తనను తాను తగ్గించుకొని, వాటిని అసహ్యించుకొని, స్వయముగా తిరస్కరించి, క్షమాపణ మరియు కృపతో కూడిన బలము కొరకు [e]ప్రార్థించుచు, తన సంకల్పము మరియు ప్రయాసముతో, పరిశుద్ధాత్మ సమకూర్పుల ద్వారా, దేవుని యెదుట సకల విషయములలో యథార్థముగా [f]నడుచుకొనుటకు [d]సువార్త యొక్క కృపతో కూడినదై యున్నది. ([d]జెకర్యా 12:10; అపో.11:18; [e]యెహె.36:31; 2 కొరింథీ.7:11; [f]కీర్తన 119:6,128)

**4.** ఈ శరీరము మరియు సంబంధిత క్రియలు చావునకు లోనైనవై యున్నవి, ప్రతి మానవుడు తనకు తెలిసిన [g]నిర్దిష్టమైన పాపముల విషయమై మారుమనస్సునొందుచుండుట మన జీవితకాలమందంతటను విధిగా కొనసాగుచుండవలసిన విషయమై యున్నది. ([g]లూకా 19:8; 1 తిమోతి 1:13,15)

**5.** దేవుడు విశ్వాసులను రక్షణార్థమై పదిలపర్చుటకు, క్రీస్తు ద్వారా కృపానిబంధనలో చేసిన ముందాలోచనతో కూడిన సదుపాయము ఈ విధముగా నున్నది: [h]మరణదండన విధింపబడ నవసరములేనంతటి అల్పమైన పాపమేదియును లేదు; అట్లయినప్పటికిని, [i]మారుమనస్సు నొందువారికి మరణదండన విధింపబడుటకు కారణమగునంతటి తీవ్రమైన పాపమేదియును లేదు; ఇట్టి పరిస్థితి మూలమున మారుమనస్సు నొందుట గూర్చి ఎడతెరిపిలేకుండా బోధింపవలసిన అవసరమున్నది. ([h]రోమా 6:23; [i]యెషయా 1:16–18; 55:7)

## అధ్యాయము - 16
## సత్క్రియల గురించి

**1.** దేవుడు తన పరిశుద్ధ వాక్యములో [a]ఆజ్ఞాపించిన విధానములో చేయబడు క్రియలు మాత్రమే సత్క్రియలై యున్నవి. మనుష్యులు తమ స్వబుద్ధితో, అధికారమేమియు లేకుండా వివేకశూన్యమైన అమితోత్సాహముతో కల్పించుకొనిన పద్ధతుల ప్రకారము రూపొందింపబడినవి, లేదా [b]మనుష్యుల దృష్టికి గొప్ప తాత్పర్యములుగలవై యున్నట్టు కనబడు విధానములో చేయబడు క్రియలు కావు.

([a]మీకా 6:8; హెబ్రీ.13:21; [b]మత్తయి 15:9; యెషయా 29:13)

**2.** ఈ సత్ క్రియలు, దేవుడు సెలవిచ్చిన ఆజ్ఞలకు విధేయత చూపుతూ చేయబడు క్రియలై యున్నవి. అవి [c]పరిపూర్ణమైన మరియు కార్యసిద్ధి కలుగజేయు విశ్వాసము యొక్క ఫలములు మరియు రుజువులునై యున్నవి; వాటి ద్వారా విశ్వాసులు వారి [d]కృతజ్ఞతను వెల్లడించుదురు, వారి [e]నిశ్చయతను బలపర్చుకొందురు, వారి [f]సహోదరులకు ఆధ్యాత్మిక క్షేమాభివృద్ధి కలుగజేయుదురు, సువార్త ఒప్పుకోలును ఆకర్షణీయము చేయుదురు, విరోధుల నోళ్లు మూయించుదురు. వారు క్రీస్తు యేసునందు సృజింపబడిన దేవుని చేతిపనియైయుండి, [h]పరిశుద్ధత కలుగుటయే వారి ఫలముగా, దాని అంతమైన [i]నిత్యజీవము గలవారై, [g]దేవుని మహిమపర్చుదురు.

([c]యాకోబు 2:18,22; [d]కీర్తన 116:12–13; [e]1 యోహాను 2:3,5; 2 పేతురు 1:5–11; [f]మత్తయి 5:16; [g]1 తిమోతి 6:1; 1 పేతురు 2:15; ఫిలిప్పీ.1:11; [h]ఎఫెసీ.2:10; [i]రోమా 6:22)

**3.** వారు సత్క్రియలు చేయగల సామర్థ్యము ఏమాత్రమును వారి వలన కాదు, గాని [k]క్రీస్తు ఆత్మ చేతనే కలిగినదై యున్నది; గనుక వారు సత్క్రియలు చేయగలుగుటకు సమర్థవంతులగునట్లు, వారు యిదివరకే పొందియున్న కృపలు మాత్రమేగాక, వారు ఇచ్ఛయించుటకును, ఆయనకిష్టమైన పనులు చేయునట్లు వారిలో కార్యసిద్ధి కలుగజేయుటకును అదే పరిశుద్ధాత్మ యొక్క [l]వాస్తవమైన ప్రభావమున్నది, మరియు ఆ ప్రభావము అవసరము; అట్లయినను వారు ఏ కర్తవ్యమునైనను చేయవలసిన అవసరము లేదన్నట్టుగా, వారికి పరిశుద్ధాత్మ ఒక ప్రత్యేకమైన నడిపింపును అనుగ్రహిస్తే తప్ప, వారు ఈ విషయములో అనాసక్తిపరులు కాకూడదు, కాని వారిలో ఉన్న దేవుని కృప తుదమట్టుకు [m]ప్రోత్సాహపరచబడవలెనని వారు శ్రద్ధగలవారై యుండవలెను.

([k]యోహాను 15:4–5; [l]2 కొరింథీ.3:5; ఫిలిప్పీ.2:13; [m]ఫిలిప్పీ.2:12; హెబ్రీ.6:11–12; యెషయా 64:7)

**4.** వారి విధేయతనుబట్టి ఈ జీవితములో సాధ్యమయ్యే అత్యున్నతమైన హోదా సాధించువారు, వారు చేయవలసిన దాని కంటె ఎక్కువ చేయుటకును, దేవుడు కోరుతున్న దాని కంటె ఎక్కువైనను చేయలేకపోతున్నారు, ఏలయనగా వారు చేయవలసియున్న తమ కర్తవ్యములను నెరవేర్చుటలోనే [n]విఫలులై వారు చేయవలసినవి మాత్రమే చేయుచున్నారు.

([n]యోబు 9:2–3; గలతీ 5:17; లూకా 17:10)

**5.** మనము చేసిన మంచి పనులనుబట్టి దేవుడు మన పాపము క్షమించుటకు లేదా మనకు నిత్య జీవము నిచ్చుటకు మనము యోగ్యులము కానేరము. కారణమేమనగా, మన క్రియలకును మున్ముందటి మహిమకును మధ్య గొప్ప అసమానత ఉన్నది, మరియు మనకును దేవునికిని మధ్య అపరిమితమైన ఎడమున్నది, ఈ దేవునికి మన క్రియల చేత ప్రయోజనమేమియు చేకూర్చజాలము లేదా మన [o]పూర్వ పాపములకు చెల్లింపవలసిన ఋణమును పూర్తిగా చెల్లించనూ లేము; కాని మనము చేయగలిగినదంతా చేసినప్పుడు,

మనము చేయుటకు మన కర్తవ్యమైయున్న దానిని మాత్రమే చేసాము, గనుక ప్రయోజనములేని దాసులమై యున్నాము; మరియు అవి ఆయన [p]ఆత్మ వలన కలుగుచున్నందున అవి మంచివై యున్నవి, మన చేత చేయబడినవి మలినమై యున్నవి మరియు ఎంతో బలహీనత, అసంపూర్ణత [q]మిళితమైనవై యున్నవి, గనుక అవి దేవుని తీవ్రమైన శిక్షను తాళజాలనేరవు.

([o]రోమా 3:20; ఎఫెసీ.2:8–9; రోమా 4:6; [p]గలతీ 5:22–23; [q]యెషయా 64:6; కీర్తన 143:2)

**6.** అయితే, విశ్వాసులు క్రీస్తు ద్వారా అంగీకరింపబడుతున్నప్పటికిని, వారి సత్క్రియలు సయితము [r]ఆయన యందు అంగీకరింపబడుతున్నవి; వారు ఈ జీవితంలో దేవుని దృష్టికి పూర్తిగా అనింద్యులైన మరియు దూషింప తగనివారైనట్టు కాదు, గాని ఆయన, వారిని తన కుమారునిలో చూస్తూ, వారిలో అనేక బలహీనతలు మరియు అసంపూర్ణతలున్నప్పటికిని, [s]నమ్మకమైనవారిని స్వీకరించుటకును మరియు ప్రతిఫలమిచ్చుటకును ఇష్టపడుతున్నాడు.

([r]ఎఫెసీ.1:6; 1 పేతురు 2:5; [s]మత్తయి 25:21,23; హెబ్రీ.6:10)

**7.** తిరిగి జన్మించని మనుష్యుల చేత చేయబడిన క్రియలు, వారి దృష్టికి అవి దేవుడు ఆజ్ఞాపించిన క్రియలే అయియున్నప్పటికిని, అవి వారికిని మరియు [t]ఇతరులకును ఉపయోగకరమైనవై యున్నప్పటికిని, అవి [u]హృదయశుద్ధిగల విశ్వాసముతో చేయబడలేదు, మరియు అవి [x]వాక్యము ప్రకారము సరైన విధానములో చేయబడలేదు, అవి సరైన ఉద్దేశముతో, అనగా దేవుని [y]మహిమార్థమై చేయబడలేదు. కాబట్టి అవి పాపాత్మకమైనవై, దేవునికి ప్రీతికరమైనవై యుండజాలవు, మరియు ఒకడు [z]దేవుని కృపను పొందుటకు కూడా వానిని యోగ్యునిగా చేయజాలవు. అట్లయినను వాటిని చేయుటకు అలక్ష్యము చేయుట ఎక్కువ పాపాత్మకమైనదై అది దేవునికి [a]ప్రీతికరమైనదై యుండదు.

([t]2 రాజులు 10:30; 1 రాజులు 21:27,29; [u]ఆది.4:5; హెబ్రీ.11:4,6; [x]1 కొరింథీ.13:1; [y]మత్తయి 6:2,5; [z]ఆమోసు 5:21–22; రోమా 9:16; తీతు 3:5; [a]యోబు 21:14–15; మత్తయి 25:41–43)

## అధ్యాయము - 17
## పరిశుద్ధుల పట్టుదల గురించి

**1.** ప్రియులైనవారిగా దేవుడు అంగీకరించినవారు, సార్థకముగా పిలువబడి ఆయన ఆత్మ చేత పరిశుద్ధపరచబడినవారు, ఆయన ఏర్పరచుకొనినవారికి ఇవ్వబడు విలువైన విశ్వాసము అనుగ్రహింపబడి, బొత్తిగాగాని లేదా ఆఖరుగాగాని కృపతో కూడిన స్థితిలో నుండి పడిపోజాలరు. [a]కాని నిశ్చయముగా అంతము వరకు దానియందే పట్టుదలతో కొనసాగి, నిరంతరము రక్షింపబడినవారై యుందురు. అయితే, దేవుడనుగ్రహించిన వరములు మరియు పిలుపులుగలవారు మారుమనస్సు లేకుండా ఉండుట చూచినప్పటి నుంచి ఆయన

యింకను వారిని తన సంతానముగా, విశ్వాసము, మారుమనస్సు, ప్రేమ, సంతోషము, నిరీక్షణ, మరియు ఆత్మ యొక్క కృపలన్నిటిలోను అక్షయతకై వారిని పోషిస్తూనే ఉంటాడు; అనేక తుఫానులు, వరదలు ఎదురై వారికి విరోధముగా కొట్టినప్పటికిని, వారు విశ్వాసముతో కట్టబడియున్న పునాది మరియు బండ నుండి అవి వారిని ఎన్నటికిని తొలగించజాలవు; అట్లయినప్పటికిని, అల్పవిశ్వాసము మరియు సాతాను కలిగించు శోధనల ద్వారా, సమస్తమును తేటపరచు దేవుని వెలుగు మరియు ప్రేమ కొంత కాలము వరకు మేఘము వలె ఆవరించి, [b]వారిని మరుగుపరచవచ్చు, అట్లయినను ఆయన ఏక రీతిగానే యున్నాడు, [c]గనుక వారు రక్షణ నిమిత్తమై నిశ్చయముగా దేవుని శక్తి చేత కాపాడబడుదురు, అక్కడ వారు వారి కొరకు కొనబడిన స్వాస్థ్యమును ఆనందంగా అనుభవించుదురు, ఏలయనగా వారు ఆయన అరచేతిలో చెక్కబడి యున్నారు, వారి పేర్లు నిత్యత్వము నుండి జీవగ్రంథములో లిఖితములై యున్నవి.

([a]యోహాను 10:28–29; ఫిలిప్పీ.1:4–6; 2 తిమోతి 2:19; 1 యోహాను 2:19; [b]కీర్తన 89:31–32; 1 కొరింథీ.11:32; [c]మలాకీ 3:6)

**2.** పరిశుద్ధులకుగల ఈ పట్టుదల వారి స్వఇచ్ఛ మీద కాదు, గాని మార్పుచేయబడరాని దేవుని సంకల్పము ప్రకారము చేయబడిన [d]ఏర్పాటు మీద ఆధారపడి యుండును. ఈ ఏర్పాటు యేసు క్రీస్తు యొక్క శ్రేష్ఠత్వము మరియు విజ్ఞాపనము యొక్క సార్థకత, ఆయనతో కూడ నున్న [e]ఐక్యత, [f]దేవుని ప్రమాణము, ఆయన ఆత్మ నిలిచియుండుట, వారిలో నున్న దేవుని [g]సంతానము, మరియు కృపా [h]నిబంధన యొక్క స్వభావమునుబట్టి తండ్రియైన దేవుని ఉదారమైన మరియు మారని ప్రేమలో నుండి జాలువారింది. దీనంతటి నుండి దాని యొక్క నిశ్చయత మరియు దోషరాహిత్యము కూడ తలెత్తుచున్నవి.

([d]రోమా 8:30; 9:11,16; [e]రోమా 5:9–10; యోహాను 14:19; [f]హెబ్రీ.6:17–18; [g]1 యోహాను 3:9; [h]యిర్మీయా 32:40)

**3.** సాతాను మరియు లోకము యొక్క శోధనల ద్వారా, వారిలో ప్రబలియున్న దుర్నీతి నిలిచియుండుటనుబట్టియు, వారు పదిలపర్చబడుటకు అందుబాటులో నున్న వారి మాధ్యమమును వారు నిర్లక్ష్యము చేయుచుండుటనుబట్టియు, వారు దు:ఖకరమైన [i]పాపములలో పడిపోదురు. తద్వారా వారు [k]దేవుని అత్యధికమైన కోపమునకు లోనగుదురు. ఆయన పరిశుద్ధాత్మను దు:ఖపర్చునట్లు కొంత కాలము మేరకు వారు వాటిలోనే కొనసాగుదురు. తత్ఫలితంగా వారి స్థిరమైన మనస్సు మరియు [l]సమ్మతిగల మనస్సు బలహీనము చేయబడి, వారి హృదయములు కఠినపరచబడి, వారి అంతరాత్మలు గాయపరచబడును. వారు ఇతరులను [m]గాయపరచి వారి మీద నిందలు మోపినప్పటికిని, [n]తమ మీదికే తాత్కాలిక తీర్పులు తెచ్చుకొందురు. అట్లయినను వారు మరొకసారి నూతనముగా [o]మారుమనస్సు నొందుట వలన, యేసు క్రీస్తునందలి విశ్వాసము ద్వారా అంతము వరకు కాపాడబడుదురు.

([i]మత్తయి 26:70,72,74; [k]యెషయా 64:5,9; ఎఫెసీ.4:30; [l]కీర్తన 51:10,12; [m]కీర్తన 32:3–4; [n]2 సమూ.12:14; [o]లూకా 22:32, 61–62)

# అధ్యాయము - 18
## కృప మరియు రక్షణ నిశ్చయత గురించి

**1.** అల్ప విశ్వాసులు మరియు తిరిగి జన్మించని ఇతరులు, దేవునికి ప్రీతికరమైనవారై యుండుట మరియు రక్షణ స్థితి గూర్చిన అబద్ధ నిరీక్షణ మరియు ఐహిక విచారముల చేత తమ్మునుతాము నిరర్థకముగా మోసపుచ్చుకొనినప్పటికిని, వారికున్న ఇట్టి [a]నిరీక్షణ నశించును; అట్లయినను ప్రభువైన యేసునందు నిజముగా విశ్వాసముంచుచు, మన:పూర్వకముగా ఆయనను ప్రేమించుచు, ఆయన యెదుట మంచి మనస్సాక్షితో నడుచుకొనుటకు ప్రయాసపడువారు, ఈ జీవితములో వారు [b]కృపాస్థితిలో ఉన్నారనే నిశ్చయతను నిశ్చయముగా కలుగజేయబడుదురు, గనుక వారిని ఎన్నడును [c]సిగ్గుపరచని దేవుని మహిమా నిరీక్షణ యందు వారు ఆనందించవచ్చును.

([a]యోబు 8:13–14; మత్తయి 7:22–23; [b]1 యోహాను 2:3; 3:14,18–19,21,24; 5:13; [c]రోమా 5:2,5)

**2.** ఈ నిశ్చయత కేవలము ఆధారము లేకుండా ఊహించుకొనబడినదిగాని, [d]పొరపాటైన నిరీక్షణ మీద ఆధారపడిన సంభవనీయమైన ఒప్పింపుగాని కాదు. కాని సువార్తలో [e]బయలుపరచబడిన క్రీస్తు యొక్క రక్తము మరియు నీతి మీద ఆధారపడియున్న విశ్వాస సహితమైన పొరపాటుపడని నిశ్చయతయై యున్నది. మరియు ఈ నిశ్చయత, వాటి గూర్చి వాగ్దానము చేయబడి పరిశుద్ధాత్మ చేత అనుగ్రహింపబడిన అంతరంగములోని కృపల యొక్క [f]రుజువు మీద, మరియు మనము దేవుని పిల్లలమని మన ఆత్మలతో కూడ [g]దత్తపుత్రాత్మ యిచ్చుచున్న సాక్ష్యము మీద కూడ ఆధారపడి యున్నది; గనుక తత్ఫలితముగా, మన హృదయము [h]దీనముగాను మరియు పవిత్రముగాను కాపాడబడుచుండును.

([d]హెబ్రీ.6:11,19; [e]హెబ్రీ.6:17–19; [f]2 పేతురు 1:4–5, 10–11; [g]రోమా 8:15–16; [h]1 యోహాను 3:1–3)

**3.** పొరపాటుపడలేని ఈ నిశ్చయత, విశ్వాసము యొక్క సారాంశమునకు చెందినది కాదు. కాని యథార్థమైన విశ్వాసి దాని యందు [i]పాలుపుచ్చుకొనక మునుపు, దీర్ఘకాలము ఎదురుచూస్తూ, ఈలోగా అనేక కష్టములను ఎదుర్కొనవచ్చు; అట్లయినను దేవుడతనికి ఉచితముగా అనుగ్రహించు విషయాలేమిటో తెలిసికొనుటకు పరిశుద్ధాత్మ చేత సామర్థ్యము కలుగజేయబడినవాడై, అతడు, సాధనముల యొక్క సరైన ఉపయోగము ద్వారా, అసాధారణమైన ప్రత్యక్షత లేకుండా, వాటిని [k]స్వతంత్రించుకొనవచ్చు; కాబట్టి ప్రతి ఒక్కరు తన పిలుపును మరియు ఏర్పాటును నిశ్చయపర్చుకొనుటకు తగు శ్రద్ధవహించుట వారి విధియై యున్నది. అప్పుడు తద్వారా వారి హృదయము పరిశుద్ధాత్మ యందలి సమాధానము మరియు సంతోషముతో, వారికి దేవుని యెడల గల ప్రేమ మరియు కృతజ్ఞతతో, ఈ నిశ్చయత యొక్క [l]ఫలములైయున్న విధేయతతో చేయబడు కర్తవ్యములలోని బలము మరియు

ఉల్లాసముతో విశాలపరచబడుతుంది. అయితే ఇట్టి నిశ్చయతను కోల్పోవుటకు ఉన్ముఖులై యున్న [m]వారికి అది చాల దూరములో ఉన్నది.

([i]యెషయా 50:10; కీర్తన 88; 77:1–12; [k]1 యోహాను 4:13; హెబ్రీ.6:11–12; [l]రోమా 5:1–2,5; 14:17; కీర్తన 119:32; [m]రోమా 6:1–2; తీతు 2:11–12,14)

4. యథార్థమైన విశ్వాసులు వారి రక్షణ విషయమైన నిశ్చయత నానా విధములుగా, అనగా నిశ్చయతను పదిలపర్చుకొనుటకు [n]అలక్ష్యము చేయుట, వారి మనస్సాక్షిని గాయపర్చి, పరిశుద్ధాత్మను దు:ఖపర్చు ఏదో ఒక ప్రత్యేకమైన పాపములో [o]పడిపోవుట, ఆకస్మికమైన లేదా [p]తీవ్రమైన శోధన చేత, దేవుడు తన ముఖప్రకాశము యొక్క [q]వెలుగును ఉపసంహరించుకొనుట, అందువలన వారు వెలుగులేక అంధకార మార్గములలో నడుచుటకు భయపడుట, మొ॥ విధానములలో కుదిపివేయబడుతున్న, తగ్గిపోతున్న, మరియు అప్పుడప్పుడు ఆటంకపరచబడుతున్న అనుభవములుగలవారై యుండవచ్చు. అట్లయినను వారు దేవుని [r]బీజము మరియు [s]విశ్వాస సహితమైన జీవితము, క్రీస్తు మరియు తోటి సహోదరుల ప్రేమగలవారై, దాని వలన పరిశుద్ధాత్మ తన కార్యమును చేయునప్పుడు, ఈ నిశ్చయత యుక్త కాలములో [t]పునరుజ్జీవింపజేయబడును, ఈలోగా వారు ఏమాత్రమును పూర్తిగా నిరాశ చెందుట నుండి [u]కాపాడబడజేయు, కర్తవ్యమును గూర్చిన చిత్తశుద్ధి మరియు మనస్సాక్షి లేకుండా వారు ఎన్నడును దిక్కులేనివారు కాదు.

([n]పరమగీతము 5:2–3,6; [o]కీర్తన 51:8,12,14; [p]కీర్తన 116:11; 77:7–8; 31:22; [q]కీర్తన 30:7; [r]1 యోహాను 3:9; [s]లూకా 22:32; [t]కీర్తన 42:5,11; [u]విలాపవాక్యములు 3:26–31)

## అధ్యాయము - 19
# దేవుని ధర్మశాస్త్రము గురించి

1. దేవుడు ఆదామునకు అతని హృదయములో [a]వ్రాయబడిన సార్వత్రిక విధేయతకు సంబంధించిన ఒక నియమమును, మంచి చెడుల తెలివినిచ్చు వృక్ష ఫలమును తినకూడదను ప్రత్యేకమైన ఆజ్ఞను ఇచ్చెను; ఈ ఆజ్ఞ చేత దేవుడు ఆదాము మరియు అతని సకల సంతానము వ్యక్తిగతమైన, యావత్తైన, కచ్చితమైన, మరియు [b]విధేయతను నిరంతరము ప్రదర్శింపవలెనని కట్టుబాటు చేసెను; దేవుడు సెలవిచ్చిన ఆజ్ఞల ప్రకారము నడుచుకొనుచు, వాటిని నెరవేర్చినప్పుడు జీవము కలుగుననియు, ఉల్లంఘించినప్పుడు మరణము దాపురించుననియు [c]తెలియజెప్పెను. మరియు దేవుడు సెలవిచ్చిన ఆజ్ఞను అతడు పాటించగలుగుటకు అవసరమగు శకిసామర్థ్యములను దేవుడు ఆదామునకు ప్రసాదించెను.

([a]ఆది.1:27; ప్రసంగి 7:29; [b]రోమా 10:5; [c]గలతీ.3:10,12)

2. మానవుని హృదయములో మొట్టమొదట వ్రాయబడిన అదే నియమము, మానవుని

పతనము తరువాత పరిపూర్ణమైన నీతి నియమముగా [d]కొనసాగినది. ఇది రెండు రాతి పలకల మీద వ్రాయబడిన [e]పది ఆజ్ఞలుగా, సీనాయి పర్వతము మీద అందజేయబడినది. ఈ పది ఆజ్ఞలలోని మొదటి నాలుగు ఆజ్ఞలు దేవుని యెడల మానవునికిగల కర్తవ్యము గూర్చినవి, మిగిలిన ఆరు ఆజ్ఞలు మానవుడు తోటి మానవుని యెడల నెరవేర్చవలసిన కర్తవ్యము గూర్చినవై యున్నవి.

([d]రోమా 2:14–15; [e]ద్వితీ.10:4)

**3.** దేవుడు, ఇశ్రాయేలు ప్రజలకు, సామాన్యముగా నైతిక నియమమని పిలువబడుచున్న ఈ ధర్మశాస్త్రమేగాక, విధిపూర్వకమైన ఆచారాలకు సంబంధించిన నియమములను కూడా ఇచ్చుటకు ఆనందించాడు. ఈ నియమములు, పాక్షికంగా క్రీస్తునకు [f]ప్రాధాన్యతనిస్తూ, ఆయన కృపలు, కార్యములు, శ్రమలు, మరియు ప్రయోజనములకు సంబంధించిన ఆరాధన గూర్చిన అనేక మాదిరికరమైన చట్టములు గలవై యుండినవి. మరియు పాక్షికంగా, [g]నైతిక కర్తవ్యములకు సంబంధించిన నానావిధములైన ఆదేశములతో కూడినవై యుండినవి. విధిపూర్వకమైన ఆచారాలకు సంబంధించిన సకల నియమములు, సంస్కరణ సమయం కొరకు మాత్రమే నియమింపబడి, నిజమైన మెస్సీయ మరియు ధర్మశాస్త్రమునిచ్చిన అద్వితీయుడైన యేసు క్రీస్తు చేత, తండ్రి చేత అధికారము అనుగ్రహింపబడినందున, [h]కొట్టివేయబడి తుడిపివేయబడినవి.

([f]హెబ్రీ.10:1; కొలస్సీ.2:17; [g]1 కొరింథీ 5:7; [h]కొలస్సీ.2:14,16–17; ఎఫెసీ.2:14–16)

**4.** న్యాయవిచారణ సంబంధమైన నానావిధములైన చట్టములను కూడా ఆయన వారికిచ్చెను, కాని ఆ ప్రజల స్థితితో కూడ అవి అంతమైపోయినవి. ఏలయనగా అవి స్థాపింపబడిన దృష్ట్యా, వారు ఏ చట్టమునకైనను లోబడలేదు. అవి వారి సాధారణ నైతిక విషయములలో మాత్రమే ఉపయోగపడుచుండిన [i]చట్టములై యుండినవి. ([i]1 కొరింథీ. 9:8–10)

**5.** అందరును, ఇతరుల వలెనే [k]నీతిమంతులు సయితము, నైతిక నియమమునకు అనగా, దానిలో వ్రాయబడిన విషయాలకు మాత్రమే కాదు, గాని దానిని దయచేసిన సృష్టికర్తయైన దేవుని [l]అధికారమునుబట్టి, అందరును దానికి లోబడుటకు బద్ధులై యున్నారు. ఇట్టి కర్తవ్యమును సువార్తలోని క్రీస్తు ఏ విధముగాను కొట్టివేయడు, [m]కాని ఆయన దానిని మరి ఎక్కువ స్థిరపర్చును.

([k]రోమా 13:8–10; యాకోబు 2:8,10–12; [l]యాకోబు 2:10–11;
[m]మత్తయి 5:17–19; రోమా 3:31)

**6.** యథార్థమైన విశ్వాసులు ధర్మశాస్త్రము క్రిందకు వచ్చి తద్వారా [n]నీతిమంతులుగా తీర్చబడుటకైనను లేదా శిక్షింపబడుటకైనను, అది క్రియలకు సంబంధించిన నిబంధన కాదు. అట్లయినను జీవితమునకు ఒక నియమముగా, అది వారికిని మరియు ఇతరులకును ఎంతో ఉపయోగకరమైనదై యున్నది, అది వారికి దేవుని చిత్తము గూర్చి మరియు దాని యెడల

వారికున్న కర్తవ్యమేమిటో తెలియజెప్పుచుండును, వారు దాని ప్రకారముగా నడుచుకొనునట్లు అది వారికి మార్గనిర్దేశనమిచ్చుచు వారిని బద్ధులనుగా చేయును; పాపాత్మకమైన కలుషితములతో కూడిన వారి స్వభావములను, హృదయములను, మరియు జీవితములను కూడ అది [o]కనుగొనుచుండును, గనుక తద్వారా వారు తమ్మునుతాము పరీక్షించుకొనుచు, పాపము గూర్చి యింకా ఎక్కువగా ఒప్పింపబడుచు, దాని గూర్చి అవమానపరచబడుదురు గనుక వారు, దానిని ద్వేషించుదురు; వారికి క్రీస్తు మరియు ఆయన ప్రదర్శించిన విధేయత యొక్క పరిపూర్ణత అవసరమై యున్నదను స్పష్టమైన అవగాహన కూడ కలుగును; అదే విధముగా, అది పాపమును నిషేధిస్తున్నది గనుక తిరిగి జన్మించినవారు తమ దుర్నీతి విషయాలను నిర్బంధించుకొనునట్లు వారికి ప్రయోజనపడును; వారు శాపము మరియు దానికి సంబంధించిన ఉపశమింపని తీవ్రత నుండి విడిపింపబడినప్పటికిని, వారు ఈ జీవితములో ఏ యే సంకటములు అనుభవించుటకు ఎదురుచూడవచ్చునో, వారి పాపముల మూలాన వారు దేనికి అర్హులో చూపించుటకు వారి పాపమునకు సంబంధించిన గద్దింపులు ప్రయోజనపడును. అటువలెనే ధర్మశాస్త్రము చేత క్రియలకు సంబంధించిన నిబంధనగా దానికి వారు ఋణపడియున్నట్టు కాకపోయినా, వారి విధేయతను దేవుడు అంగీకరించుననియు, తదనుగుణంగా నడుచుకొనినప్పుడు వారు ఏమేమి దీవెనల కొరకు ఎదురుచూడవచ్చునో, దానికి సంబంధించిన వాగ్దానములు వారికి చూపించును; గనుక మానవుడు మేలు చేయుచు, కీడు చేయకుండునట్లు నిర్బంధించుకొనుచున్నాడు, ఎందుకనగా ధర్మశాస్త్రము ఒక దానిని ప్రోత్సహిస్తుంది, మరొక దానికి అడ్డుపడుతుంది, అందువలన అతడు ధర్మశాస్త్రము [p]క్రింద ఉన్నాడు, కృప క్రింద కాదనుటకు ఇది రుజువు కాదు.

([n]రోమా 6:14; గలతీ.2:16; రోమా 8:1; 10:4; [o]రోమా 3:20; 7:7; మొ॥
[p]రోమా 6:12–14; 1 పేతురు 3:8–13)

**7.** ఇది ఇలా ఉండగా, ఇంతవరకు పేర్కొనబడిన ధర్మశాస్త్రము యొక్క ప్రయోజనములు సువార్త కృపకు పరస్పరము [q]విరుద్ధమైనవి కావు, కాని మనోహరముగా ఏకీభవించుచున్నవి, క్రీస్తు ఆత్మ మానవుని చిత్తమును తన స్వాధీనములో ఉంచుకొని, ధర్మశాస్త్రములో బయలుపరచబడిన దానిని పాటింపవలెనని కోరబడుతున్న దేవుని చిత్తమును స్వేచ్ఛగాను మరియు సంతోషముతోను నెరవేర్చు [r]సామర్థ్యతను కలుగజేయుచున్నాడు. ([q]గలతీ.3:21; [r]యెహె.36:27)

## అధ్యాయము - 20

# సువార్త, మరియు సంబంధిత కృప యొక్క విస్తృతి గురించి

**1.** క్రియలకు సంబంధించిన ధర్మశాస్త్రము పాపము చేత అతిక్రమింపబడినది, మరియు

అది మానవుని జీవమునకు నిష్ప్రయోజనకరమైనదిగా చేయబడినది, ఏర్పరచబడినవారిని పిలుచుటకును, వారిలో విశ్వాసమును మరియు మారుమనస్సును కలుగజేయుటకును ఉపయోగపడు మాధ్యమముగా, స్త్రీ [a]సంతానమును, క్రీస్తును గూర్చిన వాగ్దానమును ముందుగానే ఇచ్చుటకు దేవునికిష్టమాయెను; ఈ వాగ్దానములో దాని నిజస్వరూపముగా బయలుపరచబడిన [b]సువార్త, పాపులను మార్చుటకు మరియు రక్షించుటకు సార్థకమైనదై యున్నది. ([a]ఆది.3:15; [b]ప్రకటన 13:8)

2. క్రీస్తును గూర్చిన ఈ వాగ్దానము, మరియు ఆయన వలన లభించు రక్షణ, దేవుని [c]వాక్యము ద్వారా మాత్రమే బయలుపరచబడినవవి; సృష్టి యొక్క క్రియలుగాని లేదా ముందాలోచనగాని, ప్రకృతిలోని వెలుగులో, సాధారణమైన లేదా మరుగుపరచబడిన విధానములోనైనా; క్రీస్తును లేదా ఆయన చేత అనుగ్రహింపబడు కృపనుగాని, [d]కనుగొనజాలవు; వాగ్దానము ద్వారాగాని లేదా సువార్త ద్వారాగాని ఆయనను గూర్చిన ప్రత్యక్షత విషయమై అభాగ్యులైయున్న మానవులు రక్షణార్థమైన విశ్వాసమును లేదా మారుమనస్సును సంపాదించుకొనుటకు తద్వారా [e]సామర్థ్యత కలుగజేయబడవలెను. ([c]రోమా 1:17; [d]రోమా 10:14–15,17; [e]సామె.29:18; యెషయా 25:7; 60:2–3)

3. నానా సమయములలోను నానా విధములుగాను, దానియందు కోరబడినట్లుగా లోబడువారికి గల వాగ్దానములు మరియు శాసనములతో కూడ, పాపులకు సువార్త ప్రకటింపబడుట, అది అనుగ్రహింపబడిన జనాంగములు మరియు వ్యక్తులకు సంబంధించినంత వరకు, అది కేవలము దేవుని [f]సార్వభౌమమైన చిత్తము మరియు ఇష్టమై యున్నది; మానవుని స్వాభావిక సామర్థ్యములను సహేతుకముగా మెరుగుపరచవలెనని చేయబడిన ఏ వాగ్దానము దృష్ట్యానైనను, ఎవరైనను ఎప్పుడైనను [g]చేయని విధంగా, లేదా చేయగల విధంగా; అది లేకుండ పొందుకొనబడిన సాధారణ వెలుగు దృష్ట్యా, కలుపుకొనబడలేదు; కాబట్టి దాని విస్తృతినిబట్టి లేదా మితమునుబట్టి, సకల యుగములందు, నానా విధములుగా, దేవుని చిత్తము యొక్క సూచన ప్రకారం, వ్యక్తులకును జనాంగములకును సువార్త ప్రకటింపబడినది. ([f]కీర్తన 147:20; అపొ.16:7; [g]రోమా 1:18–32)

4. సువార్త, క్రీస్తును మరియు రక్షణార్థమైన కృపను బయలుపర్చుటకుగల ఒకే ఒక్క బాహ్య సాధనమై యున్నప్పటికిని, మరియు అది అయియున్నందునుబట్టియు, అందు నిమిత్తము సువార్త సమృద్ధిగా చాలినదై యున్నది; అట్లయినను పాపములచేతను అపరాధముల చేతను చచ్చినవారైయున్న మానవులు తిరిగి జన్మించవచ్చు, బ్రతికింపపబడవచ్చు లేదా పునర్జన్మ కలుగజేయబడవచ్చు, అయితే ఒకనిలో నూతన ఆధ్యాత్మిక జీవము కలుగజేయుటకై వాని ఆత్మలో అధిగమింపబడరాని [h]పరిశుద్ధాత్మ యొక్క కార్యము సార్థకముగా చేయబడవలసిన అవసరమున్నది; ఏలయనగా ఇది లేకుండా ఇతరమైన ఏ సాధనమైనను వారిని [i]క్రీస్తునంగీకరించిన దేవుని పిల్లలనుగా చేయనేరదు. ([h]కీర్తన 110:3; 1 కొరింథీ.2:14; ఎఫెసీ.1:19–20; [i]యోహాను 6:44; 2 కొరింథీ.4:4,6)

# అధ్యాయము - 21
# క్రైస్తవ స్వాతంత్ర్యము మరియు మనసాక్షి స్వాతంత్ర్యము గురించి

**1.** సువార్త ద్వారా క్రీస్తు విశ్వాసుల కొరకు మూల్యము చెల్లించి సంపాదించిన స్వాతంత్ర్యము మరియు విడుదల వారికి క్రింది విషయమలలో లభించినది: పాపము చేసాననే అపరాధ భావము నుండి, శిక్షావిధికి కారణమగు దేవుని ఉగ్రత నుండి, ధర్మశాస్త్రము యొక్క తీక్షత మరియు [a]శాపము నుండి, ప్రస్తుత దుష్ట [b]లోకములో నుండి, [c]సాతాను దాసత్వము నుండి, [d]పాపము యొక్క అధికారము నుండి, బాధల వలన కలుగు [e]కీడు నుండి, [f]మరణ భయము మరియు మరణపు ముల్లు నుండి, సమాధి యొక్క విజయము నుండి, [g]నిత్య నాశనము నుండి: [h]దేవుని సముఖమునకు ధైర్యముతో చేరుటకు, బానిసత్వపు భయముతో కాదు, [i]గాని చిన్న బిడ్డలవంటి ప్రేమ మరియు ఇష్టపూర్వకమైన మనస్సుగల విధేయతతో ఆయనకు లోబడుటకు స్వాతంత్ర్యము లభించినది. ఇవన్నియు ధర్మశాస్త్రము క్రింద నుండిన విశ్వాసులకు కూడ వాటి [k]నిజస్వరూపమునుబట్టి సాధారణమై యుండినవి; కాని క్రొత్త నిబంధన క్రింద క్రైస్తవులకు గల స్వాతంత్ర్యము యింకా ఎక్కువ విశాలపరచబడినది, గనుక వారు యూదుల సంఘము మోయవలసి యుండిన విధిపూర్వకమైన ఆచారముల కాడిని మోయుట నుండి స్వాతంత్ర్యము లభించినది, ధర్మశాస్త్రము క్రింద ఉండిన విశ్వాసులు సాధారణముగా పాల్గొనగలిగిన దాని కంటె యింకా ఎక్కువ ధైర్యముతో కృపా సింహాసనము నొద్దకు చేరగలుగుతున్నారు, [l]దేవుని స్వతంత్ర ఆత్మతో సంభాషించగలుగుతున్నారు.

([a]గలతీ.3:13; [b]గలతీ.1:4; [c]అపొ.26:18; [d]రోమా 8:3; [e]రోమా 8:28; [f]1 కొరింథీ.15:54–57; [g]2 థెస్స.1:10; [h]రోమా 8:15; [i]లూకా 1:73–75; 1 యోహాను 4:18; [k]గలతీ.3:9,14; [l]యోహాను 7:38–39; హెబ్రీ.10:19–21)

**2.** మన మనస్సాక్షికి దేవుడు మాత్రమే [m]ప్రభువై యున్నాడు, వాక్యమునకు [n]ఏ విధముగానైనను విరోధమైయున్న, లేదా వాక్యములోలేని మనుష్యుల ఉపదేశములు మరియు ఆజ్ఞల నుండి దానికి స్వేచ్ఛనిచ్చాడు. గనుక ఇటువంటి ఉపదేశములను విశ్వసించుట, లేదా మనస్సాక్షినిబట్టి ఇటువంటి ఆజ్ఞలకు లోబడుట, మనస్సాక్షి యొక్క నిజమైన స్వాతంత్ర్యమునకు [o]ద్రోహము చేసినట్లే; [p]సంశయదూర విశ్వాసము, ప్రశ్నించడానికి వీలులేని మరియు గ్రుడ్డి విధేయత కోరబడుట, మనస్సాక్షి మరియు హేతువు యొక్క స్వాతంత్ర్యమును నాశనము చేసినట్లే.

([m]యాకోబు 4:12; రోమా 14:4; [n]అపొ.4:19; 5:29; 1 కొరింథీ.7:23; మత్తయి 15:9; [o]కొలస్సీ.2:20,22–23; [p]1 కొరింథీ.3:5; 2 కొరింథీ.1:24)

**3.** క్రీస్తు అనుగ్రహించిన స్వాతంత్ర్యమని చెప్పుకొంటూ మోసపూరితంగా పాపము చేయువారు, లేదా పాపాత్మకమైన ఏ దురాశనైనను పోషించువారు, తద్వారా వారు సువార్తలోని

కృప యొక్క ముఖ్య రూపకల్పనను [q]వారి సొంత నాశనమునకు వక్రీకరించుదురు, గనుక వారు క్రైస్తవ స్వాతంత్ర్యము యొక్క [r]ఉద్దేశమును అనగా, మనము మన శత్రువులందరి చేతుల్లో నుండి విడిపింపబడినవారమై, మనము మన జీవిత దినములన్నిటను ఆయన యెదుట పరిశుద్ధతతోను మరియు నీతిమంతముతోను, ప్రభువును నిర్భయముగా సేవించగలుగుదుమనే ఉద్దేశమును, పూర్తిగా నాశనము చేయుదురు. ([q]రోమా 6:1–2; [r]గలతీ.5:13; 2 పేతురు 2:18,21)

# అధ్యాయము - 22

## మతపరమైన ఆరాధన మరియు సబ్బాతు దినము గురించి

**1.** దేవుడున్నాడని ప్రకృతిలోని/సృష్టిలోని వెలుగు తెలుపుతున్నది, దేవుడు దీనంతటిపై ప్రభుత్వము మరియు సార్వభౌమాధికారము కలిగియున్నాడు; ఆయన న్యాయవంతుడు, మంచివాడు మరియు సకల మానవులకు మేలుచేయువాడునై యున్నాడు; కాబట్టి మనము పూర్ణ హృదయముతో, పూర్ణ ఆత్మతో, మరియు [a]పూర్ణ బలముతో ఆయనకు భయపడవలెను, ఆయనను ప్రేమించవలెను, స్తుతించవలెను, ఆయనకు మొఱపెట్టవలెను, ఆయన యందు నమ్మకముంచవలెను, ఆయనను సేవించవలెను. అయితే మానవులు కల్పించిన ఊహలు మరియు పద్ధతుల ప్రకారమైనను, లేదా సాతాను సలహాల ప్రకారమైనను, కంటికి కనబడు రూపము లేదా విగ్రహముచేతనైనను, లేదా [c]పరిశుద్ధ లేఖనములలో నిర్దేశింపబడని యితరమైన ఏ పద్ధతి ప్రకారమైనను ఆయన ఆరాధింపబడకుండునట్లు, నిజమైన దేవుడైన ఆయనను ఆరాధించుటకు అంగీకారమైన పద్ధతి [b]ఆయన చేతనే స్థాపింపబడి, బయలుపరచబడిన ఆయన స్వచిత్తము చేత పరిమితమై యున్నది. ([a]యిర్మీయా 10:7; మార్కు 12:33; [b]ద్వితీ.12:32; [c]నిర్గమ 20:4–6)

**2.** క్రైస్తవ విశ్వాసులముగా మనము తండ్రియైన దేవుని, కుమారుని, మరియు పరిశుద్ధాత్మను, ఆరాధింపవలెను, మరియు [d]ఆయనను మాత్రమే ఆరాధింపవలెను; దూతలను, పరిశుద్ధులను, లేదా ఇతరమైన ఏ [e]ప్రాణులనైనను ఆరాధింప వద్దు; మరియు మానవుడు పతనమైన దినము నుండి, ఒక [f]మధ్యవర్తి లేకుండా, లేదా [g]క్రీస్తు తప్ప ఇతరమైన ఎవరి మధ్యవర్తిత్వమైనను లేకుండా ఆరాధింపజాలము. ([d]మత్తయి 4:9–10; యోహాను 4:23; మత్తయి 28:19; [e]రోమా 1:25; కొలస్సీ.2:18; ప్రకటన 19:10; [f]యోహాను 14:6; [g]1 తిమోతి 2:5)

**3.** [h]సకల మానవులు సృష్టికర్తయైన దేవుణ్ణి స్వాభావికముగా ఆరాధిస్తూ, ఇట్టి ఆరాధనలో ఒక భాగమైయున్న కృతజ్ఞతాస్తుతులతో కూడిన ప్రార్థన చేయవలెనని దేవుడు కోరుతున్నాడు. కాని ఈ ప్రార్థన దేవునికి అంగీకారమైనదై యుండుటకు, [k]పరిశుద్ధాత్మ సహాయము చేత, [l]ఆయన చిత్త ప్రకారము, [i]కుమారుని పేరట చేయబడవలెను; ఈ ప్రార్థన గ్రహింపుతో,

భయభక్తులతో, వినయముతో, మన:పూర్వకముగా, విశ్వాసముతో, ప్రేమతో, మరియు పట్టుదలతో, చేయబడవలెను; మరియు ఇతరులతో కలిసి ప్రార్థించునప్పుడు, [m]వారు కూడ గ్రహించగల భాషలో చేయబడవలెను. ([h]కీర్తన 95:1–7; 65:2; [i]యోహాను 14:13–14; [k]రోమా 8:26; [l]1 యోహాను 5:14; [m]1 కొరింథీ.14:16–17)

4. ప్రార్థన, జీవించియున్న మనుష్యులందరు క్షేమముగా బ్రతుకునట్లు న్యాయసమ్మతమైన విషయాల కొరకు చేయబడవలెను, లేదా [n]ఇక మీదట జీవించనై యున్న వారి కొరకు; కాని [o]మృతులైనవారి కొరకు కాదు, [p]మరణకరమైన పాపము చేసినవారి కొరకు కాదు. ([n]1 తిమోతి 2:1–2; 2 సమూ.7:29; [o]2 సమూ.12:21–23; [p]1 యోహాను 5:16)

5. [q]పరిశుద్ధ లేఖనములను చదువుట, బోధించుట, మరియు [r]దేవుని వాక్యమును వినుట, ఉపదేశించుట మరియు ఒకని నొకడు కీర్తనలతోను, సంగీతములతోను, మరియు ఆత్మసంబంధమైన పాటలతోను హెచ్చరించుచు, మన హృదయములలో కృపాసహితముగా [s]ప్రభువును గూర్చి పాటలు పాడుట; అదే విధముగా [t]బాప్తిస్మమిచ్చుట, [u]ప్రభు భోజనములో పాల్గొనుట, ఇవన్నీ విశ్వాసులముగా దేవుని ఆరాధించుటలో భాగమై యున్నవి, గనుక వీటన్నిటిని మనము ఆయన యెదుట విధేయతతో, గ్రహింపుతో, విశ్వాసముతో, పూజనీయ భావముతో, మరియు దైవభక్తితో చేయవలెను; ఇంతేగాక, గంభీరమైన వినయముతో, [x]ఉ పవాసములతో, కృతజ్ఞతాస్తుతులతో, [y]ప్రత్యేక సందర్భములలో, పరిశుద్ధమును చిత్తశుద్ధితోను పాటించుచుండవలెను. ([q]1 తిమోతి 4:13; [r]2 తిమోతి 4:2; లూకా 8:18; [s]కొలస్సీ.3:16; ఎఫెసీ.5:19; [t]మత్తయి 28:19–20; [u]1 కొరింథీ.11:26; [x]ఎస్తేరు 4:16; యోవేలు 2:12; [y]నిర్గమ 15:1–19; కీర్తన 107)

6. మనము దైవారాధనలో చేసే ప్రార్థనయైనా లేదా ఇతరమైన ఏ భాగమైనా, ఇప్పుడు, సువార్త ప్రకారమైనదై, దానితో ముడిపడి యున్నదై, లేదా అది [z]జరిపింపబడు స్థలమునుబట్టి, లేదా చేయబడు వ్యక్తినిబట్టి ఎక్కువ అంగీకారమైనదిగా చేయబడదు; కాని దేవుడు తన వాక్యము ద్వారా లేదా తన ముందాలోచనతో ఆయనను ఆరాధింపవలెనని పిలుపునిచ్చినప్పుడు, [b]ప్రతి దినము, [a]వ్యక్తిగత కుటుంబములలో, ఒకడు [c]రహస్యమందు ఏకాంతముగా, అజాగ్రత్తగానైనను, బుద్ధిపూర్వకముగానైనను [d]అలక్ష్యము చేయబడని లేదా విడిచిపెట్టబడని బహిరంగ సమావేశములలో యింకా ఎక్కువ గంభీరముగా చేయుచున్నట్టు, ప్రతి స్థలమందును, దేవుడు ఆత్మతోను, సత్యముతోను ఆరాధింపబడవలెను. ([z]యోహాను 4:21; మలాకీ 1:11; 1 తిమోతి 2:8; [a]అపొ.10:2; [b]మత్తయి 6:11; కీర్తన 55:17; [c]మత్తయి 6:6; [d]హెబ్రీ.10:25; అపొ.2:42)

7. అది సృష్టి నియమమై యున్నట్టు, దేవుని ఏర్పాటు చొప్పున, దేవుని ఆరాధించుటకు, మొత్తంమీద కొంత సమయము కేటాయింపబడవలసి యున్నది. గనుక ఆయన తన వాక్యము చేత, ఒక నిశ్చయాత్మకమైన నైతిక, మరియు నిరంతరము నిలిచియుండు ఆజ్ఞతో, సకల యుగములందును, మనుష్యులందరిని కట్టుబాటు చేయుచు, ఏడు దినములలో ఒక

దినము [e]అయన కొరకు పరిశుద్ధ సబ్బాతు/విశ్రాంతి దినముగా ఆచరింపబడవలెనని ఆయన ప్రత్యేకముగా నియమించెను; ఈ దినము లోకము పుట్టినది మొదలుకొని క్రీస్తు పున:రుత్థానము వరకు వారములోని చివరి దినమై యుండినది, అయితే క్రీస్తు పునరుత్థానమైనది మొదలుకొని ఈ దినము [f]ప్రభువు దినమని పిలువబడుచున్న వారములోని మొదటి దినమునకు (దివారమునకు) మార్చబడినది; వారములోని చివరి దినము సబ్బాతు దినముగా ఆచరింపబడుట రద్దుచేయబడినది గనుక వారములోని మొదటి దినము క్రైస్తవ సబ్బాతు దినముగా ఆచరింపబడుట యుగాంతము వరకు కొనసాగుచుండవలెను. ([e]నిర్గమ 20:8; [f]1 కొరింథీ.16:1–2; అపో.20:7; ప్రకటన 1:10)

8. మనుష్యులందరు తమ హృదయములను తగిన విధముగా సిద్ధము చేసికొని, వారి అనుదిన పనులను ముందుగానే క్రమపర్చుకొని, దినమంతటిని పరిశుద్ధ [g]విశ్రాంతి దినముగా ఆచరించుట మాత్రమేగాక, వారి సొంత పనులు, నోటిమాటలు మరియు ఆలోచనలలో నుండి, వారి లోక సంబంధమైన పనులు మరియు వినోదముల నుండి మాత్రమే గాక, ఆయనను బహిరంగముగాను వ్యక్తిగతముగా ఆరాధించుటలోను, [h]అవసరమునుబట్టి మేలు చేయునవి మరియు కనికరమును కనుపర్చు కర్తవ్యములలో గడుపుట ద్వారా, సబ్బాతు/విశ్రాంతి దినము దేవుని కొరకు పరిశుద్ధముగా ఆచరింపబడుతున్నది. ([g]యెషయా 58:13; నెహెమ్యా 13:15–22; [h]మత్తయి 12:1–13)

## అధ్యాయము - 23

# ధర్మశాస్త్రబద్ధమైన ప్రమాణములు మరియు మ్రొక్కుబడులు గురించి

1. ధర్మశాస్త్రబద్ధమైన ప్రమాణము దైవారాధనలో ఒక భాగమై యున్నది, ఈ [a]ప్రమాణములో, సత్యముతో, నీతితో, మరియు న్యాయముతో ప్రమాణము చేయువాడు, అతడు ప్రమాణము చేయుచున్నదానికి దేవుడు సాక్షిగా ఉండవలెననియు, వాని ప్రమాణములోని సత్యము లేదా అబద్ధము ప్రకారంగా అతనికి [b]తీర్పు తీర్చవలెననియు భయభక్తితో దేవుని మనవిచేయుచున్నాడు.

([a]నిర్గమ 20:7; ద్వితీ.10:20; యిర్మీయా 4:2; [b]2 దిన.6:22–23)

2. మనుష్యులు దేవుని నామము మీద మాత్రమే ప్రమాణము చేయవలెను; మరియు ఇట్టి తరుణములో ఆయన నామము పవిత్రమైన భయము మరియు పూజనీయభావముతో ఉచ్చరింపబడవలెను; కాబట్టి మహిమగల మరియు భయంకరమైన ఈ నామము మీద వ్యర్థముగా లేదా మూర్ఖముగా ప్రమాణము చేయుట, లేదా ఇతరమైన దేని మీదనైనను ప్రమాణము చేయుట, పాపాత్మకమైన విషయమై యున్నది, గనుక అది [c]తిరస్కరింపబడవలెను; అట్లయినను దాని ప్రాముఖ్యత మరియు సందర్భమునుబట్టి, సత్యమును ధ్రువీకరించుట

కొరకు, మరియు [d]వివాదమును అంతమొందించుటకు, ఒక ప్రమాణము దేవుని వాక్యము చేత హామీ ఇవ్వబడుతున్నది; గనుక ఇటువంటి విషయాల్లో అది [e]చట్టపరమైన అధికారి చేత విధింపబడుచున్న చట్టపరమైన ఒక ప్రమాణముగా పరిగణింపబడవలెను.

([c]మత్తయి 5:34,37; యాకోబు 5:12; [d]హెబ్రీ.6:16; 2 కొరింథీ.1:23; [e]నెహె.13:25)

**3.** దేవుని వాక్యము చేత హామీ ఇవ్వబడు ప్రమాణమును చేయు ప్రతివాదును, ఇట్టి చర్య ఎంత ప్రభావముగలదో యోచించుకొనవలెను, మరియు దానినిబట్టి అతడు సత్యమునుగాక మరిదేనినైనను ఎరుగడని బహిరంగాము ఒప్పుకొనవలెను; ఏలయనగా అట్టి తొందరపాటుతో కూడిన, అబద్ధపు, మరియు వ్యర్థమైన ప్రమాణముల వలన [f]దేవుడు ఆగ్రహము చెందినవాడగును, గనుక వారినిబట్టి ఈ దేశము విలపించును.

([f]లేవీ.19:12; యిర్మీయా 23:10)

**4.** ప్రమాణములోని నిష్కపటమైన మరియు [g]ఇంగిత జ్ఞానముగల మాటలనుబట్టి, ఎటువంటి సందిగ్ధతయైనను లేదా మానసిక కల్మషమైనను లేకుండా ప్రమాణము చేయబడవలెను. ([g]కీర్తన 24:4)

**5.** దేవునికి గాక ఏ మనుష్యునికైనను చేయబడకూడని ప్రమాణము, భక్తి పూర్వకమైన శ్రద్ధ మరియు విశ్వసనీయతతో చేయబడుచు, [h]నిర్వహింపబడవలెను; కాని [i]జీవితాంతము అవివాహితగా/అవివాహితునిగా నిలిచియుండుట, [k]ధనాశలేని పేదరికములో జీవించుదునని ఒప్పుకొనుట, క్రమప్రకారమైన విధేయత వంటి, సంఘములోని గురువుకు సంబంధించిన ప్రమాణములు, ఏమాత్రమును ఉన్నతముగా పరిపూర్ణమైనవి కావు, గాని అవి ఏ క్రైస్తవుడైనను తనను చిక్కుపర్చుకొనునట్లు చేసికొనకూడని మూఢనమ్మకముతో కూడిన మరియు [l]పాపాత్మకమైన ఉచ్చులై యున్నవి.

([h]కీర్తన 76:11; ఆది.28:20–22; [i]1 కొరింథీ.7:2,9; [k]ఎఫెసీ.4:28; [l]మత్తయి 19:11)

# అధ్యాయము - 24
# పౌర న్యాయాధిపతి గురించి

**1.** దేవుడు, సర్వోన్నతుడైన ప్రభువు మరియు సర్వలోకమునకు రాజు, తన సొంత మహిమ మరియు సర్వజనుల మేలు నిమిత్తమై పౌర [a]న్యాయాధిపతులను ఆయన క్రింది అధికారులనుగా, ప్రజల మీద నియమించెను; ఇందునిమిత్తము వారికి అధికారమిచ్చి, మేలు చేయువారిని కాపాడుటకును, కీడు చేయువారిని శిక్షించుటకును వారి చేతికి ఖడ్గము (చట్టము) నిచ్చెను. ([a]రోమా 13:1–4)

**2.** న్యాయాధిపతి బాధ్యతలను చేపట్టవలెనని అవసరమునుబట్టి పిలువబడినప్పుడు, వారు ఆ పిలుపును అంగీకరించి అప్పగింపబడు బాధ్యతలను నిర్వహించుట క్రైస్తవులకు న్యాయసమ్మతమైనది; వారు ఒక్కొక్క రాజ్యము యొక్క మరియు ఆ యా ప్రజా ప్రభుత్వముల యొక్క ఆరోగ్యవంతమైన చట్టముల ప్రకారము, ముఖ్యముగా [b]న్యాయము మరియు సమాధానము నెలకొని యుండునట్లు వారు ఆ బాధ్యతలను నిర్వహింపవలెను. గనుక దాని కొరకు వారు ఇప్పుడు, క్రొత్త నిబంధన క్రింద న్యాయము నెలకొల్పవలసిన మరియు అవసరమైన సందర్భములపై న్యాయసమ్మతముగా [c]పోరాటము చేయవచ్చును. ([b]2 సమూ.23:3; కీర్తన 82:3–4; [c]లూకా 3:14)

**3.** పౌర న్యాయాధిపతులు దేవుని చేత ఇంతవరకు పేర్కొనబడిన ఉద్దేశముల కొరకు ఏర్పాటుచేయబడినవారై యున్నారు; గనుక, వారి చేత ఆజ్ఞాపింపడు న్యాయసమ్మతమైన విషయములన్నిటికి మనము ఉగ్రతనుబట్టి మాత్రమే కాదు, గాని [d]మనస్సాక్షినిబట్టి ప్రభువు నిమిత్తమై, లోబడవలెను; గనుక [e]మనమందరము నెమ్మదిగాను, సమాధానముతోను సమస్త దైవభక్తి మరియు నిజాయితీతో జీవించునట్లు, మనము రాజుల కొరకు మరియు అధికారములో ఉన్నవారందరి కొరకు ప్రార్థనలు మరియు విజ్ఞాపనములు చేయవలసినవారమై యున్నాము. ([d]రోమా 13:5–7; 1 పేతురు 2:17; [e]1 తిమోతి 2:1–2)

# అధ్యాయము - 25
# వివాహము గురించి

**1.** వివాహము, ఒక పురుషుడు మరియు ఒక స్త్రీకి మధ్య చేయబడుతుంది; ఒకే సమయంలో ఒక పురుషుడు ఒక భార్య కంటె ఎక్కువ మంది భార్యలను, ఒక స్త్రీ ఒక భర్త కంటె ఎక్కువ మంది భర్తలను కలిగియుండుట [a]న్యాయసమ్మతము కాదు. ([a]ఆది.2:24; మలాకీ 2:15; మత్తయి 19:5–6)

**2.** వివాహము [b]భార్యాభర్తల అన్యోన్య సహాయార్థం, [c]న్యాయసమ్మతమైన రీతిలో మానవ సంతానాభివృద్ధి కొరకు, [d]జారత్వమును నిరోధించు నిమిత్తము స్థాపింపబడినది. ([b]ఆది.2:18; [c]ఆది.1:28; [d]1 కొరింథీ.7:2,9)

**3.** యుక్త నిర్ణయముతో వారి అనుమతిని ఇవ్వగలిగిన [e]మనుష్యులందరు వివాహము చేసికొనుట న్యాయసమ్మతమైనది; అట్లయినను క్రైస్తవులు వివాహమాడుట [f]ప్రభువునందు వారి కర్తవ్యమై యున్నది; కాబట్టి యథార్థమైన విశ్వాసులు, అవిశ్వాసులతో, లేదా [g]విగ్రహారాధికులతో వివాహమాడకూడదు; అలాగే దైవభక్తిగలవారు వారి జీవితములో దుర్మార్గులైనవారిని, లేదా నాశనకరమగు భిన్న మతావలంబికులను వివాహమాడి వారితో విజ్జోడుగా (అసమానముగా కాడి మోయువారిగా) ఉండకుడి. ([e]హెబ్రీ.13:4; 1 తిమోతి 4:3; [f]1 కొరింథీ.7:39; [g]నెహె.13:25–27)

4. రక్త సంబంధుల మధ్య లేదా [h]సమీప బంధువుల మధ్య వివాహము జరుగకూడదు, దేవుని వాక్యము దీనిని నిషేధిస్తున్నది; వావివరసల్లేని వివాహములను, మానవులు కల్పించిన నియమములనుబట్టిగాని లేదా ఇరుపక్షముల సమ్మతముతోగాని ఎన్నడును న్యాయ సమ్మతమైనవిగా చేయకూడదు, [i]ఏలయనగా ఈ విధముగా వివాహమాడిన స్త్రీ మరియు పురుషుడు భార్యాభర్తలుగా కలిసి నివసింపకూడదు. ([h]లేవీ.18; [i]మార్కు 6:18; 1 కొరింథీ.5:1)

## అధ్యాయము - 26
# సంఘము గురించి

1. (పరిశుద్ధాత్మ మరియు కృపాసత్యసంపూర్ణుడు లోలోపల చేయుచుండు కార్యములనుబట్టి) కంటికి కనబడనిదని పిలువబడగల, కథోలిక్ లేదా సార్వత్రిక సంఘము, [a]ఏర్పరచబడినవారందరు, అనగా సంఘమునకు శిరస్సైయున్న క్రీస్తు యేసునందు ఒక్క మందగా (ఏకముగా) పోగుచేయబడిన, పోగుచేయబడుతున్న, లేదా పోగుచేయబడనైయున్న వారందరును చేరియున్న సమూహమై యున్నది; ఈ సార్వత్రిక సంఘము పెండ్లి కుమార్తె, శరీరము, అందరియందును నిండియున్నవాని సంపూర్ణతయై యున్నది. ([a]హెబ్రీ.12:23; కొలస్సీ.1:18; ఎఫెసీ.1:10,22–23; 5:23,27,32)

2. ప్రపంచమందంతటను ఉన్న సకల మానవులు, సువార్త యందలి విశ్వాసమును ఒప్పుకొనుచున్నవారందరు, మరియు క్రీస్తు యేసునందు తదనుగుణంగా దేవునికి విధేయులైనవారందరు, వారి సొంత విశ్వాసమును, విశ్వాస ఒప్పుకోలు పునాదిని పెల్లగించు ఏ పొరపాట్ల చేతనైనను, అపవిత్రమైన సంభాషణల చేతనైనను చెరిపివేసికొనని వారందరును, కంటికి కనబడు [b]పరిశుద్ధులై యున్నారు మరియు కంటికి కనబడు పరిశుద్ధులు అని పిలువబడవచ్చు; గనుక ప్రతి సంఘసమూహములోని సభ్యులు [c]ఇటువంటివారై యుండవలెను. ([b]1 కొరింథీ.1:2; అపొ.11:26; [c]రోమా 1:7; ఎఫెసీ.1:20–22)

3. ఆకాశము క్రింద నున్న అతిపరిశుద్ధమైన సంఘము సయితము మంచిచెడులతో [d]మిళితమగుటకును, పొరపాట్లుగలదగుటకును ఆస్పదమున్నది; అందువలన, కొన్ని సంఘములు, అవి [e]క్రీస్తు సంఘములు అయియుండజాలవు, కాని సాతాను యొక్క సమాజమందిరములై యున్నవని పిలువబడునంతగా భ్రష్టుపట్టిపోయి యున్నవి; అట్లయినప్పటికిని, క్రీస్తు, ఆయన యందు విశ్వాసముంచి, ఆయన నామమును ఒప్పుకొనువారితో కూడిన ఒక [f]రాజ్యమును ఈ లోకములో ఎల్లప్పుడు కలిగియుండెను, ఎల్లప్పుడు కలిగియుండును. ([d]1 కొరింథీ.5; ప్రకటన 2–3; [e]ప్రకటన 18:2; 2 థెస్స. 2:11–12; [f]మత్తయి 16:18; కీర్తన 72:17; 102:28; ప్రకటన 12:17)

4. ప్రభువైన యేసు క్రీస్తు సంఘమునకు శిరస్సై యున్నాడు. గనుక సంఘమునకు పిలుపునిచ్చుటకును, దానిని స్థాపించుటకును, క్రమశిక్షణలో ఉంచుటకును లేదా ఏలుటకును

ఆయనలో, సర్వోన్నతమైన మరియు సార్వభౌమత్వముతో కూడ తండ్రి చేత అనుగ్రహింపబడిన, [g]సర్వాధికారమున్నది; గనుక రోమ్ నగరములో నున్న పోప్, సంఘమునకు ఏ విధంగా శిరస్సై యుండజాలడు, కాని అతడు [h]క్రీస్తు విరోధియై యున్నాడు, పాపముగల మానవుడై యున్నాడు, నాశనపుత్రుడై యున్నాడు, సంఘములో క్రీస్తునకు, మరియు దేవుడని పిలువబడగల సమస్తమునకు విరోధముగా తనను తాను హెచ్చించుకొనుచున్నాడు; అతనిని ప్రభువు ఆయన రాకడ యొక్క తేజోమహిమతో నాశనము చేయును. ([g]కొలస్సీ.1:18; మత్తయి 28:18–20; ఎఫెసీ.4:11–12; [h]2 థెస్స.2:2–9)

**5.** ప్రభువైన యేసు క్రీస్తు, ఆయనకు ఎంతో విశ్వసనీయముగా అప్పగింపబడిన ఈ అధికారమును సద్వినియోగము చేసికొనుచు, ఆయన వాక్య పరిచర్య ద్వారా, ఆయన ఆత్మ ద్వారా, [i]తండ్రి చేత ఆయనకు అనుగ్రహింపబడినవారిని, ఆయన వారి కొరకు తన వాక్యములో నిర్దేశించియున్నట్టు, వారు ఆయన యెదుట [k]విధేయతతో కూడిన మార్గములలో నడుచుకొనునట్లు, ఈ లోకములో నుండి తన కొరకే పిలుచుకొనుచున్నాడు. ఈ విధముగా పిలువబడినవారు, వారి అన్యోన్య క్షేమాభివృద్ధి కొరకు, మరియు వారు ఈ లోకములో ఉన్నప్పుడు ఆయనను తగిన విధముగా ఆరాధించునట్లు, వారు నివసించు సమాజమములలోగాని లేదా [l]సంఘములలోగాని ఐకమత్యముతో నడుచుకొనవలెనని వారికి ఆజ్ఞాపించుచున్నాడు. ([i]యోహాను 10:16; [k]యోహాను 12:32; మత్తయి 28:20; [l]మత్తయి 18:15–20)

**6.** ఈ సంఘములలోని సభ్యులు వారు పిలువబడిన పిలుపునుబట్టి [m]పరిశుద్ధులై యున్నారు, (వారాయనను ఒప్పుకొనుచు, ఆయన సెలవిచ్చినట్టు నడుచుకొనుచు) క్రీస్తు వారికిచ్చిన పిలుపు యెడల గల విధేయతను కంటికి కనబడునట్లు కనుపర్చుచు దానిని రుజువుచేయుచున్నారు; మరియు క్రీస్తు వారికి నియమించిన ప్రకారము వారు ఐకమత్యముతో నడుచుకొనుటకు ఇష్టపూర్వకముగా సమ్మతించుచున్నారు; వారు దేవుని చిత్తము చొప్పున, సువార్తలోని ఆజ్ఞలు గైకొనుటకు వారు [n]ఒప్పుకొన్నట్టుగా, తమ్మును తాము ప్రభువునకును, ఒకరికొకరును, అప్పగించుకొనుచున్నారు. ([m]రోమా 1:7; 1 కొరింథీ.1:2; [n]అపొ.2:41–42; 5:13–14; 2 కొరింథీ.9:13)

**7.** ఈ విధముగా సమావేశపర్చబడిన ఒక్కొక్క సంఘమునకు, ఆయన తన వాక్యములో తన మనస్సును తెలియజేసిన ప్రకారముగా, ఆయన వారికి [o]శక్తిని మరియు అధికారమంతటిని అనుగ్రహించెను. యుక్తముగాను మరియు సరైన రీతిలోను వినియోగించుకొనునట్లును, అమలుచేయుటకును అనుగ్రహింపబడిన ఆజ్ఞలు మరియు నియమములతో, వారు ఆచరింపవలెనని ఆయన వారి కొరకు స్థాపించిన ఆరాధనా విధానమును మరియు క్రమశిక్షణను అమలు చేయుటకు అవి ఏదో ఒక విధముగా అవసరమగును. ([o]మత్తయి 18:17–18; 1 కొరింథీ.5:4–5; 5:13; 2 కొరింథీ.2:6–8)

**8.** ఒక ప్రత్యేకమైన సంఘము, క్రీస్తు మనస్సు/ఆలోచన ప్రకారము కూడుకొనిన మరియు

పూర్తిగా సక్రమమైన రీతిలో సంఘటితమై యున్న, అధికారులు/పెద్దలు మరియు సభ్యులు గలదైయున్నది; ఆయన వారికి అప్పజెప్పిన, లేదా వారు నిర్వహింపవలెనని పిలుపునిచ్చిన, న్యాయవిధుల యొక్క అసాధారణమైన వ్యవహార నిర్వహణ కొరకు, మరియు అధికారమును లేదా విధిని అమలుచేయుట కొరకు, (ఈ విధముగా కూడుకొని పిలువబడుతున్న) సంఘము చేత ఏర్పరచుకొనబడి ప్రత్యేకింపబడిన అధికారులు/పెద్దలు, క్రీస్తు చేత నియమింపబడి, యుగాంతము వరకు కొనసాగింపబడవలసి యున్న, [p]అధ్యక్షులు లేదా పెద్దలు, మరియు పరిచారకులునై యున్నారు. ([p]అపొ.20:17,28; ఫిలిప్పీ.1:1)

**9.** పరిశుద్ధాత్మ చేత అనుగ్రహింపబడిన వరములుగలవాడై, ఒక సంఘములో, అధ్యక్షుడై లేదా పెద్దయై యుండుటకు, ఎవడైనను పిలువబడిన పిలుపునుబట్టి, అతడు సంఘ సభ్యులందరి [q]సమ్మతి చేతనే ఏర్పరచుకొనబడుట క్రీస్తు చేత నియమింపబడిన విధానమై యున్నది; ఉపవాస ప్రార్థనలతో, అదివరకే ఏర్పరచబడిన [r]సంఘ పెద్దలున్నట్లయితే, వారు చేతులుంచుట వలన, అతడు భయభక్తితో ప్రత్యేకింపబడవలెను; ఒక [s]డీకను నియామకములో సయితము ఇదే విధానము అనగా సంఘ సభ్యులందరి సమ్మతితో, ప్రార్థనాపూర్వకంగా, చేతులుంచుట ద్వారా అతడు ప్రత్యేకింపబడవలెను. ([q]అపొ.14:23; [r]1 తిమోతి 4:14; [s]అపొ.6:3,5–6)

**10.** సంఘ కాపరులు క్రీస్తు సంఘములలో, వారి కాపుదల క్రింద ఉన్న సభ్యులకు వాక్య పరిచర్య మరియు ప్రార్థన పరిచర్య ద్వారా, వారి సభ్యుల ఆత్మల గూర్చి లెక్క ఒప్పజెప్పవలసినవారి వలె [t]వారి ఆత్మలను కాయుచు, క్రీస్తునకు ఎడతెరిపిలేని సేవ చేయుచుండుట వారి పనై యున్నది. గనుక, వారికి పరిచర్యచేయు కాపరల యెడల ప్రదర్శింపవలసిన గౌరవ మర్యాదలన్నీ ప్రదర్శించుటయే కాదు, గాని కాపరులు నిత్యావసర వస్తువుల విషయంలో కొరతలేనివారై యుండునట్లును, కాపరులు [x]లౌకిక విషయాలలో చిక్కుకొనకుండునట్లును, ఇతరుల యెడల [y]ఆతిథ్యమిచ్చు సామర్థ్యముగలవారై యుండునట్లును, కాపరులకు వారి సామర్థ్యము కొలది [u]మంచి విషయాలను సమకూర్చుట కూడా కాపరులు పరిచర్యచేయు సంఘముల కర్తవ్యమై యున్నది; మరియు ఇది [z]ప్రకృతి నియమమునుబట్టి కోరబడుతున్నది, మరియు సువార్త ప్రచురించువారు సువార్త వలన జీవించవలెనని మన ప్రభువైన యేసు స్పష్టముగా ఆజ్ఞాపించిన విషయమై యున్నది. ([t]అపొ.6:4; హెబ్రీ.13:17; [u]1 తిమోతి 5:17–18; గలతీ.6:6–7; [x]2 తిమోతి 2:4; [y]1 తిమోతి 3:2; [z]1 కొరింథీ. 9:6–14)

**11.** సంఘములో అధ్యక్షులైనవారు లేదా కాపరులైనవారు, వారి పదవీ బాధ్యతలనుబట్టి, వాక్యమును అవసరమైన విధంగా అనునిత్యమూ చురుకుగా బోధించుట వారి కర్తవ్యమై యున్నప్పటికిని, వాక్యోపదేశము చేయుట ప్రత్యేకంగా వారికి మాత్రమే పరిమితమైనది కాదు గాని [a]పరిశుద్ధాత్మ చేత అనుగ్రహింపబడిన వరములు కలిగియుండి, సంఘము చేత ఆమోదము పొంది, పిలువబడిన ఇతరులు కూడ వాక్యమును బోధింపవచ్చు. ([a]అపొ.11:19–21; 1 పేతురు 4:10–11)

**12.** సమయము/తరుణము వచ్చినప్పుడు సకల విశ్వాసులు, వారి వారి సంఘములలో సభ్యులుగా చేరవలసినవారై యున్నట్టే, సంఘ సభ్యత్వపు ప్రత్యేకార్హతలతో సంఘములోనికి చేర్చుకొనబడినవారు కూడ, క్రీస్తు ఏర్పరచిన నియమము ప్రకారం, [b]ఆ సంఘమునకు సంబంధించిన నియమనిబంధనలు మరియు వ్యవహార నిర్వహణ విధానమునకు కట్టుబడి నడుచుకొనవలసినవారై యున్నారు. ([b]1 థెస్స.5:14; 2 థెస్స.3:6,14–15)

**13.** ఏ సంఘ సభ్యుడైనను, వారి యెడల ఏదైన అపరాధము చేయబడినప్పుడు, తోటి సభ్యులలో ఎవరి యెడలనైనను ఇటువంటి అపరాధము చేయబడినప్పుడు, వారికి అపరాధము చేసిన వ్యక్తి యెడల అతడు చేయవలసిన విధి చేసిన మీదట, సంఘ క్రమములలో దేనినైనను భంగము చేయకూడదు, లేదా సంఘ కూడికలలో దేనికైనను హాజరు కాకుండా ఉండకూడదు, లేదా సంఘ సంస్కారములలో పాల్గొనకుండా ఉండకూడదు, కాని [c]సంఘ క్రమశిక్షణ ప్రకారం క్రీస్తు యెదుట వేచియుండవలెను. ([c]మత్తయి 18:15–17; ఎఫెసీ.4:2–3)

**14.** ఒక్కొక్క సంఘం, ఆ సంఘములోని సభ్యులందరును, అన్ని స్థలములలోను, అన్ని సందర్భములలో ప్రతి ఒక్కరు వారుంటున్న స్థలములలో వారి పిలుపునుబట్టి అభివృద్ధి చెందునట్లు, వారి కృపావరములు సద్వినియోగము చేసికొనబడునట్లు క్రీస్తు సంఘములన్నిటి మేలు మరియు క్షేమాభివృద్ధి కొరకు [d]యెడతెగక ప్రార్థించవలసినవారై యున్నారు, అప్పుడు దేవుని ముందాలోచన ప్రకారం సంఘములు స్థాపింపబడినప్పుడు, వారందరు అట్టి తరుణమును మరియు అనుకూలతలో ఆనందానుభూతి చెందుచు, వారి సమాధానము కొరకు, ప్రేమ విస్తరించునట్లు, అన్యోన్య క్షేమాభివృద్ధి కలుగునట్లు వారందరు [e]సహవసించుచుందురు. ([d]ఎఫెసీ.6:18; కీర్తన 122:6; [e]రోమా 16:1–2; 3 యోహాను 8–10)

**15.** ఉపదేశము లేదా వ్యవహార నిర్వహణనుబట్టి, అది మొత్తం మీద సంఘములన్నిటికి సంబంధించినదైనా, లేక ఏదైన ఒక్క సంఘమునకు సంబంధించినదైనా, సంఘ సభ్యుల మధ్య సమాధానము, ఐక్యత, మరియు క్షేమాభివృద్ధి గూర్చిన విషయములలో, కష్టములు లేదా భేదాభిప్రాయములు తలెత్తినప్పుడు; సత్యము మరియు క్రమముతో ఏకీభవింపబడని గద్దింపుల విషయములో సంఘము చేపట్టిన ఏదైన కార్యాచరణ విధానము చేత ఏదైన ఒక సంఘములోని ఏ సభ్యుడైనా లేక సభ్యులైనా గాయపడినప్పుడు: క్రీస్తు చిత్త ప్రకారము, సహవసించుచున్న అనేక సంఘముల వార్తాహరులందరు కలిసి ఆలోచించుటకై కూడుకొని, [f]అభిప్రాయ భేదం ఏర్పడిన విషయమై వారి సలహా యిచ్చిన మీదట, ఇవ్వబడిన పరిష్కార సలహాలు లేదా తీర్మానాలు సంబంధించిన సంఘములన్నిటికి తెలియపరచబడును; ఈ వార్తాహరులు కూడుకొనినప్పటికిని, ఏ సంఘము(లు) లేదా సభ్యుని(ల) మీద ఏ విధమైన కార్యాచరణ విధానములనైనను అమలు పర్చుటకు 'ఇది వారి సంఘమిచ్చిన అధికారము' అని పిలువబడు ఏ అధికారమైనను అప్పగింపబడినవారు కాదు; లేదా ఆ యా సంఘములపై అధికార పరిధిగలవారైనా కాదు; లేదా [g]వారి తీర్మానములను సంఘముల మీదగాని లేదా పెద్దల మీదగాని విధించలేరు. ([f]అపొ.15:2,4,6,22–23,25; [g]2 కొరింథీ. 1:24; 1 యోహాను 4:1)

# అధ్యాయము - 27
## పరిశుద్ధుల సహవాసము గురించి

1. సకల పరిశుద్ధులు, వారి శిరస్సైయున్న యేసు క్రీస్తునకు, ఆయన ఆత్మ చేత, మరియు విశ్వాసము ద్వారా ఐక్యపరచబడి యున్నారు, తద్వారా వారు ఆయనతో కూడ ఏకము చేయబడనప్పటికిని, వారు ఆయన కృపాకార్యములలో, శ్రమలలో, మరణములో, పునరుత్థానములో, మరియు మహిమలో [a]సమానానుభవముగలవారై యున్నారు; వారు ప్రేమ చేత అతుకబడినవారై, ఒకరొకరి కృపావరములలో [b]పాలివారై యున్నారు, గనుక ఒకరికొకరు అందరి మరియు వ్యక్తిగత ప్రయోజనములలో, వారి అంతరంగ పురుషునిలోను మరియు బాహ్యపురుషునిలోను వారి అన్యోన్య మేలుకు [c]సహాయపడునట్లు, సక్రమముగా, సహాయపడబద్ధులై యున్నారు.

([a]1 యోహాను 1:3; యోహాను 1:16; ఫిలిప్పీ.3:10; రోమా 6:5–6; [b]ఎఫెసీ.4:15–16; 1 కొరింథీ.12:7; 3:21–23; [c]1 థెస్స.5:11,14; రోమా 1:12; 1 యోహాను 3:17–18; గలతీ.6:10)

2. పరిశుద్ధులని పిలువబడుచున్నవారు దేవుని ఆరాధించునప్పుడు తోటి విశ్వాసులతో పరిశుద్ధ సహవాసము మరియు అన్యోన్య సంబంధం నిర్వహించుటకును, అన్యోన్య క్షేమాభివృద్ధికి [d]తోడ్పడునటువంటి ఆత్మసంబంధమైన ఇతర పరిచారములు చేయుచుండుటకును; వారికున్న నానా విధములైన సామర్థ్యముల కొలది, ఇతరుల [e]అనుదిన జీవిత అవసరములలో ఒకరికొకరు ఉపశమనము కలిగించుటకును, బద్ధులై యున్నారు; సువార్త నియమము ప్రకారము, ఇట్టి అన్యోన్య సంబంధం, వారు ఒకరితో నొకరు [f]కుటుంబములుగానైనను, లేదా [g]సంఘములుగానైనను కలిగియున్నందునుబట్టి, వారు దానిని అభ్యసింపవలసిన అవసరం ముఖ్యమైనదై యున్నప్పటికిని, దేవుడు తరుణము అనుగ్రహించు కొలది, విశ్వాస గృహమునకు చెందినవారందరికిని, ప్రభువైన యేసు క్రీస్తు నామమునుబట్టి ప్రతి స్థలమందును ప్రార్థన చేయువారందరికిని పరిచారములు చేయబడవలెను; అట్లయినప్పటికిని, వారు పరిశుద్ధులుగా ఒకరితో నొకరు కలిగియున్న సహవాస సంబంధము, ప్రతి ఒక్కరు తన ఆస్తిపాస్తులుగా కలిగియుండు హక్కును [h]తీసివేయదు లేదా సొంతముగా కలిగియుండుటకుగల యోగ్యతను అతిక్రమించదు.

([d]హెబ్రీ.10:24–25; 3:12–13; [e]అపొ.11:29–30; [f]ఎఫెసీ.6:4; [g]1 కొరింథీ.12:14–27; [h]అపొ.5:4; ఎఫెసీ.4:28)

# అధ్యాయము - 28
## బాప్తిస్మము మరియు ప్రభు రాత్రి భోజనము గురించి

1. బాప్తిస్మము మరియు ప్రభు రాత్రి భోజనము, ఆయన సంఘములో [a]యుగాంతము

వరకు, నిరంతరము ఆచరింపబడవలసియున్న, అద్వితీయ శాసనకర్త, ప్రభువైన యేసు చేత నియమింపబడిన, భావార్థకమైన మరియు సార్వభౌమమైన నిబంధనకు సంబంధించిన విధిరూపకమైన ఆజ్ఞలై యున్నవి.

([a]మత్తయి 28:19–20; 1 కొరింథీ.11:26)

2. ఈ పరిశుద్ధమైన విధిరూపకమైన ఆచారములు, [b]క్రీస్తు ఆజ్ఞాపించిన దాని ప్రకారము అర్హతలు కలిగియుండి, అందునిమిత్తము పిలువబడినవారి చేత మాత్రమే జరిపింపబడవలెను.

([b]మత్తయి 28:19; 1 కొరింథీ.4:1)

## అధ్యాయము - 29
## బాప్తిస్మము గురించి

1. బాప్తిస్మము, యేసు క్రీస్తు చేత నియమింపబడిన, క్రొత్త నిబంధన యొక్క విధిరూపకమైన ఆజ్ఞయై యున్నది. బాప్తిస్మము పొందిన వాడు ఆయన మరణములోను, [a]పునరుత్థానములోను, ఆయనతో కూడ సహవాసము కలిగియున్నాడనుటకు; ఆయనలోనికి అంటుకట్టబడినాడనుటకు; వాని పాపములు [b]క్షమింపబడినవనుటకు, జీవిత నూతనత్వములో జీవించుటకును నడుచుకొనుటకును, యేసు క్రీస్తు ద్వారా వాడు తనను తాను దేవునికి [c]అప్పగించు కొన్నాడనుటకు, వానికి ఇది ఆనవాలై యున్నది. ([a]రోమా 6:3–5; కొలస్సీ.2:12; గలతీ. 3:27; [b]మార్కు 1:4; అపో.22:16; [c]రోమా 6:4)

2. దేవుని యెడల నిజముగా [d]మారుమనస్సు నొంది, మన ప్రభువైన యేసు క్రీస్తునందు విశ్వాసముంచి, ఆయనకు విధేయులైనవారు మాత్రమే విధిరూపకమైన ఈ ఆజ్ఞకు లోబడుచున్న సరైన ప్రజలై యున్నారు. ([d]మార్కు 16:16; అపో.8:36–37; 2:41; 8:12; 18:8)

3. విధిరూపకమైన ఈ ఆజ్ఞ విషయములో ఉపయోగింపబడవలసిన వెలుపటి మూల పదార్థము, [e]నీళ్లు. బాప్తిస్మమియ్యబడు వ్యక్తి ఈ నీటిలో తండ్రి యొక్కయు, కుమారుని యొక్కయు, పరిశుద్ధాత్మ యొక్కయు నామములో బాప్తిస్మమియ్యబడును. ([e]మత్తయి 28:19–20; అపో.8:38)

4. విధిరూపకమైన ఈ ఆజ్ఞ పాటింపబడునప్పుడు, బాప్తిస్మము పొందు వానిని [f]నీటిలో ముంచుట ఆవశ్యకమై యున్నది. ([f]మత్తయి 3:16; యోహాను 3:23)

## అధ్యాయము - 30
## ప్రభు రాత్రి భోజనము గురించి

1. ప్రభువైన యేసు రాత్రి భోజన సంస్కారము, ఆయన అప్పగింపబడిన అదే రాత్రి

ఆయన చేతనే స్థాపింపబడినది. ఆయన మరణమును నిరంతరము జ్ఞాపకము చేసికొనుటకును, ఆయన తన మరణము ద్వారా చేసిన బల్యర్పణను ప్రకటిస్తూ, ఈ బల్యర్పణ వలన కలుగు సకల మేళ్లలోని విశ్వాసుల నమ్మకమును [a]ధ్రువీకరిస్తూ, వారి ఆధ్యాత్మిక పోషణ, ఆయన యందలి ఎదుగుదల, వారు ఆయనకు ఋణపడియున్న కర్తవ్యములన్నిటిలోను, అన్నిటి కొరకును తదనంతరము నిమగ్నమై యుండుటకును, ఇట్టి ఆచరణ వారు ఆయనతోను, మరియు ఒకరితోనొకరును కలిగియున్న సహవాసమునకు [b]బంధము మరియు ప్రతిజ్ఞయై యుండుటకును, ప్రభు రాత్రి భోజన సంస్కారము ఆయన సంఘములన్నిటిలో యుగసమాప్తి వరకు, ఆచరింపబడవలసి యున్నది.

([a]1 కొరింథీ.11:23–26; [b]1 కొరింథీ.10:16–17,21)

**2.** విధిరూపకమైన ఈ ఆజ్ఞలో క్రీస్తు, తండ్రికి అర్పింపబడుట లేదు, ఇంతేగాక సజీవులైన లేదా మృతులైనవారి పాపక్షమాపణ నిమిత్తమై నిజమైన బల్యర్పణ ఏదియు ఏమాత్రమును చేయబడుట లేదు, కాని క్రీస్తు తనను తాను సిలువ మీద [c]ఒక్కసారే అర్పించుకొనిన బల్యర్పణను జ్ఞాపకము చేసికొనుటకు; ఈ బల్యర్పణ కొరకు దేవునికి చెల్లించుటకు సాధ్యమైన సమస్త [d]స్తుతియాగమును సూచించు ఆధ్యాత్మిక నైవేద్యముగా ఆచరింపబడుతున్నది. కాబట్టి కథోలిక్ విశ్వాసులు సంబోధించుచున్నట్టు, పోప్ ఆదేశాల మేరకు జరిపింపబడు కథోలిక్కుల సామూహిక 'మాస్,' అత్యంత హేయమైనది, ఏర్పరచబడినవారందరి పాపములకు అద్వితీయ ప్రాయశ్చిత్తమైయున్న క్రీస్తు యొక్క స్వబలియాగమునకు హానికరమైనది.

([c]హెబ్రీ.9:25–26,28; [d]1 కొరింథీ.11:24; మత్తయి 26:26–27)

**3.** ప్రభువైన యేసు స్థాపించిన విధిరూపకమైన ఈ ఆజ్ఞలో, ఆయన యొక్క 'శరీరము' మరియు 'రక్తము'ను సూచించు తత్వద్రవ్యములు, రొట్టె మరియు ద్రాక్షారసము కొరకు ప్రార్థించి, వాటిని ఆశీర్వదించి, రొట్టెను విరిచి, విరువబడిన ముక్కలను పవిత్ర ఉపయోగము కొరకు ఒక పాత్రలో ఉంచుటకును; ఆ ప్రకారమే గిన్నెను ఎత్తికొని, స్తోత్రములు చెల్లించి, [e]మొదట వారు పాల్గొని, అటు తరువాత రొట్టెను మరియు ద్రాక్షారసమును పాల్గొను సభ్యులకు అందించుటకు ఆయన తన పరిచారకులను నియమించెను.

([e]1 కొరింథీ.11:23–26 మొ॥)

**4.** ప్రభు రాత్రి భోజనమును పాల్గొనువారికి అందించకుండుట, తత్వద్రవ్యములైయున్న రొట్టెను మరియు ద్రాక్షారసమును ఆరాధించుట, వాటిని పైకెత్తుట, లేదా అర్చనగా వాటిని ఆలయమందంతటను మోసికొనివెళ్లుట, మరియు మతపరముగా జరిపింపవలెనని ఉద్దేశింపబడిన ఏదైన ఉపయోగార్థము వాటిని దాచియుంచుట, ఇవన్నియు విధిరూపకమైన ఈ ఆజ్ఞ యొక్క లక్షణమునకును, క్రీస్తు దీనిని స్థాపించిన ఉద్దేశమునకును [f]విరుద్ధమైనవై యున్నవి. ([f]మత్తయి 26:26–28; 15:9; నిర్గమ.20:4–5)

**5.** విధిరూపకమైన ఈ ఆజ్ఞలోని తత్త్వద్రవ్యములు, క్రీస్తు నియమించిన ఉపయోగార్థము యుక్తముగా వేరుపరచబడినవి, సిలువవేయబడిన ఆయనకు సంబంధముగలవై యున్నవి. అవి నిజముగా, అలంకారయుక్తముగా వాడబడినప్పటికిని, కొన్నిపర్యాయములు అవి సూచించు 'క్రీస్తు శరీరము' అనియు, 'క్రీస్తు రక్తము' అనియు పిలువబడుచున్నవి, అవి క్రీస్తు [g]శరీరమును మరియు రక్తమును సూచించుచున్నప్పటికిని, అవి వాటి సారము మరియు స్వభావములో, యింకను అవి యిదివరకటి వలె నిజముగానే, [h]రొట్టె మరియు ద్రాక్షారసముగానే ఉండునని తెలిసికొనవలెను. ([g]1 కొరింథీ.11:27; [h]1 కొరింథీ.11:26,28)

**6.** రొట్టె మరియు ద్రాక్షారసము ఒక యాజకుని చేత, లేదా మరేవిధముగానైనను ప్రతిష్ఠింపబడుట వలన, వాటి యొక్క సారము, అన్యపదార్థీకరణము అని సాధారణముగా పిలువబడుచున్న, క్రీస్తు యొక్క శరీరము మరియు రక్తము యొక్క సారముగా మారుననే సిద్ధాంతము/బోధ, లేఖనమునకు [i]మాత్రమే కాదు, గాని ఇంగిత జ్ఞానమునకు మరియు హేతువునకు సయితం ప్రతికూలమైనదై, ఈ ఆజ్ఞ యొక్క [k]లక్షణమును నాశముచేయుచున్నది, మరియు నానావిధములైన మూఢనమ్మకములకు, ఔను, విపరీతమైన విగ్రహారాధనలకు కారణమై యుండినది, మరియు కారణమై యున్నది.

([i]అపొ.3:21; లూకా 24:6,39; [k]1 కొరింథీ.11:24–25)

**7.** అలాగైతే, యోగ్యముగా పుచ్చుకొనుచున్నవారు, ఈ ఆజ్ఞ ప్రకారము కంటికి కనబడుతున్న తత్త్వద్రవ్యములలో బాహ్యముగా పాలుపుచ్చుకొనుచున్నవారు, వారి అంతరంగములోని విశ్వాసము చేత, వాస్తవముగాను రూఢిగాను, అట్లయినను శరీరానుసారముగానైనను మరియు శరీరరీతిగానైనను కాదు, గాని ఆత్మసంబంధముగా పుచ్చుకొని, సిలువవేయబడిన క్రీస్తును భుజించి, ఆయన మరణము వలన కలుగు [l]సకల మేళ్లను పొందుకొందురు; అలాంటప్పుడు ఈ ఆజ్ఞ ప్రకారము క్రీస్తు యొక్క శరీరము మరియు రక్తము శరీరానుసారముగా కాదు, గాని ఆత్మసంబంధముగా విశ్వాసుల నమ్మకమునకు వాటి బాహ్య అవగాహన ప్రకారము తత్త్వద్రవ్యములుగా ఉన్నట్టుగానే అందజేయబడినవి.

([l]1 కొరింథీ.10:16; 11:23–26)

**8.** అజ్ఞానులు మరియు దైవభక్తిలేని వారందరు, [m]క్రీస్తుతో కూడ, ఆయన సహవాసమందు ఆనందానుభూతిని అనుభవించుటకు యోగ్యులు కానందువలన, వారు ప్రభు రాత్రి భోజనములో పాల్గొనుటకు కూడ అయోగ్యులై యున్నారు, గనుక వారు, వారు ఆయనకు విరోధముగా చేసిన పాపమునకు వెలుపల పాల్గొనజాలరు, వారు ఈ విధముగా ఉన్నప్పుడు, పరిశుద్ధమైన ఈ మర్మములలో పాలుపుచ్చుకొనజాలరు, లేదా పాలుపుచ్చుకొనుటకు [n]అనుమతింపబడరు; అట్లయినను, అయోగ్యముగా పుచ్చుకొను ప్రతివాడును, ప్రభువు యొక్క శరీరము మరియు రక్తము విషయములో దోషులై, తమకు తామే శిక్షావిధికి కారణమగునట్లు తిని త్రాగుచున్నారు. ([m]2 కొరింథీ.6:4–15; [n]1 కొరింథీ.11:29; మత్తయి 7:6)

## అధ్యాయము - 31
# మానవుని మరణానంతర స్థితి మరియు మృతుల పునరుత్థానము గురించి

1. మనుష్యులు మరణించిన తరువాత వారి శరీరములు తిరిగి మంటికి చేరుకొనును, మరియు [a]కుళ్లుపట్టును; కాని వారి ఆత్మలు, అమర్త్యమైన మనుగడను కలిగియుండుటనుబట్టి, అవి మరణించనైనా మరణించక, నిద్రించనైనా నిద్రించక, వాటిని అనుగ్రహించిన [b]దేవుని యొద్దకు మరల వెళ్లును. అప్పుడు పరిశుద్ధతలో పరిపూర్ణము చేయబడిన నీతిమంతుల ఆత్మలు, పరదైసులోనికి చేర్చుకొనబడును, అక్కడ అవి క్రీస్తుతో కూడ ఉంటూ, వారి దేహముల సంపూర్ణ విమోచనము కొరకు వేచియుంటూ, దేవుని ముఖమును వెలుగు మరియు [c]మహిమలో చూచుచుండును; దుర్మార్గుల ఆత్మలు నరకములోనికి పడవేయబడును; అవి అక్కడ ఆ మహా దినమున జరుగు [d]తీర్పు కొరకు ఏర్పాటుచేయబడిన గాఢాంధకారములో నరక యాతనను అనుభవించుచుండును; ఈ రెండు స్థలములుగాక, వాటి దేహముల నుండి వేరుచేయబడిన ఆత్మల కొరకు, ఇతరమైనది ఏ స్థలమైనను ఉన్నట్టు లేఖనము అంగీకరించదు.

([a]ఆది.3:19; అపొ.13:36; [b]ప్రసంగి 12:7; [c]లూకా 23:43; 2 కొరింథీ.5:1,6,8; ఫిలిప్పీ.1:23; హెబ్రీ.12:3; [d]యూదా 1:6–7; 1 పేతురు 3:19; లూకా 16:23–24)

2. అంత్య దినమున, యింకను సజీవులుగా నున్న పరిశుద్ధులు, నిద్రించరు, కాని [e]మార్పునొందుదురు; మరియు మృతులైన వారందరు వారి పూర్వ దేహములతో మరల లేపబడుదురు, మరియు ఇతరమైన [f]ఏదైనను కాదు; భిన్నమైన [g]లక్షణములతో అయినప్పటికిని, అవి నిరంతరము జీవించుటకు వాటి ఆత్మలతో మరలా చేర్చబడును.

([e]1 కొరింథీ.15:51–52; 1 థెస్స.4:17; [f]యోబు 19:26–27; [g]1 కొరింథీ.15:42–43)

3. అవినీతిమంతుల శరీరములు, క్రీస్తు యొక్క శక్తి చేత, అప్రతిష్ఠ నిమిత్తము లేపబడును; నీతిమంతుల శరీరములు, ఆయన ఆత్మ చేత, ఘనతకు లేపబడును, మరియు [h]తన సొంత మహిమగల శరీరములో సౌకర్యవంతముగా ఉండునట్లు మార్చబడును.

([h]అపొ.24:15; యోహాను 5:28–29; ఫిలిప్పీ.3:21)

## అధ్యాయము - 32
# అంత్య తీర్పు గురించి

1. [a]యేసు క్రీస్తు ద్వారా; లోకమునకు నీతితో తీర్పు తీర్చుటకు దేవుడు ఒక దినమును

నియమించి యున్నాడు; తీర్పు తీర్చుటకు యేసు క్రీస్తునకు తండ్రి చేత సర్వాధికారము అప్పగింపబడి యున్నది; ఆ దినమున తీర్పు తీర్చబడుటకు, [b]విశ్వాస భ్రష్టులైన దేవదూతలు మాత్రమే కాదు, కాని అదే విధముగా ఈ భూమి మీద జీవించిన మనుష్యులందరు, వారి ఆలోచనలు, నోటి మాటలు, మరియు క్రియల గూర్చి [c]లెక్క ఒప్పజెప్పుటకును, అవి మంచివైనను సరే లేదా చెడ్డవైనను సరే, వారు తమ శరీరముతో చేసిన క్రియల ప్రకారము ఫలమును స్వీకరించుటకును, క్రీస్తు న్యాయపీఠము యెదుట నిలువబడి యుందురు.

([a]అపొ.17:31; యోహాను 5:22,27; [b]1 కొరింథీ.6:3; యూదా 1:6; [c]2 కొరింథీ.5:10; ప్రసంగి 12:14; మత్తయి 12:36; రోమా 14:10,12; మత్తయి 25:32–46)

**2.** ఏర్పరచబడినవారి నిత్య రక్షణలో, ఆయన కృపాకనికరముల మహిమను కనుపరచుట, దుర్మార్గులును అవిధేయులునై యుండిన అవినీతిపరులకు నిత్య నాశనములో ఆయన [d]న్యాయమును ప్రత్యక్షపరచుట, దేవుడు ఈ దినమును నియమించుటలో గల తాత్పర్యమై యున్నది; ఏలయనగా, అప్పుడు [e]ప్రభువు సన్నిధిలో, నిత్యము నిలిచియుండు ప్రతిఫలములతో సంపూర్ణానందమును మరియు మహిమను పొందుటకు నీతిమంతులు నిత్య జీవమునకు వెళ్లుదురు; కాని దేవుని ఎరుగని, యేసు క్రీస్తు సువార్తకు లోబడని దుర్మార్గులు, ప్రభువు సన్నిధిలో నుండి, మరియు ఆయన శక్తి యొక్క మహిమలో నుండి నిత్య యాతనలోనికి పడద్రోయబడుదురు, మరియు వారు నిత్య నాశనముతో [f]శిక్షింపబడుదురు.

([d]రోమా 9:22–23; [e]మత్తయి 25:21,34; 2 తిమోతి 4:8; [f]మత్తయి 25:46; మార్కు 9:48; 2 థెస్స.1:7–10)

**3.** మనుష్యులందరు [g]పాపము చేయకుండునట్లు వారిని నివారించుటకును, దైవభక్తిగలవారు వారి ఆపదలో అతి గొప్ప [h]ఆదరణ పొందుట కొరకును, తీర్పు దినమనునది ఒకటి ఉన్నదనే విషయమై మనము నిశ్చయముగా ఒప్పింపబడవలెనని క్రీస్తు కోరుచున్నాడు; ఆ దినము మనుష్యులకు మరుగుచేయబడియున్నది గనుక, [i]ప్రభువు ఏ జామున వచ్చునో మనుష్యులకు తెలియదు, అందువలన వారు శరీరానుసారమైన సమస్త భద్రతను వారు విడిచిపెట్టి, ఎల్లప్పుడు మెలకవతో ఉంటూ, [k]ప్రభువైన యేసూ రమ్ము, త్వరగా రమ్ము, ఆమేన్ అని పలుకుటకు వారు ఎల్లప్పుడు సిద్ధపడి యుండవలెను.

([g]2 కొరింథీ.5:10–11; [h]2 థెస్స.1:5–7; [i]మార్కు 13:35–37; లూకా 12:35–40; [k]ప్రకటన 22:20)

# అనుబంధము: చారిత్రక నేపథ్యం

1630 మరియు 1640 సంవత్సరముల కాలములో, సామాజిక సాంప్రదాయవాదులు మరియు బాప్టిస్టులు, చర్చ్ ఆఫ్ ఇంగ్లండులో నుండి పుట్టుకొచ్చారు. అధికార శాసన సభ చేతను, రాజుగారి చేత స్థాపింపబడిన మతస్థుల చేతను మాటిమాటికీ హింసింపబడుచుండుట, వారు విడిపోవుటకుగల మొట్టమొదటి కారణమై యున్నది. దేశము యొక్క అధికారిక మతము నుండి ఎదురగుచుండిన అసమ్మతితో కూడిన అభిప్రాయభేదాన్నంతటిని అణగద్రొక్కుటకు అపకీర్తిపాలైన క్లారెండన్ కోడ్, 1660 సంవత్సరముల కాలములో అమలులోనికి వచ్చింది. మధ్యలో కొంత కాలం సడలింపబడుచుండినప్పటికిని, బలప్రయోగంతో కూడిన ఈ చట్టములు తీవ్రముగా అమలుచేయబడుచు, ప్రెజ్బిటేరియనులను, సామాజిక సాంప్రదాయవాదులను, మరియు బాప్టిస్టులను కూడా ఒకే తీరున వెంటాడుచుండినవి.

ప్రాణం విసిగిపోయే విధంగా వేధించుచుండిన ఈ చికాకు చేత బాప్టిస్టులు వేధింపబడినంతగా ప్రెజ్బిటేరియనులు మరియు సామాజిక సాంప్రదాయవాదులు కూడా వేధింపబడ్డారు. సిద్ధాంతపరంగా ఏకీభవించుచుండిన వారి సమైక్య వేదిక, ప్రభుత్వము యొక్క నిరంకుశత్వమును ఎదిరించుటలో వారు చెప్పుకోదగినంత సఫలీకృతులగుటకుగల ప్రధాన కారణమయ్యింది. ప్రెజ్బిటేరియనులందరు 1647నాటి వెస్ట్‌మిన్‌స్టర్ కన్‌ఫెషన్ పక్షము వహించారు. సామాజిక సాంప్రదాయవాదులు వాస్తవికముగా 1658 నాటి స్యావోయ్ డిక్లరేషన్ లోని అవే విశ్వాస సూత్రములను అమలుచేసారు.

### *ది వెస్ట్‌మిన్‌స్టర్ కన్‌ఫెషన్ (1647)*

ఇంగ్లండులో, ప్యూరిటన్ శాసన సభకును, రాజుగారికిని (1642–1649) మధ్య అంత:కలహము చెలరేగుచుండగా, యాంగ్లికన్ సంఘములో మార్పులు చేయబడినవి. 1643లో, ఆచారాధిపత్యముతో కూడిన ప్యారిష్‌లు మరియు బిషప్పులతో కూడ, ఎపిస్కోపల్ పరిపాలనా విధానము, శాసన సభ చేత రద్దుచేయబడింది. ఒక క్రొత్త అధికార నిర్మాణ క్రమమును ఏర్పరచుకొనవలెనని కోరబడింది. అది 121 మంది అభిషిక్త వర్గ సభ్యులు ("దైవసేకులు") మరియు, 10 మంది హౌజ్ ఆఫ్ లార్డ్స్ సభ్యులు, 20 మంది హౌజ్ ఆఫ్ కామన్స్ సభ్యులు, అనగా మొత్తం 30 మంది అనభిషిక్త వర్గ సభ్యులుగల సమావేశము చేత రూపకల్పన

చేయబడవలసి యుండినది. "వెస్ట్‌మిన్‌స్టర్ అసెంబ్లి ఆఫ్ డివైన్స్" అనబడిన ఈ సభ, లండన్‌లో (ఉభయ సభల పార్లమెంటు భవనమును అనుకొనియున్న) చారిత్రాత్మకమైన వెస్ట్‌మిన్‌స్టర్ యాబ్బెలో కూడుకొనడం జరిగింది గనుకనే దీనికి ది వెస్ట్‌మిన్‌స్టర్ కన్‌ఫెషన్ అనే పేరు వచ్చింది.

1643లో సమావేశం నిర్వహింపబడినప్పుడు హాజరైనవారిలో ప్రెజ్బిటేరియన్ ప్యూరిటనులు ఎక్కువగా ఉండిరి. రాజుగారితో జరిగిన అంత:కలహములో వారికి సహాయమందించిన దానికి ప్రశంసా గుర్తింపుగా, ఎనమండుగురు స్కాట్లాండ్ దేశానికి సంబంధించిన ఉన్నతాధికారులు ఈ సమావేశమునకు హాజరగుటకు అనుమతింపబడ్డారు. ఈ సమావేశం యొక్క కార్యకలాపాల్లో, స్కాట్లాండు దేశానికి సంబంధించిన ఈ ప్రతినిధులకు అధికారపూర్వకంగా ఏ పాత్రయైనను లేకుండినప్పటికిని, వారు అక్కడ ఉండటమే చెప్పుకోదగినంతటి ప్రభావాన్ని చూపించింది. జులై 1, 1643 మొదలుకొని ఫిబ్రవరి 22, 1649లోగా ఈ సమాఖ్య 1,163 సార్లు సమావేశమయ్యింది.

సంబంధిత పనులు పురోభివృద్ధి చెందుచుండగా, ఎపిస్కోపల్ ప్రార్థన పుస్తకము స్థానంలో మార్గదర్శినిగా ప్రయోజనపడు 'ఆరాధన క్రమ పుస్తకము' ఒకటి సిద్ధము చేయబడినది. ఇంతేగాక, చర్చ్ ఆఫ్ ఇంగ్లండ్ కొరకు 'విశ్వాస సూత్రము' యొక్క చిత్తు ప్రతి ఒకటి క్రొత్తగా వ్రాయబడింది. ఈ వెస్ట్‌మిన్‌స్టర్ కన్‌ఫెషన్, సంఘ సంస్కరణ యుగములోని ప్రొటెస్టెంట్ వారి గొప్ప విశ్వాస సూత్రములలో అత్యంత ప్రాముఖ్యమైనదయ్యింది. జులై, 1645లో ప్రారంభమైన ఈ విశ్వాస సూత్ర రచన, అనేక అంతరాయములను ఎదుర్కొంటూనే చివరకు డిసంబర్, 1646లో పూర్తిచేయబడింది. ఈ కన్‌ఫెషన్ (విశ్వాస సూత్ర రచన), **"ఉల్లేఖనములు మరియు లేఖనములలోని వాక్యభాగములతో కూడిన అనుబంధములతో, ఇటీవలనే పార్లమెంట్ యొక్క ఉభయ సభల యెదుట నివేదింపబడుతున్న సమావేశము యొక్క దైవదాసుల వినయపూర్వకమైన సలహా"** అనే శీర్షికతో, 1647లో పార్లమెంటుకు సంబంధించిన ఉభయ సభలకు నివేదింపబడినది.

ది వెస్ట్‌మిన్‌స్టర్ కన్‌ఫెషన్, 33 అధ్యాయములుగల, క్రైస్తవుల ప్రధాన నమ్మకముల సారాంశమై యున్నది. సంస్కరింపబడిన ప్రామాణికమైన లేఖనములకు సంబంధించిన దేవశాస్త్రము ఈ కన్‌ఫెషన్‌లో సర్వత్రా వ్యాపించి యున్నది, దేవుడు మరియు మానవునికి మధ్య నున్న నిబంధన సంబంధములు ఉద్ఘాటింపబడినవి. సంఘ వ్యవహార నిర్వహణ విషయములకు సంబంధించి, ఇది ప్రెజ్బిటేరియనుల దృక్పథమును తెలియపర్చుతున్నది: స్థానిక సంఘ సమూహములను ప్రెజ్బిటరీలు (సినాడ్‌లు) పర్యవేక్షించుచుండును. బాప్తిస్మమునకు సంబంధించి, క్రైస్తవ వారసత్వపు నిబంధన విధానముతో పొందిక కలదైన శిశువుల

బాప్తిస్మమును ఇది అనుమతించుచున్నది. దేవుడు తరుచుగా ఇంటివారినందరిని రక్షించుననియు, ఈ శిశువు ఎదుగుచున్న కొలది తన జీవిత విధానముల ఎంపికల ద్వారా వేరొక విధముగా రుజువుచేసే వరకు, శిశువు సయితం ఇంటివారందరితోపాటు దైవభక్తిగల తన తలిదండ్రుల ద్వారా నిబంధనలో ఒక భాగమేనని ఎంచబడుచున్నాడని ఇది నమ్ముచున్నది.

ఈ కన్‌ఫెషన్‌ను వివరించుటకు సహాయకరముగా ఉండునట్లు, సంఘ సభ్యులందరికి ఉపదేశింపబడవలసి వచ్చినప్పుడు పరిచారకులు ప్రసంగ వేదికల పైనుండి ఉపదేశించుటకు, వెస్ట్‌మిన్‌స్టర్ సమావేశము వారిచే పెద్ద క్యాటెకిజమ్ సిద్ధము చేయబడినది. పిల్లలకు నేర్పించుటకుగాను ఒక చిన్న క్యాటెకిజమ్ ప్రచురింపబడినది.

ది వెస్ట్‌మిన్‌స్టర్ కన్‌ఫెషన్‌ను చర్చ్ ఆఫ్ ఇంగ్లండ్ కొంత కాలము వరకు మాత్రమే ఉపయోగించినప్పటికిని, అటుతరువాత, సమిష్టి ప్రయోజనార్థమై జనరల్ అసెంబ్లి ఆఫ్ చర్చ్ ఆఫ్ స్కాట్లండ్ చేత అది 1647లో అనుసరింపబడినది. ఈనాడు ది వెస్ట్‌మిన్‌స్టర్ కనఫెషన్, అత్యధిక ప్రెజ్బిటేరియన్ సంఘములలో, అధికారపూర్వకమైన విశ్వాస సూత్రముగా నిలిచియున్నది.

## *ది స్యావోయ్ డిక్లరేషన్ (1658)*

*ది వెస్ట్‌మిన్‌స్టర్ కన్‌ఫెషన్*, లేఖనముల ప్రకారము కచ్చితమైన విశ్వాస సూత్రమై యున్నదని అనేక మంది సాంప్రదాయ ఇవాంజెలికల్ క్రైస్తవులు అర్థం చేసికొన్నారు, కాని వారు సంఘ వ్యవహార నిర్వహణ మరియు బాప్తిస్మమునకు సంబంధించిన విషయాలలో విభేదించారు. వీరు రెండు గుంపులయ్యారు: సామాజిక సాంప్రదాయవాదులు మరియు బాప్టిస్టులు.

వారు ఆనందంగా అనుభవించుచుండిన ఆధ్యాత్మిక ఎదుగుదలను అదే విధముగా ఎల్లప్పుడు కొనసాగించుటకు, సామాజిక సాంప్రదాయవాదులకు సంబంధించిన నాయకుల సమావేశం, సెప్టెంబర్ 29, 1658వ తేదీన లండన్‌లోని స్యావోయ్ ప్యాలెస్‌లో కూడుకొన్నది. ది సినాడ్, *"డిక్లరేషన్ అఫ్ ఫెయిత్ అండ్ ఆర్డర్, సామాజిక సాంప్రదాయ సంఘములలో గౌరవింపబడినది మరియు అభ్యసింపబడినది"* అనే ఒక 'విశ్వాస సూత్రము'ను అనుకూలపర్చుకొన్నది. అత్యధికంగా ది వెస్ట్‌మిన్‌స్టర్ కన్‌ఫెషన్ మీద ఆధారపడిన, స్యావోయ్ డిక్లరేషన్, "ది ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ చర్చెస్ అండ్ ది ఆర్డర్ అపాయింటెడ్ ఇన్ దెమ్ బై జీజస్ క్రైస్ట్"ను గూర్చిన ఒక విభాగమును కూడా దీనిలో చేర్చినది. సామాజిక సాంప్రదాయ సంఘ వ్యవహార నిర్వహణా విధానము సిఫారసు చేయబడింది.

## *ది లండన్ బాప్టిస్ట్ కన్‌ఫెషన్ ఆఫ్ 1677*

'విశ్వాసుల బాప్తిస్మము' గూర్చి బోధించుటకు లేఖనములను అర్థం చేసికొనినవారికి, ఒక

స్పష్టమైన విశ్వాస సూత్రం కూడా అవసరమయ్యింది. వీరు “బాప్టిస్టులు” అని పిలువబడ్డారు. ఇరు పక్షములవారు కూడా ఒకే విధంగా క్రూరమైన అన్యాయముతో వేధింపబడుచుండిన తరుణంలో, ప్రెబ్బిటేరియనులు మరియు సామాజిక సాంప్రదాయవాదులు పంచుకొనుచుండిన గణనీయమైన ఐక్యతనుబట్టి, సిద్ధాంతము విషయములో వారి గణనీయమైన సామరస్యమును ప్రచురము చేయుటకు బాప్టిస్టులు వారితో కూడ సమావేశమయ్యారు.

1677లో, లండన్‌లో ఏర్పాటుచేయబడిన కూడికకు వారు తమ ప్రతినిధులను పంపించవలసినదని ఒక్కొక్క సమావేశమును అడుగుచూ, అందరికీ తెలియజేసే సమాచార లేఖ ఒకటి ఇంగ్లండు మరియు వేల్స్‌లలో ఉన్న నిర్దిష్టమైన బాప్టిస్టు సంఘములకు పంపబడింది. హాజరైన ప్రతి ఒక్కరి ఎరుకతో ది వెస్ట్‌మిన్‌స్టర్ కన్‌ఫెషన్‌ను అనుసరిస్తూ రూపొందింపబడిన ఒక కన్‌ఫెషన్ (విశ్వాస సూత్రము) ఆమోదింపబడింది. ఆనాటి నుండి అది ది ***లండన్ కన్‌ఫెషన్ ఆఫ్ 1677*** అనే పేరుతో పిలువబడుచున్నది. ఈ దస్తావేజు, సంఘము నిరంకుశముగా అణగద్రొక్కబడుచుండిన అంధకార గడియల్లో సిద్ధము చేయబడినందువలన, ఇది అనామకముగా ప్రచురింపబడినది.

1677లో ప్రచురింపబడిన అసలు ప్రచురణ యొక్క పీఠిక, పాక్షికంగా ఇలా తెలుపుచున్నది: “మా నియమములు ఏమైయుండినవో క్షుణ్ణంగా అర్థం చేసికొనని వారికి, లేదా మా ఒప్పుకోలునకు వ్యతిరేకముగా పూర్వాభిప్రాయములను ఆహ్వానిస్తూ వాటియందు ఆనందించుచుండిన వారికి, తెలియజేయుటకును వారిని తృప్తిపర్చుటకును, నానా విధములైన (సంఘములకు సంబంధించిన సభ్యులమైన) మేము, మా విశ్వాస సూత్రమును ప్రచురింపవలెనను ఆవశ్యకతను ‘గర్భముదాల్చి’ ఇప్పటికి అనేక సంవత్సరములు గతించిపోయినవి . . .”

“ఈ కన్‌ఫెషన్ ఇప్పుడు అందరి దగ్గర ఉండవలసినదైనను లేనందువలనను, ఇదే సత్యమును ఇతరులనేకులు హత్తుకొనినందువలనను; మేము హత్తుకొనిన ఈ ఆరోగ్యవంతమైన నియమముల గూర్చి లోకము యెదుట సాక్ష్యమిచ్చుటకు చేయీ చేయీ కలుపడము ఆవశ్యకమై యున్నదని మా చేత తీర్మానింపబడినది . . .”

“మమ్మును మేము మరి ఎక్కువ సంపూర్ణముగాను, స్పష్టముగాను బయలుపర్చుకొనవలసిన అవసరము ఉన్నదనే అభిప్రాయమునకు మేము వచ్చితిమి . . . దీనికి సంబంధించినంత వరకు, (వెస్ట్‌మిన్‌స్టర్) సమావేశము చేత నిర్ణయింపబడిన దానిలోనైనను, అటుతరువాత సామాజిక సాంప్రదాయ సంఘముల విధానములోనైను, ఏ లోపమునైనను కనుగొనలేదు గనుక, ... చాలా వరకు పదజాలములలో ఏ విధమైన వైవిధ్యములు లేకుండా ... ఆ

రెండింటిలోని అవే పదములను ఉపయోగించుకొనుచు, మా ప్రస్తుత ఒప్పుకోలులో అదే క్రమమును ఆపియుంచుటయే ఉత్తమమనే నిర్ణయమునకు వచ్చితిమి ... క్రొత్త మాటలతో మతమును ఒక అడ్డుబండగా చేయుటకు దురుద చేతులు మాకు లేవు, కాని మాకు ముందుగా ఉపయోగించినవారి అవే హితమైన పదజాలములను మన:స్ఫూర్తిగా అంగీకరించుటకు అందరిని ఒప్పించుటకు దీనిని మేము చేసితిమి ... మేము ఇతరులతో ఏ యే విషయాలలో అభిప్రాయభేదం కలిగియున్నామో, ఆ విషయాల్లో మమ్మును మేము సంపూర్ణ నిష్కాపట్యముతోను బాహాటముగాను వ్యక్తపరచి యున్నాము ... దీనికి సంబంధించి మేము చేసిన దానంతటిలో, మేము రూపొందించిన దీని గూర్చిన వివాదం మాకు ఆమడ దూరంలో ఉన్నది."

## *ది లండన్ బాప్టిస్టు కన్‌ఫెషన్ ఆఫ్ ఫెయిత్ ఆఫ్ 1689*

1689వ సంవత్సరములో, విల్యమ్ మరియు మేరి ఇంగ్లండులో సింహాసనాసీనులయ్యారు. అదే సంవత్సరము మే నెల 24వ తేదీన *యాక్ట్ ఆఫ్ టాలరేషన్* అనే చట్టము అమలుచేయబడింది. రెండు నెలలలోగా, లండన్ నగరంలోని అనేక మంది పాస్టర్లు ఇంగ్లండు మరియు వేల్స్ దేశాల్లోని పాస్టర్లందరు సాధారణ కూడికకు హాజరు కావలసిందని పిలుపునిచ్చారు. గనుక 107 సంఘములకు సంబంధించిన ప్రతినిధులు సెప్టెంబర్ మూడవ తేదీ మొదలుకొని పంద్రెండవ తేదీ వరకు లండన్‌లో సమావేశమయ్యారు. వారు కొన్ని ముఖ్యమైన సవరణలతో కూడిన *లండన్ కన్‌ఫెషన్ ఆఫ్ 1677*ను ఆమోదించారు.

బాప్టిస్టు సంఘములు ఇంతగా ఎదుగుటకుగల కారణములలో, ఈ ఉద్యమము యొక్క అసాధారణమైన ప్రత్యేకతలు ఒకటై యుండినది. యాంగ్లికనులు మరియు రోమన్ కథోలిక్కులు అంగీకరించిన లేక ఒప్పుకొనిన సంస్కారములను స్వతహాగా (వాటినే) బాప్టిస్టులు అంగీకరించలేదు. వారు రెండు ఆజ్ఞలలో నమ్మకముంచారు: ప్రభు రాత్రి భోజనము మరియు నూతన విశ్వాసులకివ్వబడు బాప్తిస్మము. బాప్టిస్టులు, "సజీవ నీటిలో" అనగా, ప్రవహించుచుండు ఒక నది లేదా సెలయేరు యొక్క నీటిలో ముంచబడుట ద్వారా బాప్తిస్మము ఇవ్వబడవలెనని ఎక్కువగా ఇష్టపడ్డారు. బాప్టిస్టుల సంఘ వ్యవహార నిర్వహణా పద్ధతి ప్రకారంగా, సంబంధిత వ్యవహారాలను సంఘమే నిర్వహిస్తుంది. సంఘం, పూర్తిగా స్వయం పరిపాలనా విధానమును అవలంబించుచుండింది. గనుక సంఘం తన కాపరిని నియమించుకొనవచ్చు లేదా అతనిని తొలగించనూవచ్చు. బిషప్పులు లేదా సూపరింటెండెట్లు అనే వారు బాప్టిస్టు సంఘ వ్యవహార నిర్మాణములో లేరు; ఇతర స్థానిక సంఘములపై ఏ గుంపునకైనను నిర్వహణాధికారము లేదు.

సారాంశము: లేఖనములలో ప్రచురము చేయబడినట్లు, ఇవాంజెలికల్ క్రైస్తవ విశ్వాసము *వెస్ట్‌మిన్‌స్టర్ కన్‌ఫెషన్ 1647*లో ప్రకటింపబడినది. తాజా సవరణలు ఈ విధంగా చేయబడినవి: (1) సంఘ సమాజముల వ్యవహార నిర్వహణ నిమిత్తము, *స్యావోయ్ డిక్లరేషన్ 1658*లో చేయబడినవి. (2) నూతన విశ్వాసి యొక్క బాప్తిస్మము విషయమై, *లండన్ కన్‌ఫెషన్ ఆఫ్ 1677*లో చేయబడినవి.

*స్యావోయ్ డిక్లరేషన్* మరియు మొట్టమొదటి *లండన్ కన్‌ఫెషన్*లో చేయబడిన చిన్న చిన్న సవరణలు చేర్చబడి, *వెస్ట్‌మిన్‌స్టర్ కన్‌ఫెషన్* లోని ప్రధానాంశాలు, *లండన్ కన్‌ఫెసన్ ఆఫ్ ఫెయిత్ ఆఫ్ 1689*లో మరొక పర్యాయం పదిలపరచబడినవి. ఈ *లండన్ బాప్టిస్టు కన్‌ఫెషన్ ఆఫ్ 1689* కాలము పెట్టిన సకల పరీక్షలకు నిశ్చలముగా నిలిచి, సంఘ చరిత్రలోనే, ఇవాంజెలికల్ విశ్వాసమునకు సంబంధించిన ప్రకటనలలో అత్యంత ప్రాముఖ్యమైన ఒక ప్రకటన అయ్యింది. ఈనాడు ఇదే సూత్రము ప్రపంచమందంతటను ఉన్న వేలాది సంఘములలో వాడబడుతున్నది.